యుపిలో నాల్గవ దశలో బిజెపి 'ఇండియా' ఢీ

- ఎన్నికలు జరిగే 13 స్థానాల్లో ఆరు కీలకం
- ఒక వైపు కమలం, మరోవైపు ఎస్‌పి-కాంగ్రెస్
- విడిగా బిఎస్‌పి
- కన్నౌజ్ బరిలో అఖిలేష్

4

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 275 | విజయవాడ, శుక్రవారం 10 మే 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 10 May 2024 | Rs

ఐదో టి20లోనూ గెలుపే..

- బంగ్లాదేశ్‌పై హర్మన్‌ప్రీత్ సేన క్లీన్‌స్వీప్

8

మోడీని ఓడిస్తేనే వికాసం

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ● సిపిఎం, ఇండియా వేదిక భారీ బహిరంగ సభతో ఎరుపెక్కిన కూనవరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, కూనవరం విలేకరి

నరేంద్ర మోడీని గద్దె దింపితేనే వికసిత్ భారత్ అని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో రాజ్యాంగ మూల స్తంభాలపై మోడీ ప్రభుత్వం దాడికి తెగబడిందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే భారత దేశానికి అమృత కాలం అని వివరించారు. సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు, అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అల్లూరి జిల్లా కూనవరంలో గురువారం భారీ బహిరంగ సభ జరిగింది. పాచిపెంట అప్పలనర్స, లోతా రామారావు... రేఖపల్లి సెంటర్ నుంచి భారీ బైక్ ర్యాలీతో సభాస్థలికి చేరుకున్నారు. ఆదివాసీలు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ ప్రదర్శనతో కూనవరం ఎరుపెక్కింది. ప్రదర్శన అనంతరం జరిగిన సభకు సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. సభలో

కూనవరం సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

ఏచూరి మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు కీలకమైన ఎన్నికలు నేడు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయానికి తూట్లు పొడవడం, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను ధ్వంసం చేయడంతోపాటు ఆర్థిక వినాశకర విధానాలను మోడీ సర్కారు అవలంభిస్తోందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారిని సంవత్సరాల తరబడి జైల్లో పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనని తెలిపారు. రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని ప్రేరేపిస్తూ ప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టి.. హిందుత్వను రెచ్చగొట్టి ఓట్లను రాబట్టుకొని గద్దెనెక్కాలనే కుట్ర దేశంలో జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు మోడీ ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. మోడీ అనాలోచిత విధానాల ఫలితంగా దేశంలో ఆర్థికలోటు, నిరుద్యోగం పెరిగాయన్నారు. ధరల పెంపుతో ప్రజాజీవనం అస్తవ్యస్తమైందని, ప్రతి కుటుంబం అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. ఆర్థిక అసమానతలు పెరిగాయన్నారు. సామాజిక అన్యాయానికి మోడీ ప్రభుత్వం పాల్పడిందని వివరించారు. 400 సీట్లు ఇస్తే మిగతా 7లో

రూ.7.30 లక్షల కోట్ల సంపద ఆవిరి

దలాల్‌స్ట్రీట్‌లో బిజెపి ఓటమి భయం

- సెన్సెక్స్ 1060 పాయింట్లు పతనం

ముంబయి : దలాల్ స్ట్రీట్‌ను ఎన్నికల భయం పట్టుకుంది. ఫలితాలు బిజెపికి ఊహించిన విధంగా అనుకూలంగా ఉండవన్న అనుమానాలు మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. దీంతో గురువారం ఒక్కరోజూ 7.30 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.400 లక్షల కోట్ల నుంచి రూ.393.73 లక్షల కోట్లకు పడిపోయింది. అన్ని మార్కెట్ సూచీలు రోజంతా నష్టాల వైపే పరుగులు తీశాయి. లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లను సాధించడమే లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నినాదంతోనే బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. పదిసంవత్సరాల పదవీ కాలంలో నరేంద్రమోడీ పెద్దఎత్తున కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో మోడీ అండ్‌కో ప్రచారానికి కార్పొరేట్ లోకం సానుకూలంగా స్పందించింది. కార్పొరేట్ మీడియాలో ఇప్పటికీ ఆ ప్రచారమే హోరెత్తుతోంది. అయితే, ఒక్కో విడత పోలింగ్ ప్రక్రియ ముగిసే కొద్దీ మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి అంత సీన్ లేదన్న విషయం స్పష్టమౌతూ వచ్చింది. ఇప్పటివరకు మూడు విడతలుగా జరిగిన పోలింగ్ ప్రక్రియలో బిజెపికి ఎదురుగాలి వీచిందన్నది పరిశీలకుల అంచనా! దీనికి తగ్గట్టుగానే ప్రధానమంత్రి ప్రచారశైలి కూడా మారుతూ వచ్చింది. సోమవారం జరగనున్న పోలింగ్‌లోనూ బిజెపికి ఆశించినన్ని సీట్లు దక్కడం కష్టమని ఇప్పటికే తేలిపోయింది ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై పడింది. సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ షేర్లు మినహా మిగిలిన అన్ని స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఏషియన్ పెయింట్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తదితర షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఆటో మినహా అన్ని రంగాలు క్షీణించాయి. ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు 3.2 శాతం నష్టపోయాయి. మెటల్ 2.9 శాతం, ఎఫ్‌ఎంసిజి 2.5 శాతం దిగజారాయి. ఫార్మా, రియాల్టీ సూచీలు 2శాతం చొప్పున పతనమయ్యాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 1062 పాయింట్లు పసతనమైంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 345 పాయింట్లు కోల్పోయింది. బిజెపి ఊహించిన విధంగా ఫలితాలు సాధించలేదన్న భయమే మార్కెట్ అస్థిరతకు కారణమని ఐఎఫ్ఎ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అభిషేక్ గోయెంకా రాయిటర్స్‌తో తెలిపారు.

జగన్ విదేశీ పర్యటనకు అనుమతించొద్దు

- కోర్టులో సిబిఐ వాదనలు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి వ్వొద్దని సిబిఐ న్యాయస్థానాన్ని సిబిఐ కోరింది. విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ వైఎస్ జగన్ బుధవారం దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ కోర్టులో గురువారం విచారణ జరిగింది. జగన్‌పై ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ముఖ్యమైన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇటువంటి సమయంలో ఆయనకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇవ్వొద్దని సిబిఐ న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఈ నెల 17 నుంచి జూన్ ఒకటి వరకు యూరప్ వెళ్లేందుకు అనుమతించాలని వైఎస్ జగన్ కోర్టును అభ్యర్థించిన సంగతి తెలిసిందే. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

పథకాలకు నిధులపై సుదీర్ఘ వాదనలు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలకు నిధుల విడుదలపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఉదయం పదన్నర గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వాదనలు కొనసాగాయి. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, చేయూత, విద్యాదీవెన, వైఎస్ఆర్ ఆసరా, ఇబిసి నేస్తం తదితర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారం ఇంతవరకు అందని విషయం తెలిసిందే. దీంతో పోలింగ్ ప్రక్రియ తరువాత ఈ నిధులను విడుదల చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. 13వ తేది పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత నిధుల విడుదలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. అయితే, ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పలు వ్యాజ్యాలు హైకోర్టులో దాఖలయ్యాయి. వీటిపూ జరిగిన వాదనల సందర్భంగా వివిధ పథకాలకు రూ.14,165 కోట్ల విడుదలకు రాష్ట్రం అనుమతి కోరిందని, పోలింగ్ అయ్యాక లబ్ధిదారులకు జమ చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు ఇసి తరపున సీనియర్ అడ్వకేట్ దేశాయ్ అవినాష్ చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే జూన్ 6 వరకు పంపిణీ చేయరాదని గతంలో ఉత్తర్వులు ఇచ్చామని, తాజాగా వాటిని సవరించామని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. కొద్దిమంది లబ్ధిదారులు మాత్రమే కోర్టుకు వచ్చారని ఆయన చెప్పారు. పోలింగ్‌కు ఒకట్రెండు రోజుల ముందు జమ చేయాలని కోరడం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే నిధులను విడుదల చేయాల్సి వుందని, ఎందుకు జాప్యమైందో తెలపాలని ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదన్నారు. పిటిషన్ దారుల తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్లు సివి మోహన్‌రెడ్డి, న్యాయవాది విఆర్‌రెడ్డి కొవ్వూరులు రాష్ట్రంలో 103 మండలాల్లో కరువు ఉన్నట్లుగా గుర్తింపు ఇచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన 6.95 లక్షల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించరాదని ఇసి ఆదేశాలు జారీ చేయడం చెల్లదన్నారు. సకాలంలో విద్యా దీవెన కింద రూ.97.89 కోట్లను విడుదల చేయకపోతే విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో పోస్టు డేట్స్‌తో చెక్కులు ఇచ్చేందుకు ఇసికి అనుమతి ఇచ్చిన విషయాన్ని హైకోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో అమలులోకి వచ్చిన ఆసరా, ఇబిసి నేస్తం, చేయూత వంటి పథకాల నిధులను కూడా విడుదల చేయకుండా ఇసి తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రం తరపున అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరామ్ వాదిస్తూ.. ఇవన్నీ పాత పథకాలేనని, వీటి అమలును నిలుపుదలకు ఇసికి అధికారం లేదన్నారు. కొత్త పథకాలకు ఇసి ఆంక్షలు పెట్టవచ్చునని చెప్పారు. స్క్రీనింగ్ కమిటీ ప్రతిపాదనలపై ఇసి నిర్ణయం తీసుకోకుండా తీవ్ర జాప్యం చేసిందన్నారు.

విద్యార్థుల ఆందోళనలతో

అట్టుడుకుతున్న ఐరోపా

- స్పెయిన్, బ్రిటన్, నెదర్లాండ్స్, బెల్జియం,ఫ్రాన్స్, జర్మనీ అంతటా నిరసనలు
- అమెరికా నుండి ఐరోపాకు విస్తరించిన ఉద్యమం

గాజాకు సంఘీభావంగా నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డమ్ యూనివర్సిటీలో విద్యార్థుల ప్రదర్శన

మాడ్రిడ్/లండన్: గాజాకు సంఘీభావంగా అమెరికాలో ప్రారంభమైన విద్యార్థుల ఉద్యమం ఇప్పుడు యూరప్‌నూ కుదిపేస్తోంది. ఉత్తర గాజాపై దాడి చేసి 35వేల మంది అమాయక పౌరుల ప్రాణాలు తోడేసిన ఇజ్రాయిల్ తాజాగా దక్షిణ గాజా నగరం రఫాలో మరో సామూహిక మారణ హోమానికి తెగబడుతున్న తరుణంలో దీనికి వ్యతిరేకంగా గ్లోబల్ నార్త్ (ప్రధానంగా అమెరికా, ఐరోపా) విద్యార్థులు పెద్దయెత్తున వీధుల్లోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థులు ఈ విధంగా కదలడం ఇదే మొదటిసారి కాదు. గతంలో వియత్నాంపై సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికా, యూరప్‌లలో పెద్దయెత్తున విద్యార్థులు నిరసనలు తెలిపారు. స్పెయిన్, బ్రిటన్, నెదర్లాండ్స్, బెల్జియం,జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా యావత్ ఐరోపా ఖండం నేడు విద్యార్థుల నిరసనలతో అట్టుడుకుతోంది. . గాజాలో ఇజ్రాయిల్ దురాగతాలతో సంబంధమున్న కంపెనీల్లో యూనివర్సిటీ ఎండోమెంట్ ట్రస్టు ఫండ్‌ను పెట్టు బడిగా పెట్టడాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని, ఇజ్రాయిల్‌లోని జాత్యహంకార నెతన్యాహు ప్రభుత్వంతో సంబంధాలు తెంచుకోవాలని వారు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. నిరసనకారులపై ఇదివరకెన్నడూ లేనంతగా ప్రభుత్వాలు దారుణమైన అణచివేతకు పాల్పడుతున్నాయి. నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డమ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల మిగతా 7లో



బొగ్గు సరఫరా లేదంటూ ధిక్కరణ పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

గంగవరం పోర్టు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా కావడం లేదంటూ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కెవి దుర్గాప్రసాద్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశించినప్పటికీ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా కావడం లేదని పిటిషనరు తరపున న్యాయవాది అంబటి శ్రీకాంత్‌రెడ్డి వాదించారు. స్టీల్ ప్లాంట్ మూతపడే ప్రమాదం ఉందన్నారు. బొగ్గు సరఫరా చేయకపోతే స్టీల్‌ప్లాంట్ మూతపడుతుందని ప్లాంట్ ప్లీడర్ సుబ్రహ్మణ్యం వాదించారు. పోర్టు సిఇఒను ప్రతివాదిగా చేయడంపై అదానీ గంగవరం పోర్టు న్యాయవాది రవిప్రసాద్ అభ్యంతరం చెప్పారు. ప్రతివాదుల వాదనల నిమిత్తం విచారణను హైకోర్టు వాయిదా వేసింది. అలాగే పోర్టు వద్ద పోలీసుల రక్షణ కల్పించి పోర్టు నుంచి సరుకు రవాణాకు ఇబ్బందులు లేకుండా చేయాలంటూ గంగవరం పోర్టు తరపున శిఖర్ నిగమ్ మరో పిటిషన్ వేశారు. పోర్టు కార్యకలాపాల్లో జోక్యం చేసుకోరాదని, సరుకుల తరలింపునకు అడ్డంకులు కలిగించరాదని పోలీసులకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

'ఇండియా'దే గెలుపు

- ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం ఏర్పాటు
- ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు
- మోడీకి ఓటమి కనిపిస్తోందన్న సీతారాం ఏచూరి

మీడియాతో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి, చిత్రంలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలో ఇండియా వేదిక పార్టీలదే గెలుపని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పాటవుతుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. గురువారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు జరుగుతాయని అన్నారు. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ అంటున్నా ప్రజలు మాత్రం పేదరికంలో ఉన్నారని వివరించారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలేమి పెరుగుతున్నాయని, అదే సమయంలో ఒకశాతం వ్యాపారవేత్తల చేతుల్లో పోగుపడిన సొమ్ము 70 శాతం మంది ప్రజల ఆదాయాలతో సమానమని తెలిపారు. బిజెపి మరోసారి అధికారంలోకొస్తే దేశంలో రాజ్యాంగాన్ని ప్రస్తుతం ఉన్న చట్టాలను సమూలంగా మార్చేస్తారని, ఇప్పటికే మతోన్మాద ఎజెండాతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. పార్లమెంటు, జ్యుడీషియరీ, ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు తాము ఫిర్యాదు చేస్తే కనీసం ఎక్నాలడ్జ్‌మెంట్ ఇచ్చే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. ఇడి, సిబిఐ రాజకీయ ఏజెన్సీలుగా మారిపోయాయని, పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో పేదల జీవనం కష్టంగా మారిందని, దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడటం లేదని అన్నారు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీ కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారని, దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని మోడీనే ఒప్పుకున్నారని పేర్కొన్నారు. మరి అంత డబ్బు చేతులు మారుతుంటే ఇడి ఏమిచేస్తుందో మోడీ చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో ఉన్న పోర్టులు, మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులన్నీ అదానీ, అంబానీలకు ఇచ్చారని, రూ.17 వేల కోట్ల ఆస్తి ఉన్న అదానీ.. మోడీ అండతో ఇప్పుడు ప్రపంచ కుబేరుడుగా మారాడని, అదే అదానీపై మోడీ విమర్శలు చేస్తున్నారని, ఓటమి భయానికి ఇంతకంటే పెద్ద నిదర్శనం ఇంకేమి కావాలని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఇండియా వేదిక పార్టీలకు సీట్లు పెరుగుతున్నాయని, బిజెపికి తగ్గుతున్నాయని తెలిపారు. ఎపిలో టిడిపి లాంటి ప్రాంతీయ పార్టీల అండతోనే బిజెపికి ఒకటీ అరా సీట్లు వస్తాయని, నేరుగా బిజెపి గెలిచే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికే కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు తగ్గుతాయని తేలిపోయిందన్నారు. మోడీ అవినీతిని కూడా చట్టబద్ధం చేశారనటానికి ఎన్నికల బాండ్లే నిదర్శమని తెలిపారు. నష్టాల్లో ఉన్న కంపెనీలు ఎక్కువ ఎన్నికల బాండ్లు కొని బిజెపికి ఇచ్చాయని, అన్నివేల కోట్లు వాటికి ఎక్కడ నుండి వచ్చాయో చెప్పాలన్నారు. విదేశీ నల్లధనమా, డ్రగ్స్ మాఫియా, ఆయుధ స్మగ్లరు ఇచ్చారో మోడీ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. అదే సమయంలో కంపెనీలపై ఇడి దాడులు చేయడం, ఆ కంపెనీలు ఎన్నికల బాండ్ల రూపంలో బిజెపికి వందల కోట్లు ఇవ్వడం జరిగిపోయాయని, ఈ పద్ధతుల్లో మోడీ అవినీతిని చట్టబద్ధం చేశారని పేర్కొన్నారు. కుంభకోణాలు, మైనార్టీలపై దాడులూ పెరిగాయని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు అంటున్నారని, మణిపూర్లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ డబుల్ ఇంజన్ సర్కార్లు మైనార్టీలు, దళితులు, గిరిజనులపై దాడులు, బుల్డోజర్‌తో కూల్చివేతలకు పాల్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఆర్థిక, సామాజిక, విద్యా విషయకంగా వెనుకబడినవారికి రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని రద్దు చేస్తామంటే వారి హక్కులను నాశనం చేయడం, వారి మనుగడను ప్రశ్నార్థకం చేయడమేనని తెలిపారు. ప్రస్తుతం దేశ ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, దీన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలోనూ ప్రజల్లో వచ్చిన తిరుగుబాటు వల్లే నాయకులు ఐక్యం కావాల్సి వచ్చిందని వివరించారు. ఎపిలో బిజెపితో కలవడం వల్ల చంద్రబాబుకు లాభం కంటే నష్టమే ఎక్కువని అన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను దగ్ధం చేస్తున్న చంద్రబాబు

సంపద సృష్టించి..ప్రజలకు సంక్షేమం

- తోటపల్లి కుడికాలువకు నిధులు మంజూరు చేస్తాం : చంద్రబాబు

ప్రజాశక్తి- యంత్రాంగం

అధికారంలోకి వస్తే తోటపల్లి కుడి కాలువకు నిధులు మంజూరు చేసి సాగునీరు అందిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. అప్పులు చేసి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కానని, తాను మాత్రం అలా చేయకుండా సంపద సృష్టించి వచ్చే ఆదాయాన్ని ప్రజలకు సంక్షేమ రూపంలో అందిస్తామని చెప్పారు. కురుపాం నియోజకవర్గంలో గుమ్మడిగెడ్డ రిజర్వాయర్, పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మూతపడిన పరిశ్రమలు తెరిపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని సీతంపేట కూడలి వద్ద నిర్వహించిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, తొమ్మిది దఫాలు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపిందన్నారు. వైజాగ్‌ను విజయసాయిరెడ్డి దోచేస్తుంటే బొత్స సత్యన్నారాయణ ఎందుకు అడగలేదు? విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబీకులే ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా ఉండాలా? వేరే వారు ఉండకూడదా? అని ప్రశ్నించారు. ప్రజల జీవితాలు మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చానని చెప్పారు. గిరిజనుల కోసం 16 సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని, వీటన్నింటినీ తీసేసి గిరిజనులకు సిఎం జగన్ అన్యాయం చేశారని విమర్శించారు.

హింసా రాజకీయాలకు, అరాచక పాలనకు స్వస్తి పలకాలన్నారు. కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జవాబు చెప్పిన తర్వాతే జగన్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మోడీ గురించి బొత్స కాదు.. దమ్ముంటే జగన్ మాట్లాడాలన్నారు. 'బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది ఎంత.. జగన్ తిన్నదెంత? ఆయన చెప్పినవన్నీ అబద్ధాలే.. ఎప్పుడూ నిజం మాట్లాడరు. మీ భూములు, ఆస్తులపై ఎవరి ఫొటో ఉండాలి. భూ పత్రాలపై రాజముద్ర కావాలా? జగన్ ఫొటో కావాలా? వైసిపిని ఓడిస్తే తప్ప మీ భూములకు భద్రత ఉండదు. మీ జీవితాలు, మీ పిల్లల జీవితాలు మార్చే ఆయుధం ఓటు' అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సిపై మొదటి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుకు రెండో సంతకం పెడతానని తెలిపారు. సోలార్ వ్యవస్థ ద్వారా రెండు రూపాయలకు దొరికే కరెంటును తొమ్మిది రూపాయలకు కొంటున్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమని, మిగులు ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా నదులను అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలో ఒక్క పరిశ్రమ కూడా విశాఖకు రాలేదన్నారు. రాష్ట్ర చరిత్రలో 90 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయంటే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగులకు ఎంత వ్యతిరేకత ఉందో ఇట్టే అర్థమవుతోందన్నారు.ఇసుక దోపిడీతోపాటు అన్నింటిలోనూ అక్రమాలకు పాల్పడిన స్థానిక ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిని ఓడించాలని కోరారు. అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను దగ్ధం చేశారు. సభల్లో చీపురుపల్లి అభ్యర్థి కిమిడి కళావెంకటరావు, విజయనగరం ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, కురుపాంలో అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, అసెంబ్లీ అభ్యర్థి జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిఎతో ఒరిగిందేమీ లేదు : జగన్

- రాజంపేటలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు హామీ
- కళ్యాణదుర్గం, కర్నూలు, రాజంపేట సభల్లో సిఎం

కర్నూలు సభలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ , పక్కన ఇంతియాజ్, కాటసాని రాంభూపాల్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎన్‌డిఎ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, పదేళ్ల కింద రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా ఇప్పటికైనా ఇస్తారేమోనని ఆశించిన వారికి నిరాశే ఎదురైందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్ఆర్‌సి, సిఎఎ విషయంలో మైనార్టీ మనోభావాలకు అండగా ఉంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బిజెపితో చంద్రబాబు జతకట్టారని, మరో పక్క మైనార్టీలను మోసం చేసేందుకు డ్రామాలు మొదలు పెట్టారని, ఇంతకన్నా ఊసరవెల్లి రాజకీయాలు ఎక్కడైనా ఉంటాయా? అని ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందేనని చెప్పారు. ప్రతి సందర్భంలోనూ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించామని, 175 ఎమ్మెల్యే సీట్లల్లో కూడా నాలుగు శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఏడు సీట్లు ఇచ్చామని తెలిపారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం, కర్నూలు, అన్నమయ్య జిల్లా రాజంపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలతో కూడిన ఉమ్మడి సభల్లో చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్, చంద్రబాబు వదినమ్మ పురందేశ్వరిపై సానుకూల మాటలను మాట్లాడి, మనమీద రాళ్లు వేస్తున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబు వంటి అవినీతిపరుడు ఎక్కడా లేరని ప్రధాని మోడీ విమర్శించారని గుర్తు చేశారు. పేద పిల్లల ఇంగ్లీష్ మీడియం చదువులను కూటమి వ్యతిరేకిస్తోందని అని విమర్శించారు. రూపం మార్చుకున్న అంటరానితనం మీద యుద్ధం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాజంపేటలో మెడికల్ కళాశాలను ఏర్పాటు ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. వచ్చే టర్మ్‌లో అన్నమయ్య రిజర్వాయర్‌ను పునరుద్ధరిస్తామని, 90 శాతం పింఛా ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని తెలిపారు. రైల్వేకోడూరు వరకు జిఎన్ఎస్ఎస్ పనులను పూర్తి చేస్తామని హామీనిచ్చారు. ఈ ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపిలను ఎన్నుకునేవి మాత్రమే కాదని, రాబోయే ఐదేళ్ల ఇంటింటా అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించేవని తెలిపారు. తాము చేసిన మార్పులు గతంలో ఎప్పుడైనా చూశారా? అని ప్రజలను అడిగారు. కులం, మతం, పార్టీ చూడకుండా పేదల బతుకులు మార్చడం కోసం ముందడుగు వేశామన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రజల జీవితాలతో ఆడుకోవడం దుర్మార్గమన్నారు. ఇక్కడ బటన్ నొక్కితే ఢిల్లీకి వినిపించాలని చెప్పారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మొద్దని కోరారు. 'చంద్రబాబు వద్ద డబ్బులు చాలా ఉన్నాయి... ఎన్నికల్లో ఓటుకు రూ. రెండు వేలు పంచేందుకు కూడా సిద్ధపడ్డారు. ఆయన డబ్బులిస్తే తీసుకోండి...ఓటు మాత్రం నాకేయండి' అని కోరారు. ఆయా చోట్ల ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను కార్మికులు గెలిపించాలి

సిఐటియు, ఎఐటియుసి పిలుపు

ప్రజాశక్తి- విజయవాడ

భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ లౌకికతత్వం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ఇండియా వేదిక పార్టీలైన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ హామీ ఇచ్చాయని, ఈ నేపథ్యంలో ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కార్మిక వర్గం ఇండియా వేదిక అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు కోరారు. ఇండియా వేదిక పార్టీలను గెలిపించాల్సిన చారిత్రక అవసరం, బాధ్యత కార్మికులపై ఉందన్నారు.

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ప్రధాన కార్మిక సంఘాల నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని పదేళ్ల బిజెపి పాలనలో దేశ ఐక్యతకు ప్రమాదం ఏర్పడిందన్నారు. బడా కార్పొరేట్లను భుజానికెత్తుకున్నారని విమర్శించారు. నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జతకట్టాయని, వైసిపి పరోక్షంగా మద్దతు ఇస్తోందని వివరించారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు వంటి ఏ ఒక్కటీ అమలు కాలేదని తెలిపారు. కేంద్రంలోని మోడీ/బిజెపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలను టిడిపి, జనసేన, వైసిపి తాకట్టు పెట్టాయని విమర్శించారు. బిజెపికి, ఆ పార్టీతో అంటకాగుతున్న పార్టీలకు కార్మికులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు పి.అజయ్‌కుమార్, డి.రమాదేవి పాల్గొన్నారు.

పోలీసులు ఓటు హక్కు వినియోగించుకునేలా చేయండి

- హైకోర్టులో పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మహారాష్ట్ర ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులకు ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాట్లు చేసేలా ఇసికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ మంగళగిరికి చెందిన బి భిక్షమయ్య గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో పాల్గొన్న పోలీసులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఇసి చర్యలు తీసుకోలేదని పిటిషనర్ తరపున న్యాయవాది ప్రణతి వాదించారు. ఎపి నుంచి మహారాష్ట్రకు పోస్టల్ బ్యాలెట్లను పంపాల్సిన గడువు గురువారంతో ముగుస్తుందన్నారు. మహారాష్టలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని ఇసి తరపున న్యాయవాది సత్యశివ దర్శన్ చెప్పారు. పూర్తి వివరాలు అందజేయాలని జస్టిస్ బి కృష్ణమోహన్ ఇసిని ఆదేశించి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

వేంపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న షర్మిల

ప్రపంచం కడప వైపు చూస్తోంది

- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-వేంపల్లె/లింగాల (వైఎస్ఆర్ జిల్లా)

కడపలో న్యాయం గెలుస్తుందా? నేరం గెలుస్తుందా అని ప్రపంచం మొత్తం ఎదురు చూస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాల్లో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ కడప ప్రజలు న్యాయాన్ని గెలిపించాలని కోరారు. అవినాష్‌రెడ్డి పదేళ్లు ఎంపిగా ఉన్నా కడప ఉక్కు పరిశ్రమ గురించి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఉక్కు పరిశ్రమ వైఎస్ఆర్ కల అని పేర్కొన్నారు. వైజాగ్‌కు ఉక్కు పరిశ్రమ ఎట్లానో రాయలసీమకు కడప ఉక్కు పరిశ్రమ అంతే ప్రాధాన్యత ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ సిబిఐ కేసుల నుంచి బయటపడేందుకు ఢిల్లీకి పోతున్నాడని, కడప ప్రజల కోసం ఒక్కనాడూ పోలేదని విమర్శించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డి నిందితుడని సిబిఐ చేసిన ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదని విమర్శించారు.

ఒకప్పుడు జగన్ కోసం ఇల్లు, వాకిలి, పిల్లలను వదిలి పెట్టి తాను 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేశానని గుర్తు చేశారు. ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డానన్నారు. వివేకా కుమార్తె డాక్టర్ సునీత మాట్లాడుతూ న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. ఈ పోరాటంలో కోర్టు తీర్పు చాలా ఆలస్యం అవ్వొచ్చు గాని, ప్రజా తీర్పు చాలా పెద్దదని చెప్పారు. ప్రజా తీర్పు కోసం షర్మిల ఎంపిగా పోటీ చేస్తుందని తెలిపారు. న్యాయం వైపు ఆమె నిలబడిందన్నారు. అవినాష్‌రెడ్డి కనీసం ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. కడపలో ఉండి పాలించే నాయకుడు కావాలి, జైల్లో ఉండే నాయకుడు అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసిరెడ్డి, పులివెందుల కాంగ్రెస్ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సజ్జల భార్గవరెడ్డిపై కేసు నమోదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జి సజ్జల భార్గవరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది. వలంటీర్ల ద్వారా ఇంటింటికీ అందే పెన్షన్‌లను చంద్రబాబు నిలుపుదల చేయించారని ఐవిఆర్ కాల్స్‌లో వైసిపి సోషల్ మీడియా ప్రచారం చేస్తోందని, భార్గవరెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేత వర్ల రామయ్య ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఈ కేసులో విచారణకు సిఐడిని ఆదేశించింది. టిడిపి ఫిర్యాదుపై విచారించిన సిఐడి గురువారం సజ్జల భార్గవరెడ్డిపై 171 ఎఫ్, 171 జి, 505(2) రెడ్ విత్ 120బి ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసింది.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- సిఇఓ ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అంతా కృషిచేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఓటింగ్ నమోదయ్యేలా అధికారులంతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 13న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, బందోబస్తు, తదితర అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు 72 గంటల ముందు నుంచే ఎటువంటి చర్యలు తీసుకోవాలి? పోలింగ్ బూత్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు ఏవిధంగా ఉండాలి? మద్య నియంత్రణ, ఓటర్లకు ఓట్ల స్లిప్పుల పంపిణీ, స్ట్రాంగ్ రూములు, సిసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించి, పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఎపిఎస్‌పి బెటాలియన్స్ అడిషనల్ డిజిపి అతుల్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారులు, ఐజిలు, డిఐజిలు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతోపాటు అదనపు సిఇఓలు పి.కోటేశ్వరరావు, ఎంఎన్ హరెంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మద్యం షాపులు మూసివేత

రాష్ట్రంలోని అన్ని మద్యం షాపులను ఎన్నికలకు 48 గంటల ముందే నుంచే మూసివేయాలని ఇసి ఆదేశించింది. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 7 గంటల నుంచి పోలింగ్ జరుగుతున్న మే 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బులు, కల్లు అంగళ్లు, రెస్టారెంట్ క్లబ్బులు తదితర వాటిని క్లోజ్ చేసి డ్రై డేగా పాటించాలని పేర్కొంది. ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వ తేదీన కూడా డ్రై డేగా పాటించాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.



సభలో మాట్లాడుతున్న తిరుమావళవన్, వేదికపై నాయకులు

ఇండియా వేదికతోనే దేశ భవిష్యత్తు

- విసికె పార్టీ నేత తిరుమావళవన్

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ఇండియా వేదిక గెలుపుతోనే దేశ భవిష్యత్తు సాధ్యమవుతుందని విడుదలై చిరుతైగల్ కట్చి (విసికె) పార్టీ అధ్యక్షులు తిరుమావళవన్ అన్నారు. ఇండియా వేదిక ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు నర్తకీ సెంటర్‌లో నిర్వహించిన దళిత ఆత్మగౌరవ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మతోన్మాద బిజెపి ప్రమాదం పొంచి ఉందన్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, విసికె, ఆమ్‌ఆద్మీ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, దేశ ప్రజల కోసం ప్రస్తుతం రాహుల్‌గాంధీ పోరాడుతున్నారన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టి దేశ ప్రజలకు దగ్గరయ్యారన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె.రాజు పేదల మనిషిగా పేరు తెచ్చుకున్నారని, అటువంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇండియా వేదికను గెలిపించడం వల్ల దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందన్నారు. కె.రాజు మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న తనను సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌ను గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందన్నారు. కోటీశ్వరుల మధ్య తాము, రమేష్ పోటీ చేస్తున్నామని, ప్రజలు గుర్తించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఎఐసిసి ఎస్‌సి జాతీయ చైర్మన్ రాజేష్ లిహోనా, అధ్యక్షులు సెల్వా పెరుందత్తై, కర్ణాటక ఎమ్మెల్సీ సుధాం దాస్, టిపిసిసి జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, గుజరాత్ ఎమ్మెల్యే జె.జగదీష్ నివానీ, డాక్టరు యశోధర తదితరులు పాల్గొన్నారు.

జగన్ లండన్‌కు పారిపోతారు

- అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలింగ్ ముగిసిన సాయంత్రానికే జగన్ లండన్ పారిపోతారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ అండతో రెచ్చిపోతున్న వైసిపి గూండాల పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం విలేకరి రమేష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అధికారం దిగిపోయే వరకు ప్రజలపై, మీడియాపై దాడులు, దౌర్జన్యాలకు వైసిపి మూకలు పాల్పడుతునే ఉన్నాయని అన్నారు. ఓటమి భయంతో మీడియా ప్రతినిధులపై జగన్ ఫ్యాక్షన్ దాడులకు బరితెగిస్తున్నారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో ప్రకటనలో తెలిపారు. మీడియా ప్రతినిధులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతిని సిఎం జగన్ విధ్వంసం చేశారని టిడిపి- జనసేన- బిజెపి నేతలు విమర్శించారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడి మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశారని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, గురజాల మాల్యాద్రి, శివశంకర్, అజయ్ వర్మ, సామినేని యామిని, లంక దినకర్ అన్నారు.

బిజెపికి వైసిపి ఇప్పటికీ తొత్తుగానే వ్యవహరిస్తోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ విమర్శించారు. బిజెపిని విమర్శించే ధైర్యం జగన్‌కు లేదన్నారు.

వైసిపి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలిచ్చింది?

- అమరావతి కావాలంటే కూటమిని గెలిపించండి : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ) :

మైనార్టీల అభ్యున్నతికి కూటమి మ్యానిఫెస్టో తోడ్పడుతుందని, వారికి అండగా ఉంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వన్‌టౌన్ పంజా సెంటరులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ..వైసిపి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. సిఎం ఇంటికి కూత వేటు దూరంలో యువతిపై అత్యాచారం జరిగితే నిందితులను ఇంకా పట్టుకోలేదన్నారు. ఇచ్చిన సిపిఎస్ హామీని నిలబెట్టుకోలేని జగన్.. ముస్లిం రిజర్వేషన్లను కాపాడుతామంటున్నారని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అమరావతిని నాశనంతో అభివృద్ధిలో రాష్ట్రం పదేళ్ల వెనుకబడిపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 151 సార్లు బటన్ నొక్కానని సిఎం చెబుతున్నారని, ప్రజలకు చేసిందేమీలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి సాగనంపాలని కోరారు. టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), బిజెపి విజయవాడ పశ్చిమ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), టిడిపి విజయవాడ తూర్పు అభ్యర్థి గద్దె రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వన్‌టౌన్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

చేనేతలు జగన్‌మోహన్‌రెడ్డి వెన్నంటే

- వైసిపిటియు అధ్యక్షులు పి గౌతంరెడ్డి

ప్రజబాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అధికారంలో వున్నప్పుడు చేనేతలను పూర్తిగా విస్మరించిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మరోసారి అబద్దపు వాగ్దానాలను చేస్తున్నారని వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి గౌతంరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత సామాజికవర్గం అంతా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెన్నంటే వుందని చెప్పారు. రాష్ట్రంలో చేనేతలకు జగన్‌మోహన్‌రెడ్డి రూ.970 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి వేశారని అన్నారు. చంద్రబాబునాయుడు వెయ్యి కోట్లు ఇస్తానని కేవలం రూ 400కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. చేనేత కుటుంబాల్లో చనిపోతే ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేసియాను కూడా ఎగ్గొట్టారని అన్నారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబు చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్సీలు పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నం, వైసిపి అధికార ప్రతినిధి కాకనూరు రాజశేఖర్‌లు మాట్లాడారు.

కోడ్ ఉల్లంఘనలపై చర్యలేవి?

- పాలకపక్షంపై ఈగ వాలనివ్వదు
- ఇసి పనితీరుపై సడలుతున్న విశ్వాసం
- ఇ-మెయిల్‌కూ స్పందన ఉండదు

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పాలక పక్షానికి వ్యతిరేకంగా ఎన్ని ఫిర్యాదులు అందుతున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల నేతలపై అందిన ఫిర్యాదులపై ఆఘమేఘాలపై స్పందించే ఇసి..అధికార బిజెపి నేతలపై అందే ఫిర్యాదులపై మీనమేషాలు లెక్కిస్తూ దాటేస్తుండటంతో రాజ్యాంగ సంస్థపై క్రమేపి విశ్వాసం సన్నగిల్లుతోంది. ఇసి ప్రారంభించిన సీవిజిల్ యాప్ పనితీరు దారుణంగా ఉంది. అందులో ఫిర్యాదులే నమోదు కావడం లేదు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై సీవిజిల్ యాప్, నేషనల్ గ్రీవెన్స్ రెడ్‌రెసల్ సిస్టమ్ (ఎన్‌జిఆర్‌ఎస్) ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఇసి పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తోంది. కానీ ఈ రెండూ పని చేస్తున్న దాఖలాలు లేవని 'స్క్రోల్' పోర్టల్ తేల్చింది. ఒకవేళ ఫిర్యాదును స్వీకరించినా స్పందన పేలవంగా ఉంటోందని తెలిపింది. మరి కోడ్ ఉల్లంఘలను గురించి ఎవరికి చెప్పుకోవాలి?

కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ, ముస్లిం మైనారిటీలను కించపరుస్తూ ప్రధాని నరేంద్ర మోడీ గత నెల 21న రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో చేసిన ఎన్నికల ప్రసంగానికి సంబంధించిన వీడియోను పూనేకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అంకిత్ శుక్లా చూశారు. ఆయన గతంలో ఎన్నడూ ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాయలేదు. కానీ మోడీ ప్రసంగాన్ని విన్న రోజు రాత్రే ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఇ-మెయిల్ పంపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన మోడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'భారతీయులకు వ్యతిరేకంగా విద్వేషం, మతోన్మాదం అనే విషంతో మనసును నింపుకున్న వ్యక్తిని ఎన్నికల్లో పాలుపంచుకునేందుకు అనుమతించకూడదు' అని అందులో సూచించారు. అయితే శుక్లాకు ఇప్పటి వరకూ ఇసి నుండి సమాధానమే రాలేదు.

హద్దులు దాటినా చర్యలు లేవు

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్ని హద్దులూ దాటి ప్రతిపక్షాలపై నిందారోపణలు చేస్తున్నారు. ముస్లిం మైనారిటీలపై విషం చిమ్ముతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లను రద్దు చేసి వాటిని ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. మరోవైపు ముస్లింలను కించపరిచే వీడియోలను సామాజిక మాధ్యమాలలో బిజెపి ప్రచారంలో పెడుతోంది. ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ కంటికి ఇవేమీ కన్పించడం లేదు. విద్వేష ప్రసంగాలు చెవులకు విన్పించడం లేదు. హిందూత్వ పార్టీ బాహాటంగా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నా మౌనం వహిస్తోంది. బన్స్వారాలో మోడీ చేసిన ప్రసంగంపై బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు ఎన్నికల కమిషన్ నోటీసు పంపింది. అందులో ఎక్కడా మోడీ పేరు లేదు. ముస్లింలను పరాన్నజీవి అయిన కోడిగా చూపుతూ కర్నాటక రాష్ట్ర బిజెపి హ్యాండిల్ ఈ నెల 3న విద్వేషంతో నిండిన ఒక కారికేచర్ వీడియోను పోస్ట్ చేసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుండి 'నిధుల' దాణా అందుకున్న తర్వాత ఆ కోడి ఎస్సీ, ఎస్టీ, ఒబిసి పిల్లలను గూడు నుండి బయటకు తరిమేసినట్లు అందులో చిత్రించారు. ఈ కారికేచర్‌పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఇసి పట్టించుకోలేదు. కర్నాటకలో పోలింగ్ పూర్తయ్యే వరకూ వేచి ఉండి, ఆ తర్వాత వీడియోను తొలగించాలని ట్విటర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అంతే తప్ప బిజెపిపై ఎలాంటి చర్యలు లేవు.

పనిచేయని సీవిజిల్

సీవిజిల్ యాప్‌లో పౌరులు చిత్రాలు, ఆడియోలు, వీడియోల ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చు. అయితే ఈ యాప్ ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ ఫోన్లలో పనిచేయడం లేదు. ఆండ్రాయిడ్‌లో అయితే స్క్రీన్ ఓపెన్ చేసినప్పుడే సమస్య ఎదురవుతోంది. లాగిన్ పేజీలో ఫిర్యాదును నమోదు చేయడం సాధ్యం కావడం లేదు. బన్స్వారాలో మోడీ ప్రసంగం విన్న తర్వాత సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించానని ప్రముఖ బిజినెస్ జర్నలిజం వెబ్‌సైట్ సంపాదకుడు ఉజ్వల్ నానావతి తెలిపారు. అయితే అది పనిచేయడం లేదని, స్క్రీన్ ఓపెన్ చేయగానే హ్యాంగ్ అయిందని చెప్పారు. యాపిల్ యాప్ స్టోర్ వెబ్‌సైట్‌లో సీవిజిల్ యాప్‌కు 1.9/5 రేటింగ్ వచ్చింది. 140 మంది యూజర్లు తమ అభిప్రాయాలు తెలియజేశారు. దాని పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు దశల పోలింగ్ పూర్తయిన తర్వాత కూడా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని 'స్క్రోల్' తెలిపింది. ఒకవేళ ఫిర్యాదును యాప్‌లో నమోదు చేసినా సమాధానం వస్తుందన్న నమ్మకం లేదు. దీంతో కొందరు అసలు ఆ యాప్ వైపు చూడడమే మానేశారు. మరోవైపు ఇ-మెయిల్స్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నా..ఇసి పట్టించుకున్న దాఖలాలు ఉండటం లేదని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వ్యవస్థాపక సభ్యుడు జగదీప్ చోకర్ చెప్పారు. 2022లో జరిగిన గుజరాత్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చోకర్, మరికొందరు ఇసికి ఫిర్యాదు చేశారు. కానీ ఫలితం శూన్యం. ఎన్నికలు ముగిసిన నెల రోజుల తర్వాత ఇసి నుండి వారికి సమాధానం వచ్చింది. అమిత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని దాని సారాంశం.

ఎన్‌జిఆర్‌ఎస్ తీరూ అంతే...

సీవిజిల్ యాప్ పనిచేయకపోవడంతో చాలా మంది ఎన్‌జిఆర్‌ఎస్‌ను ఆశ్రయించినా దాని పరిస్థితి అంతే. ఫిర్యాదుతో పాటు ఫోన్ నెంబర్, జిల్లా, రాష్ట్రం, అసెంబ్లీ నియోజకవర్గం వంటి వివరాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. దీని పనితీరును తెలుసుకోవడానికి 'స్క్రోల్' పోర్టల్ రిపోర్టర్ ఓ ఫిర్యాదు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో కర్నాటక బిజెపి షేర్ చేసిన ఓ వీడియోపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిర్యాదును పరిష్కరించామంటూ ఆ మరునాడే సమాధానం వచ్చింది. తీరా దానిని పరిశీలిస్తే కర్నాటక రాష్ట్ర వెబ్‌సైటులో ఫిర్యాదు నమోదు చేయాలని సలహా ఇచ్చారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెబ్‌సైటులో ఫిర్యాదుల నమోదుకు ఓ ఆప్షన్ ఉంది. అయితే అందులో నమోదైన ఫిర్యాదులను అది నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌కే పంపుతుంది. ఏదేమైనా ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో నమ్మకం క్రమేపీ సడలిపోతోంది. గత ఐదు సంవత్సరాల్లో ఎన్నికల కమిషన్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసం 51% నుండి 28%కి పడిపోయిందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ గత నెలలో విడుదల చేసిన ప్రీ-పోల్ సర్వేలో తేలింది.

పాడేరులో కురుస్తున్న పొగమంచు

మండు వేసవిలో మంచు దుప్పటి

- మన్యంలో విభిన్న వాతావరణం

ప్రజాశక్తి-పాడేరు

మన్యం మంచు దుప్పటి కప్పుకుంది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం చుట్టూ పరిసర గ్రామాల్లో గురువారం వేకువ జామున తెల్లారేసరికి శీతాకాలాన్ని తలపించే రీతిలో దట్టంగా పొగ మంచు కమ్మేసింది. శీతల గాలులు ఆహ్లాదపరిచాయి. పాడేరు ఏజెన్సీలో మే నెల ఆరంభం నుంచి భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మండుటెండలతో పాటు భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉదయాన్నే చుర్రు మనిపించే ఎండ మధ్యాహ్నం మూడు గంటల వరకు తీక్షణంగా ఉంటున్నాయి. ఎండ తీవ్రతకు రోజు ఇటీవల 33 నుంచి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా ఈ తీవ్రమైన మండుటెండల్లో కూడా పాడేరు మన్యంలో రోజు పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో కురుస్తున్న వానలు 30 మిల్లీమీటర్ల వరకు నమోదు అవుతున్నాయి. సాయంత్రం పూట పడే వానలు రాత్రిపూట కురిసే మంచు తో మన్యంలో నెలకొన్న ఈ భిన్న వాతావరణం, మన్యవాసులను ఆహ్లాదపరుస్తూ మండుటెండలనుంచి మై మరిపిస్తోంది. ఆకాశంలో విహరిస్తూ అలసి సొలసి పాడేరు సమీపంలోని పర్వతాల కిందకు నేలకు ఒదిగి సేద తీరుతూ విశ్రమిస్తున్న "పాసింగ్ క్లౌడ్స్" ఇప్పటికే రాష్ట్రం నలుమూలల ప్రజలను ఆకర్షించి ఆకట్టుకుంటున్నాయి. గత రెండేళ్లుగా ఈ ప్రాంతం "వంజంగి హిల్స్" పేరుతో పర్యాటక కేంద్రంగా మారింది. ఇక్కడకు వచ్చే పర్యాటకులు భువికి దిగిన కైలాసగిరిగా ఈ ప్రాంతాన్ని అభివర్ణిస్తున్నారు. పాడేరు ఏజెన్సీ వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో విస్తరించిన కాఫీ తోటలుతో వీటికి నీడనిచ్చే తోటలు విస్తరణతో ఈ ప్రాంతమంతా ఏడాది పొడుగునా మూడు కాలాలను రోజు చవిచూసే ఒక శీతల కేంద్రంగా భిన్న వాతావరణానికి నెలవుగా మారింది.

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు

కొజికోడ్ : సిబ్బంది సమ్మె పేరుతో దేశవ్యాప్తంగా అనేక విమాన సర్వీసులను ఆకస్మాత్తుగా రద్దు చేసిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి)కి ఆర్‌జెడి కేరళ రాష్ట్ర కార్యదర్శి సలీమ్ మదవూర్ విజ్ఞప్తి చేశారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం చర్యతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తన ఫిర్యాదులో తెలిపారు. అలాగే సమ్మె చేస్తున్న ఉద్యోగులపైనా కఠినమైన క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని కూడా ఫిర్యాదులో కోరారు. సుమారు 100 విమాన సర్వీసులను ప్రయాణీకులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్తాత్తుగా రద్దు చేయడంతో తిరువనంతపురం, కొచ్చి, కాలికట్, కన్నూర్ వంటి విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణీకులు చిక్కుకుని పోయారని మదవూర్ తెలిపారు.

ప్రతినిధి-2 సినిమా విడుదలను నిలిపేయండి : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు సోదరుడి కుమారుడు నారా రోహిత్ నటించిన ప్రతినిధి-2 సినిమా విడుదలను నిలిపేయాలని వైసిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఇఒ ఎంకె మీనాను గురువారం వైసిపి గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు అంకంరెడ్డి నారాయణమూర్తి, లీగల్ సెల్ నాయకులు శ్రీనివాసులురెడ్డి కలిసి ఫిర్యాదు చేశారు. టిడిపికి అనుకూలంగా ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రతినిధి-2 ట్రైలర్ వుందని వివరించారు. ఈ సినిమా ప్రదర్శనను ఈ నెల 10 నుంచి థియేటర్లలో ప్రదర్శించే చర్యలను అడ్డుకోవాలని కోరారు. ఓటర్లకు ఆన్‌లైన్ ద్వారా డబ్బును పంపిణీ చేస్తున్నారని, వీటిపై నిఘా పెంచేందుకు వాణిజ్య పన్నులశాఖలో అదనపు సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.

18న శ్రీవారి ఆగస్టు నెల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

ఆగస్టు మాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన టికెట్ల కోటా షెడ్యూల్‌ను టిటిడి విడుదల చేసింది. మే 18న ఉదయం పది గంటలకు శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ డిప్ కోసం మే 20న ఉదయం పది గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ టికెట్లు పొందిన వారు మే 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు జారీ అవుతాయని పేర్కొంది. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 15 నుంచి 17 వరకు వార్షిక పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. సేవా టికెట్లు, వర్చువల్ సేవలు, దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటా మే 21న అందుబాటులోకి రానుంది. ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న, శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్‌లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేయనుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం పది గంటలకు, తిరుమల, తిరుపతిలలో ఆగస్టు నెల గదుల కోటాను మే 24న మధ్యాహ్నం మూడు గంటలకు ఆన్‌లైన్‌లో, మే 27న తిరుమల - తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ టికెట్లను మధ్యాహ్నం ఒంటి గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

టిటిడి పాఠశాలలో పలు కోర్సులకు నోటిఫికేషన్

టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్‌వి నాదస్వరం, డోలు పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను పలు రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ టిటిడి ప్రకటన విడుదల చేసింది. మే 25 నుంచి కళాశాలలో దరఖాస్తులు జారీ చేస్తారు. జూన్ 12 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.

వ్యవసాయంలో భారీ మార్పులు!

- బ్యాంకర్లతో సమీక్షకు ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వ్యవసాయ రంగంలో భారీ మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అంతరాలను తొలగించేందుకు ఈ మార్పులు అవసరమని భావిస్తున్న ప్రభుత్వం వాటిని అమలులోకి తీసుకొచ్చేందుకు బ్యాంకర్లతో చర్చించాలని నిర్ణయించింది. బ్యాంకర్ల సహకారంతో పిపిపి పద్దతిలో వీటిని అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించిన అనేక లోపాలను ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రభుత్వం గుర్తించింది. ఈ తరహా అధ్యయనం ఇటీవల కాలంలో జరగలేదని చెబుతున్నారు. వీటిలో కీలకమైనది వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసేందుకు అవసరమైన సాధారణ, శీతల గిడ్డంగులు సరిపడినంత లేకపోవడం.

రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గిడ్డంగుల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా ధాన్యం కోసం డ్రై ప్లాట్‌ఫారంలు నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. వీటి నిర్మాణం వల్ల రైతులు త్వరగా తరువాతి పంట కాలానికి సిద్ధం అయ్యేలా చూడవచ్చని భావిస్తున్నారు. చిన్న నీటిపారుదల పథకాలపై కూడా దృష్టి సారించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిని పునరుద్ధరించి, నిర్వహణ బాధ్యతలు రైతులకు అప్పగించాలన్నది అధికారుల ఆలోచన? పంటలకు అవసరమైన డ్రమ్ సీడర్స్ (విత్తనాలు ఒక వరుసలో నాటే పరికరాలు)లను కూడా రైతులకు అందించే ఏర్పాట్లపైనా దృష్టి సారించాలని భావిస్తున్నారు. అగ్రి క్లినిక్‌లు, అగ్రి బిజినెస్ కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు ఔత్సాహికులను ప్రోత్సహించాలని భావిస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉండేలా విత్తన అభివృద్ధి కేంద్రాలు, ఆర్గానిక్ ఫెర్టిలైజర్ కేంద్రాలు, అగ్రి బిజినెస్ కేంద్రాలను ఏర్పాటుచేయాలని, రైతుల్లో అవగాహన పెంచేందుకు హైటెక్ నర్సరీలు, టిష్యూ కల్చర్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటుచేయాలని భావిస్తోంది.

బహిరంగ ప్రకటన

ICICI Bank

బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి, హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీతలు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు) & చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేదీ
1	ఆరాధ్యుల సుబ్రమణ్యం, ఆరాధ్యుల కోటేశ్వరమ్మ, ఆరాధ్యుల రేవంత్ కుమార్, ఆరాధ్యుల రఘు స్వరూప్, 7-9-2, అక్కల అంజీహ్ స్ట్రీట్, గంగానమ్మ పేట, అక్కల అంజీహ్ స్ట్రీట్, గుంటూరు-522201/ LBGTR00006004839	గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి మున్సిపల్ టౌన్, సర్వే వార్డు నం.9, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.32, తెనాలి టౌన్, గంగనమ్మపేట వద్ద శ్రీ అరధుల రఘు స్వరూప్, 2) అరధుల రేవంత్ కుమార్‌లకు చెందిన డోర్ నం.7-11-132గిఫ్టేడీడ్ ప్రకారం గిఫ్టెడ్ ఆస్తి పత్రం నం.4660/2021గల ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: బట్ట కనకయ్య ఆస్తి, దక్షిణం: కొంత విస్తీర్ణంలో 1వ డోనార్ ఆస్తి మరియు కొనిజేటి శంకర రావు ఆస్తి, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: మున్సిపల్ బజార్, ఈ సరిహద్దుల్లో గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, ఆరాధుల కోటేశ్వరమ్మ మరియు ఆరాధ్యుల రేవంత్ కుమార్, ఆరాధ్యుల రఘ్ స్వరూప్‌కు చెందిన ఆరాధ్యుల కోటేశ్వర రావు ద్వారా నిర్వహించిన విల్ పత్రం నం.207/2015 మరియు కొడిసిల్ నం.21/2018 ప్రకారం అన్ని వసతులతో గ్రౌండ్& 1వ అంతస్తు ఆర్‌సిసి దాబా ఇల్లు మరియు 105చ.గ.లు లేదా 87.79చ.మీ.లు. గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి మున్సిపల్ టౌన్, సర్వే వార్డు నం.9, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.32లోని డోర్ నం.7-11-13 గాగల ఆస్తి మరియు దాని సరిహద్దులు: తూర్పు: ఎ. ఆదినారాయణ లాట్రిన్ గోడ-10'-6", దక్షిణం: వర్షపు నీరు పడుట కొరకు వే సైట్ & అక్సెస్ కొరకు 41'.4", పడమర: గోపాల రెడ్డి పేరున మున్సిపల్ బజార్-10'.6". ఉత్తరం: ఈ ఇల్లు మరియు ఎ. కోటేశ్వరమ్మ మధ్య ఉమ్మడి గోడ-41'.4".	30.03.2024 / 3290710.00	27.01. 2024
2	ఎన్. అజిల్ కుమార్, నూకతోటి సింధూర, ఫ్లాట్ నం.202, 3వ అంతస్తు, లిఖిత హైట్స్, శాతవాహన నగర్, కుర్మన్నపాలెం, విశాఖపట్నం-530046/ LBGTR00005352276	షెడ్యూలు: ప్రకాశం జిల్లా, మర్కాపురం రీజియన్ జిల్లా, అద్దంకి సబ్-డిస్ట్రిక్ట్‌లోని సర్వే నం.1883/1, 1884/1బి మరియు 1885/2 లో దక్షిణ అండ్డంకి విస్తీర్ణంలో సర్వే నం.1883/1, 1884/1బి మరియు 1885/2 లో 2785చ.గ.లకుగాను 48చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని, అగుపించని& సూచించలేని వాటా, డోర్ నం.32-578/15 గల ఉమ్మడి ఏరియా & కార్ పార్కింగ్‌తోసహా ఫ్లింత్ ఏరియా 1196చ.అ.లు కలిగియున్న "వెంకటస్వామి టవర్స్" యొక్క రెండవ అంతస్తు వద్దఫ్లాట్ నం.203, మొత్తం భాగం. లొకేషన్ అద్దంకి టౌన్, గుంటూరు జిల్లా. సైటు సరిహద్దులు: తూర్పు: తోపురి సుబ్బారావు & ఇతరుల ఆస్తి, దక్షిణం: రవి కన్‌స్ట్రక్షన్స్ & ఇతరులఆస్తి, పడమర: అద్దంకి నుండి ఒంగోలు రోడ్డు, ఉత్తరం: నథాని రవీంద్రులు & ఇతరుల సైటు. ఫ్లాట్ నం.203 కొరకు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఉమ్మడి కారిడార్, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	30.03.2024 / 1788552.00	03.01. 2024
3	షేక్ షకీల, షేక్ బాజి, ఫ్లాట్ నం.జి4, కమల్ రెసిడెన్సీ, చికెన్ స్టాల్ ప్రక్కన, పొన్నూర్ రోడ్, గుంటూరు-522001/ LBGTR00005043844	లోన్ డాక్యుమెంట్/ ఆస్తి పత్రంలో వివరించినట్లు కవరుచేయబడిన లోన్ పత్రం/ఆస్తి పత్రంలో వివరిచినట్లు) గుంటూరు-522001, జిఎంసి గుంటూరు, సబ్-జిల్లా, చిన్నిమనికంఠ టవర్స్ మూడవ అంతస్తు, సమీప డోర్ నం.19-16-40, ఫ్లాట్ నం.404 డాక్యుమెంట్ నం.1175, 1012చ.అ.లు గల ఆస్తి భాగం మరియు మొత్త భాగం ద్వారా కవరుచేయబడినది. సరిహద్దులు: ఉత్తరం: వక్ఫ్ బోర్డు ఆస్తి, దక్షిణం: బత్త కోటేశ్వరమ్మ ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: బత్త శివరామకృష్ణ శ్రీను ప్రసాద్ ఆస్తి.	30.03.2024 1167120.00	03.01. 2024
4	దేవరకొండ ఇంద్రాణి, కామంచి లావ రాజు, డోర్ నం.2-3-24, 4వ లేన్, చింతచెట్టు వీధి, నిడదవోలు, వెస్ట్ గోదావరి-534301/ LBGTR00004701535	ఆస్తి యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, నల్లపాడు పంచాయత్ పరిధులు, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులులోగల "సాయి తేజ హబ్" సైటు యొక్క 894చ.గ.ల విస్తీర్ణంలో సీతారామ టౌన్‌షిప్, ఫ్లాట్ నం.1, వి.జి.టి.ఎం ఉడా ఫైల్ నం.ఇ1-384/11, ఎల్.పి.నం.01/2021, నల్లపాడు గ్రామం యొక్క డాక్యుమెంట్ నం.404, ఎక.7-94సెంట్లుగల ఆస్తిమొత్తం సరిహద్దులు: (ఎల్.పి.నం.01/2011) సీతారామ్ టౌన్‌షిప్, ఫ్లాట్ నం.1,సీతారామ టౌన్‌షిప్ సైటు. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.లు8,9,10-77'-9", దక్షిణం: 40అ.ల వెడల్పు రోడ్డు-103'-6", పడమర: 40అ.ల రోడ్డు-77'-9", ఉత్తరం: ఓపెన్ స్పేస్-103'-6". ఈ సరిహద్దుల్లో 894చ.గ.లు లేదా 747-50చ.మీ.ల సైటు అన్ని ఈజిమెంట్స్& అప్పుటెనన్సెస్ మొ॥వాటితోసహా. షెడ్యూలు-బి: పై పేర్కొన్న సైటు వాటా కొరకు పూర్తి నిర్మాణంలోఏదైతే కేటాయించిన 1114.56చ.అ.లు (ఉమ్మడి ఏరియాలు& ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) మరియు అవిభాజ్య మరియు పేర్కొనబడలేని వాటా యొక్క విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 894 చ.గజాలలో 40 చ.గజాలతో పాటు, ఫ్లింత్ ఏరియాతో "సాయితేజ హబ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.జి2తోపాటు షెడ్యూలు'ఎ' సైటు మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల్లో స్టిల్ట్ ఫ్లోర్‌లో కేటాయించిన ఒక కార్ పార్కింగ్ మరియు ఈజిమెంట్స్, అప్పుటెనన్సెస్ మొ॥వాటి హక్కులతోపాటు అన్ని ఉమ్మడి హక్కులతోపాటు సదరు"సాయి తేజ హబ్" యొక్క స్టిల్ట్ ఫ్లోర్ పై అనగా., గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.జి2.	21.03.2024 / 2589890.00	03.01. 2024
5	వాసిరెడ్డి నరసింహా రావు, వాసిరెడ్డి నవ్య, ఫ్లాట్ నం.32, సుభాష్ చంద్ర నగర్ కాలనీ, కుషాయిగూడ, నాగారం, హైదరాబాద్-500062/ LBHYD00003742027 / LBHYD00005077090	ఆస్తి యొక్క షెడ్యూలు-ఎ: రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్‌ఎంసి, కాప్రా సర్కిల్& మండలం పరిధిలో న్యూ వాసవి శివ నగర్, కుషాయిగూడ వద్దగల (గ్రౌండ్ ఫ్లోర్ 1200చ.అ.లు మొదటి అంతస్తు 1200చ.అ.లు కలిగియున్న) 2400చ.అ. నిర్మాణ ఏరియాతో 166.66చ.గ.లు లేదా 139.32చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నం.192లోని ప్లాట్ నం.42 పై అసంపూర్తి నివాసిత ఇల్లు మొత్తం (బ్లాక్ నం.09 క్రింద కవరు) మరియు సరిహద్దులు: ఉత్తరం: 30-00" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.లు44&45, తూర్పు: ప్లాట్ నం.43, పడమర: ప్లాట్ నం.41.	12.02.2024 / 5181097.00	04.12. 2023
6	వెంకట చక్రపాణి భట్టిప్రోలు, భట్టిప్రోలో రంజిత, ఇంటి నం.ఎల్ఐజి 1-242, ఉడా కాలనీ, పాయకపురం, ఆర్.ఎస్.నం.28 పార్ట్, విజయవాడ, కృష్ణా జిల్లా, విజయవాడ-520013./ LBHYD00005390010	కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పయకపురం వద్దగల (లోన్ పత్రం& ఆస్తి పత్రంలో వివరించినట్లు). ప్లాట్ నం.ఎల్.ఐ.జి.నం.1-242, మున్సిపల్ వార్డు నం.20, పాత అసెస్మెంట్ నం.43179, ఎల్.ఐ.జి.నం.1-242, అసెస్మెంట్ నం.505108, ప్రస్తుత అసెస్మెంట్ నం.1073184132, డోర్ నం.77-149-19 సమీపాన ఆర్.ఎస్.నం.28 పార్ట్‌లోగల ఈజిమెంట్& ఫిక్చర్స్ అనెక్ష్ అన్ని హక్కులతో దానిలో ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తు నివాసిత భవనముతోపాటు 100చ.గ.లు లేదా 83.613చ.మీ.ల విస్తీర్ణంలో కవరుచేయబడినది. సరిహద్దులు: ఉత్తరం: 30అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.217లో ఆస్తి, తూర్పు: మనకొండ వీర నాగేశ్వర రావు ఆస్తి, పడమర: 30అ.ల వెడల్పు రోడ్డు.	19.02.2024 / 1716491.00	21.08. 2023
7	నంద్రు గణేష్ బాబు & నంద్రు సుకన్య, 5-108-1, ముక్కపాటి నగర్, నందిగామ, నందిగామ-521185/ LBHYD00005780814 / LBHYD00005799778	షెడ్యూలు ఆస్తి: విజయవాడ, గొల్లపుడి గ్రామం వద్ద సర్వే నం.90/1, ఎల్‌పి నం.17/80, ప్లాట్ నం.41, విస్తీర్ణం232చ.గ.లు, 32.32చ.మీ.ల విడదీయలేని భాగం. తూర్పు: సముద్రాల కృష్ణ వేణి ఆస్తి, దక్షిణం: రావూరి రమనమ్మ ఆస్తి, పడమర: రోడ్డు ఉత్తరం: గొనుగొంట్ల రామగురునాథ గుప్త ఆస్తి, రెండవ ఐటెం షెడ్యూలు: స్టిల్ట్ ఫ్లోర్‌లో టూవీలర్& కార్‌పార్కింగ్ 120చ.అ.లతు మరియు 150చ.అ.ల ఉమ్మడి ఏరియాతో 760చ.అ. విస్తీర్ణంతో ఫ్లాట్ నం.ఎస్2, రెండవ అంతస్తులో అసంపూర్తి ఫ్లాట్. తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు, లిఫ్టు, ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	21.02.2024 / 2611969.00	05.11. 2023
8	నీలోఫర్ సయ్యద్, సయ్యద్ ఉమర్ అలి, నం.16-439/2, భగత్ సింగ్ రోడ్ నం.12 వార్డు, పురుషోత్తపట్నం. గుంటూరు-522616/ LBCKT00003246089	ఆస్తి యొక్క షెడ్యూలు "ఎ": నరసారావుపేట్ రిజిస్టర్డు జిల్లా, చిలకలూరిపేట్ సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట్ మున్సిపల్ పరిధుల్లో, బ్లాక్ నం.3, పురుషోత్తమపట్నం గ్రామం, సర్వే నం.159, పాత డోర్ నం.3-233 దగ్గర, కొత్త డోర్ నం.3-383, మరియు ఆదిరామ రెసిడెన్షియల్ అపార్టుమెంట్స్ పేరు& స్టైల్‌తో. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ బజార్ 117చ.అ.లు, దక్షిణం: కందిమల్ల అశోక్‌కు చెందినఇల్లు, 90.6అ.లు, పడమర: మున్సిపల్ బజార్, 116.6అ.లు, ఉత్తరం: మున్సిపల్ బజార్ 90.6అ.లు. ఈ సరిహద్దుల్లో 1177.22 లేదా 988.85చ.మీ.ల విస్తీర్ణపు సైటు విడదీయలేని& సూచించలేని 60చ.గ.లు లేదా 54.86చ.మీ.ల సైటు మాత్రమే. బి-షెడ్యూలు: నరసారావుపేట్ రిజిస్టర్డు జిల్లా, చిలకలూరిపేట్ సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట్ మున్సిపాలిటీ పరిధుల్లో, బ్లాక్ నం.3, పురుషోత్తమపట్నం గ్రామం, సర్వే నం.159, పాత డోర్ నం3-233 దగ్గర, కొత్త డోర్ నం.3-383 మరియు ఆదిరామ రెసిడెన్షియల్ అపార్టుమెంట్ పేరు& స్టైల్‌తో నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.504సరిహద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల్లో అన్ని ఫిట్టింగ్స్& ఫిక్షింగ్స్‌తో 1750చ.అ.ల నిర్మాణము మరియు ఫ్లాట్ నం.504 విడదీయలేని& సూచించలేని భాగం మొత్తం.	07.03.2024 / 4883363.00	03.01. 2024
9	బొద్దికోల ప్రశాంత్, శరిమల సుధారాణి, సి1/54 క్వార్టర్‌గుడి, సూపర్ థర్మల్ ప్రాజెక్ట్, బసవన్న బాగెవాడి తాలూకా, బీజాపూర్-586121/ LBVJW00004902079	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, విజయవాడ, పెనమలూరు మండలం, యనమలకూదురు గ్రామ పంచాయతి, ఆర్.ఎస్.నం.35/4లో 108చ.గ.లు లేదా 90.30చ.మీ.ల విస్తీర్ణంకు గ్రౌండ్& మొదటి అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి భవనము మరియు సరిహద్దులు: (108చ.గ.లు లేదా 90.30చ.మీ.ల విస్తీర్ణం) ఉత్తరం: 21అ.ల వెడల్పు పంచాయత్ రోడ్డు-36అ.లు, దక్షిణం: క్లైమెంట్ ఆస్తి, తూర్పు: 21అ.లు వెడల్పు పంచాయత్ రోడ్డు-27అ.లు, పడమర: చెన్నుపడి పద్మావతి ఆస్తి-27అ.లు.	19.03.2024 / 5815443.00	03.01. 2024
10	చల్లగుల్ల హేమనాగ కృష్ణ ఛౌదరి, చల్లగుల్ల జయశ్రీ/ ఫ్లాట్ నం.14, మూడవ అంతస్తు, క్యాన్సర్ బ్లాక్ బిల్డింగ్ జి జోడియాక్ పార్క్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఆల్టో పోర్విం బర్డేజ్ గోవా-403005/ LBVUY00005138231 / LBVUY00005192119 / LBVUY00005138385	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, 132.15చ.గ.ల విస్తీర్ణంతో కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రీతో వుయ్యూరు యొక్క ఎల్‌పి.నం.88/2008 ద్వారా కవరుచేయబడిన ప్లాట్ నం.19 భాగం, ఆర్.ఎస్.నం.699/1, 700, 705/1లో పన్ను రసీదు ప్రకారం సౌభాగ్య నగర్, రెవెన్యూ వార్డు నం.7లోగల డోర్ నం.7-1/19బి గల భవనము. ఉత్తరం: ప్లాట్ నం.20, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.18/ఎ, పడమర: మదను శివెర్రాజుకు విక్రయించిన ప్లాట్ నం.19 యొక్క మిగతా భాగం.	26.03.2024 / 1955192.00	29.03. 2023
11	వేమ గోపాల కృష్ణ/ వేమ మౌనిక/ వేమ వెంకటనరసింహా రావు, వేమ వెంకట విజయ లక్ష్మి, 1-15/1. పెద్ద బజార్, కంచికచెర్ల, విజయవాడ-521180/ LBKAC00005201252	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, కృష్ణా జిల్లా, సబ్-రిజిస్ట్రీ, కంచికచెర్ల గ్రామకంఠం, వార్డు నం.1లో భవనముతోపాటు 217.1/2చ.గ.లకుగాను 72.1/2చ.గ.ల విస్తీర్ణంతో కవరుచేయబడినది. ఉత్తరం: పంచాయత్ రోడ్డు, దక్షిణం: బొమ్మి రామారావు ఆస్తి, తూర్పు: వెర్న శ్రీనివాస రావు కు సెటిల్‌చేసిన ఆస్తి, పడమర: కిషోర్ కుమార్‌కు సెటిల్‌చేసిన ఆస్తి.	30.03.2024 / 1172800.00	03.01. 2024
12	అన్నవరపు దుర్గా ప్రసాద్/ అన్నవరపు వెంకట రమణ/ 1-108, కనుమూరు, కృష్ణా, మంతాడ, మంతాడ-521256/ LBVJW00005787671 / LBVJW00005959143	ఆస్తి యొక్క షెడ్యూలు: ఎ-షెడ్యూలు: కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రార్ ఏరియా, వుయ్యూరు మండలంవుయ్యూరు మున్సిపాలిటీ, వుయ్యూరు గ్రామంలో ఆర్.ఎస్.నం.663/2, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి.నం.63/2015, ప్లాట్ నం.లు26&29, విస్తీర్ణం 368.88చ.గ.ల ఇంటి సైటు. సరిహద్దులు: తూర్పు: 40అ.ల వెడల్పు నగర పంచాయతి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.25,30. పడమర: 40అ.ల వెడల్పు నగర పంచాయతి రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.లు 27,28, ఈ పై నాలుగు సరిహద్దుల్లో 368.88చ.గ.లు లేదా 308.38చ.మీ.లకుగాను 46.11చ.గ.లు లేదా 38.54చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని, సూచించలేని 1/8వ భాగం. బి-షెడ్యూలు: "శివ సాయి హోమ్స్" పేరు&స్టైల్‌తో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.302గల పూర్తి సైటు. సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	19.01.2024 / 3086640.00	02.10. 2023
13	శివ నక్క, నాయుడుపాటి సుధా రాణి, నాయుడుపాటి సుధా రాణి, 5-24, పల్లి కొండవారి వీధి, 12వ అంతస్తు ఈటానగర్, తెనాలి, గుంటూరు, తెనాలి-522201/ LBVJW00005134116 / LBVJW00005161094	షెడ్యూలు-ఎ-ఆస్తి: గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే, వార్డు నం.11, బ్లాక్ నం.7, టి.ఎస్.నం.662/9, 662/5, 662/13, డోర్ నం.5-25-10 దగ్గరలో, తూర్పు: మేకల సంపంగ రావు ప్లాట్ 150.అ.లు, దక్షిణం: ఈదర కోటేశ్వర రావు ప్లాట్ 119.9అ.లు, పడమర: యెలవర్తి నాగేశ్వర్ రావు ప్లాట్ 76.10అ.లు తిరిగి దక్షిణం: యెలవర్తి నాగేశ్వర రావు ప్లాట్ 103.6అ.లు, తిరిగి పడమర: మున్సిపల్ మార్కెట్-32.90అ.లు, ఉత్తరం: ఈదర శంకర రావు& ఇతరుల ప్లాట్ 101.10 1/2అ.లు, తిరిగిఉత్తరం: తెనాలి కనకంబరం. మేకల నాగభూషనం, మేకల సామ్రాజ్యం ల్యాండ్ 118.0అ.లు, ఈ విధంగా పూర్తిగా 2322చ.గ.లు ల్యాండ్‌లో 57చ.గ.ల విడదీయలేని అన్ని హక్కులతోసహా. షెడ్యూలు-బి: 100చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 154చ.అ.ల ఉమ్మడి ఏరియాతో 847చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో డిలైట్ హోమ్స్‌లోని మొదటి అంతస్తు ఫ్లాట్ నం.205. తూర్పు: ఉమ్మడ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమరం ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	26.03.2024 / 3254894.00	03.10. 2023
14	పులి నవీన్ కుమార్, పులి సోములమ్మ, డోర్ నం.9-220/6, వసంత కాలనీ, కంచికచెర్ల, విజయవాడ-521180/ LBVJW00005541452	ఆస్తి యొక్క షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పుడు గాజువాక మండం, కుర్మన్నపాలెం గ్రామం యొక్క పట్టా నం.61&62 ద్వారా కవరుచేయబడినసర్వే నం.59-1బి, 60-1, 58-3, 52-5సి ద్వారా కవరుచేయబడిన పూర్తి విస్తీర్ణం 51158.8చ.గ.లకుగాను 44557.266చ.గ.లు లేదా 37255.59చ.మీ.ల విస్తీర్ణం మొత్తం మరియు సరిహద్దులు: 1వ ఐటెం: సర్వే నం.59-1బి, 60-1, 58-3, 60-6లో 48351.6చ.గ.లు లేదా 40428.22 చ.మీ.లకుగాను ఎక.9.99సెట్ల కొలతల ల్యాండ్. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సర్వే నం.65లో ఇతరుల ల్యాండ్, పడమర: రైవాడ కాలువ, ఉత్తరం: రోడ్డు, 2వ ఐటెం: 'సర్వే నం. 52-5సి లో, ఎక.0.58సెంట్లు లేదా 2807.2చ.గ.లు లేదా 2347.184చ.మీ.ల కొలతల ల్యాండ్. సరిహద్దులు: తూర్పు: సర్వే నం.52బిలో ఇతరుల ల్యాండ్, దక్షిణం: రోడ్డు, పడమర: రైవాడ కాలువ, ఉత్తరం: సర్వే నం.52బి లో ఇతరుల ల్యాండ్, షెడ్యూలు'బి' ఆస్తి: పై చెప్పిన షెడ్యూలు 'ఎ' విస్తీర్ణంనకు, "ఎంవివి & ఎంకె పార్క్" యొక్క బ్లాక్ నం."ఎ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80చ.అ.ల విస్తీర్ణంతో కార్ పార్కింగ్ మరియు ఎనిమిది అంతస్తులో 48.28చ.అ.ల (ఉమ్మడి విస్తీర్ణం 240.82చ.అ.లు)(1050చ.అ.ల సూపర్ బిల్ట్అప్ ఏరియాతో వాల్స్ బాల్కనీ/ యుటిలిటీ ఏరియా& అన్ని ఉమ్మడి ఏరియాలు& బాల్కనీలతోసహా)నకుగాను ఫౌండేషన్ లెవల్‌తోపాటు 51158.8చ.గ.ల సైటు పూర్తి విస్తీర్ణంనకుగాను 44557.266చ.గలు లేదా 37255.59చ.మీ.లకుగాను 21.208చ.గ.లు లేదా 17.733చ.మీ.ల విస్తీర్ణపు కొలతల విడదీయలేని& సూచించజాలని భాగం మరియు ఫ్లాట్ కన్వేయ్డ్. సరిహద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: మెట్లు, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: డక్ట్ కం లిఫ్టు.	21.03.2024 / 2362532.00	03.01. 2024

నోటీసుకు ప్రత్యామ్నంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు(వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తెరిగి చెల్లించవలసిందిగాసలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: 10 మే, 2024
ప్రదేశం: విజయవాడ.

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

గుజరాత్‌లో తక్కువ పోలింగ్

మూడోదశ పోలింగ్‌లో గుజరాత్‌లో తక్కువగా 59.51 శాతం పోలింగ్ నమోదైందని ఇసి వెల్లడించింది. 2019లో 64.51 శాతం, 2014లో 63.66 శాతం పోలింగ్ జరగ్గా ఈసారి తగ్గింది. బిజెపి నేత పురుషోత్తమ్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఓటింగ్ శాతం తగ్గిఉండొచ్చన్న వాదనలు వినిపిస్తున్నాయి. మహారాష్ట్రలో 11 లోక్‌సభ స్థానాలకుగాను 54.99 శాతం పోలింగ్ నమోదుకాగా, కొల్హాపూర్‌లో అత్యధికంగా 63.71 శాతం బారామతిలో అతితక్కువగా 45.68 శాతం పోలింగ్ నమోదయ్యింది. లాతుర్‌లో 55.38 శాతం, మధలో 50, ఉస్మానాబాద్‌లో 52.78, రాయగఢ్‌లో 50.31, రత్నగిరి సింధుదుర్గలో 53.75, సతారాలో 54.11, సోలాపూర్‌లో 49.17 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో 77.53 శాతం పోలింగ్ నమోదయ్యిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ముర్షిదాబాద్‌లో 81.52 శాతం, మల్దా దక్షిణ్ 76.69, మాల్దా ఉత్తర్ 76.03. జంగీపుర్‌లో 75.72 శాతం నమోదయ్యింది. మూడోదశలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 93 సీట్లకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

'నేను బతికే ఉన్నా'

- వారణాసిలో నామినేషన్‌కు యత్నం

లక్నో : వారణాసి స్థానానికి ఓ మృతుడు నామినేషన్ వేసేందుకు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు. సంతోష్ మురత్ సింగ్ అనే వ్యక్తి 'నేను బతికే ఉన్నాను' అని ప్లకార్డు పట్టుకుని నామినేషన్ వేసేందుకు కలెక్టరేట్‌కు చేరుకోగానే అధికారులు అతన్ని అడ్డుకున్నారు. దీంతో సంతోష్ ఆగ్రహానికి గురయ్యారు. కలెక్టర్ కార్యాలయం గేటు బయట ఆందోళనకు దిగాడు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రికార్డుల ప్రకారం నేను 2003లో ముంబై రైలు బాంబు పేలుళ్లలో మృతి చెందినట్లు నా బంధువులు మరణ ధృవీకరణ పత్రాలు సేకరించారు. వాటి ఆధారంగా నాకున్న 1.5 ఎకరాల భూమిని వారు స్వాధీనం చేసుకున్నారు. అందుకే నేను చనిపోలేదు.. బతికే ఉన్నానని నిరూపించుకునేందుకే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను.' అన్నారు. సంతోష్ 2014, 2019లో కూడా ప్రధాని మోడీపై పోటీకి నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఆయన నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

కుమారుడితో ఓటు వేయించిన బిజెపి నేత



భోపాల్ : బిజెపి నేత ఒకరు మంగళవారం జరిగిన పోలింగ్‌లో తన బదులు.. తన కుమారుడితో ఓటు వేయించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన భోపాల్‌లో జరిగింది. బెరాసియా లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం పోలింగ్ జరిగింది. అక్కడ స్థానిక బిజెపి నేత వినయ్ మెహర్ తన కుమారుడితో కలిసి పోలింగ్ బూత్‌కి వెళ్లారు. కమలం గుర్తుపై తన బదులు.. తన కుమారుడితో ఓటు వేయించారు. కమలం గుర్తుపై ఓటు పడిందా లేదా? అని మళ్లీ ఆయన వివిపాట్‌లో చూసుకున్నారు. ఈ దృశ్యాన్ని మొత్తం మెహర్ తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశారు. ఆ వీడియోను తన ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పోలింగ్ బూత్‌లోకి మొబైల్‌ఫోన్‌ను, పిల్లవాడిని ఎలా అనుమతించారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. బిజెపి నేతపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను.. పిల్లల ఆట వస్తువుగా బిజెపి మార్చిందని విమర్శించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ స్పందించారు. ప్రిసైడింగ్ అధికారి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ఇసి స్పందించలేదు.

ఆయన కుమారుడిని కానందువల్లే నాకు అవకాశం రాలేదు : అజిత్ పవార్

పూణె : ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌పై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కుమారుడిని కానందువ వల్లే తనకు రాజకీయ అవకాశాలు రాలేదన్నారు. శిరూర్ లోక్‌సభ పరిధిలో జరిగిన ప్రచార సభలో అజిత్ పవార్ మాట్లాడుతూ.. 'నా వయసు 60 ఏళ్లపైనే. మనకు అవకాశం రావాలా? వద్దా? మనం ఏమన్నా తప్పు చేస్తున్నామా? పవార్ సాహెబ్ మనకు దైవంతో సమానం. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ ప్రతి వ్యక్తికీ ఓ సమయం ఉంటుంది. 80 ఏళ్లు దాటిన తర్వాత కొత్తవారికి అవకాశం కల్పించాలి. ఇదెక్కడి న్యాయం?' అని అజిత్ పవార్ ప్రశ్నించారు. బిజెపితో కలిసి పనిచేయాలని పవార్ తొలుత అనుకున్నారు. నాతోపాటు ప్రఫుల్ పేటల్ సమక్షంలో బిజెపి అధిష్టానంతో ఆరు సార్లు భేటీలు జరిగాయి. కానీ పవార్ ఢిల్లీ నుంచి ముంబయికి వచ్చిన తర్వాత నిర్ణయం మార్చుకుని, శివసేనతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. బిజెపితో పొత్తు పెట్టుకోవాలనే ఉద్దేశం లేకపోతే.. ఎందుకు చర్చలు జరిపారు? అని శరద్ పవార్‌ని అజిత్ పవార్ ప్రశ్నించారు.

యుపిలో నాల్గవ దశలో బిజెపిని ఢీకొంటున్న 'ఇండియా'

- ఎన్నికలు జరిగే 13 స్థానాల్లో ఆరు కీలకం
- ఒక వైపు కమలం, మరోవైపు ఎస్‌పి-కాంగ్రెస్
- విడిగా బిఎస్‌పి
- కన్నౌజ్ బరిలో అఖిలేష్

ఎలక్షన్ డెస్క్

ఉత్తరప్రదేశ్‌లో నాలుగో దశలో 13 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్బర్‌పూర్, బహ్రైచ్, ధౌరాహ్రా, ఇటావా, ఫరూఖాబాద్, హర్దోయి, కన్నౌజ్, కాన్పూర్, ఖేరీ, మిస్రిఖ్, షాజహాన్‌పూర్, సీతాపూర్, ఉన్నావ్ నియోజకవర్గాలకు మే 13న పోలింగ్ జరగనుంది. ముఖ్యంగా ఏడు స్థానాల్లో రాజకీయాలు ఆసక్తిగా ఉన్నాయి. వీటిల్లో సమాజ్‌వాది పార్టీకి కంచుకోటగా నిలిచిన కన్నౌజ్ స్థానం కూడా ఉంది.

కాన్పూర్

రమేష్ అవస్తి

గతంలో ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ బలంగా ఉన్నాయి. సిపిఎం నుంచి 1989లో సుభాషిణిఅలీ, బిజెపి అభ్యర్థి జగత్‌వీర్ సింగ్ మాలేపై సుమారు 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1991లో జగత్ వీర్ సింఘ్ ద్రోణా (బిజెపి) నుంచి గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో బిజెపినే గెలిచింది. ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపి సత్యదేవ్ పచౌరిని పక్కనపెట్టి.. బిజెపి రమేష్ అవస్తికి టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి అలోక్ మిశ్రా బరిలో ఉన్నారు. బిఎస్‌పి కుల్దీప్ బదౌరియానుని నిలబెట్టింది.

ఉన్నావ్

అనూటాండన్

2019లో బిజెపి అభ్యర్థి సాక్షి మహారాజ్ చేతిలో అనూటాండన్ ఘోరంగా ఓడిపోయారు. దీంతో ఈమె 2020లో కాంగ్రెస్‌ని వీడి ఎస్‌పిలోకి చేరారు. ఇప్పుడు ఎన్నికల్లో ఈమె సమాజ్‌వాది పార్టీ నుంచి పోటీ చేసి సాక్షికి మరోసారి గట్టిపోటీ ఇవ్వనున్నారు. ఈమె హృదయ్ నారాయణ్ ధావన్ ఛారిటబుల్ ట్రస్ట్‌ని నడుపుతూ ఎంతోమంది విద్యార్థులకు విద్యనందిస్తున్నారు. ఇక బిఎస్‌పి నుంచి అశోక్‌కుమార్ పాండే పోటీ చేశారు. బిజెపి నుంచి మత విద్వేషాలను రెచ్చగొట్టే సాక్షి మహారాజ్‌నే మరోసారి బిజెపి బరిలో నిలిపింది.

షాజహాన్‌పూర్


రాజేశ్ కశ్యప్

2014లో బిజెపి నుంచి అరుణ్‌కుమార్ సాగర్ గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా బిజెపి అరుణ్‌కుమార్‌నే బరిలో నిలిపింది. ఎస్‌పి నుంచి జ్యోస్న గోండ్, బిఎస్‌పి నుంచి దొద్రామ్ వర్మ పోటీ చేస్తున్నారు. ఎస్పీ తొలుత రాజేశ్ కశ్యప్‌కి టిక్కెట్ ఇచ్చింది. కానీ తర్వాత జ్యోత్స్న గోండ్‌ను ప్రకటించడంతో కశ్యప్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కణోజ్

ఉత్తరాది రాజకీయాల్లో కణోజ్ కీలక పాత్ర పోషిస్తోంది. గుర్జర ప్రతీహార రాజవంశానికి చెందిన వారు ఇక్కడ అధిక సంఖ్యలో ఉన్నారు. బౌద్ధిజాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసే పాలాస్‌లూ ఉన్నారు. మరో రాజవంశానికి చెందిన రాష్ట్ర కూటులు కూడా ఉన్నారు. వీరంతా ఇక్కడ పట్టు కలిగినవారు. కణోజ్ ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉంది. కవులు కళలకు ప్రధాన నిలయంగా ఉంది. ఈ స్థానం నుంచి ఈ సారి ఎస్‌పి అధినేత అఖిలేష్‌యాదవ్ బరిలోకి దిగారు. 1999 లోక్‌సభ ఎన్నికల్లో ములాయంసింగ్ యాదవ్ సంభాల్, కణోజ్ స్థానాల నుంచి పోటీ రెండు స్థానాల్లోనూ గెలిచాడు. 2014 వరకు ఎస్‌పినే గెలిచింది. 2019లో మాత్రం అఖిలేష్ భార్య డింపుల్ యాదవ్‌పై బిజెపి నేత సుబ్రత్ పాఠక్ గెలిచారు. మళ్లీ ఈ సారి ఆయనే బిజెపి అభ్యర్థి. కాగా ఎస్‌పి నుంచి డింపుల్, తేజ్‌ప్రతాప్ యాదవ్‌లు కాకుండా అఖిలేష్ బరిలోకి దిగడంతో అందరి దృష్టి ఈ సీట్‌పైనే పడింది. అఖిలేష్‌కి స్థానిక బలంతో పాటు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం కలిసొచ్చే అవకాశం.

సీతాపూర్

నకుల్ దూబె

ఈ నియోజకవర్గంలో 2019లో బిజెపి నుంచి రాజేశ్ వర్మ గెలిచారు. ఈసారి కూడా ఈయన్నే బిజెపి నిలబెట్టింది. నకుల్ దూబె కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు. మహేంద్రసింగ్ యాదవ్ బిఎస్‌పి నుంచి పోటీ చేస్తున్నారు.

ఖేరి

అజయ్ మిశ్రా

2014, 2019 ఎన్నికల్లో బిజెపి నుంచి అజయ్ మిశ్రా గెలుపొందారు. మూడోసారి హ్యాట్రిక్ కొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. 'ఇండియా' బ్లాక్ తరపున ఎస్‌పి అభ్యర్థి ఉత్కర్ష్ వర్మ, బిఎస్‌పి నుంచి అన్షయ్ కల్రా బరిలో ఉన్నారు.

ఫరూఖాబాద్

క్రాంతి పాండే

ఈ నియోజకవర్గంలో 2019లో బిజెపి అభ్యర్థి ముఖేష్ రాజ్‌పుత్ గెలిచారు. ఈసారి కూడా బిజెపి ఆయన్నే నిలబెట్టింది. ఎస్‌పి నుంచి డాక్టర్ నవల్ కిశోర్ శాక్యా పోటీలో ఉన్నారు. బిఎస్‌పి నుంచి క్రాంతి పాండే బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా హర్నందన్ సింగ్ ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఎస్‌పి, బిఎస్‌పి, బిజెపి మధ్యే పోటీ ఉంది.

షుగర్ బెల్ట్‌లో శరద్ పవార్‌కే పట్టు

- 'పశ్చిమ మహా'లో బిజెపికి సవాల్
- ఇక్కడి 10 స్థానాలే కీలకం

జె.జగదీష్

మహారాష్ట్రలో ఈసారి రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. శివసేన ఇప్పుడు ఉద్ధవ్, షిండే గ్రూపుల కింద చీలిపోయింది. ఎన్‌సిపి శరద్ పవార్, అజిత్ పవార్ గ్రూపులుగా విడిపోయింది. కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్‌సిపి (శరద్ పవార్) కలిసి మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)గా పోటీ చేస్తున్నాయి. బిజెపి, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్ పవార్) కలిసి మహాయుతి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఈసారి రాష్ట్రంలో రెండు కూటముల మధ్య హోరా హోరీ పోరు నెలకొన్నది. ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్రలో పాగా వేసేందుకు రెండు కూటములు శక్తియుక్తులన్నీ ఒడ్డుతున్నాయి.

ఎంవిఎ ఆశలన్నీ ఇక్కడే

పశ్చిమ మహారాష్ట్రలో పుణే, మావల్, శిరూర్, బారామతి, షోలాపూర్, మధ, సతారా, సంగ్లి, కొల్హాపూర్, హట్కనంగలె లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అందులో బారామతి, షోలాపూర్, మధ, సంగ్లి, సతారా, కొల్హాపూర్, హట్కనంగలె నియోజకవర్గాలకు మూడో దశలో ఎన్నికలు జరిగాయి. ఇంకా పుణే, మావల్, శిరూర్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ప్రాంతం గతంలో ఎన్సీపి, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. 2019లో ఎన్‌సిపి 3, బిజెపి 4, శివసేన 3 సీట్లు గెలిచాయి. మొత్తం మహారాష్ట్రలో ఎంవిఎ ఈ ప్రాంతంపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నది.

శరద్ పవార్‌కు కంచుకోట

పశ్చిమ మహారాష్ట్రలో చెరుకు రైతులు ఎక్కువ. ఈ ప్రాంతాన్ని షుగర్ బెల్ట్ అని పిలుస్తారు. రైతు సహకార సంఘాల ప్రభావం ఈ ప్రాంతంలో ఎక్కువ. వీటిల్లో ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌కు మంచి పట్టు ఉంది. ఈసారి తన పార్టీలోనే చీలిక రావడంతో పవార్‌కు కఠిన పరీక్ష ఎదురవుతున్నది. దీంతో కచ్చితంగా తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని పవార్ పట్టుదలగా ఉన్నారు.

బిజెపికి అసలైన సవాల్

బిజెపికి మహారాష్ట్రలో ప్రతి సీటూ కీలకంగా మారింది. ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్రలోని పది స్థానాల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అజిత్ పవార్ ద్వారా ఎన్‌సిపి బలాన్ని తగ్గించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అయితే, ఈ ప్రాంతంలో ఎన్‌సిపి (శరద్ పవార్), కాంగ్రెస్ ఇప్పటికీ బలంగా ఉండటం, శివసేన(ఉద్ధవ్) కూడా కొన్ని చోట్ల బలంగా ఉండటం బిజెపికి సవాల్‌గా మారింది.

ఈసారి సగమైనా వస్తాయా?

లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యతో దేశంలోనే ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానం (రెండవ)లో ఉన్న మహారాష్ట్రలో బిజెపి, దాని మిత్రపక్షాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. 2019లో 48 సీట్లకు గాను 41 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే ఈసారి అందులో సగమైనా గెలుస్తామా అన్న భయం బిజెపి కూటమిలో కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ ప్రభావం అంతంత మాత్రమే. ప్రచారానికి నాయకత్వం వహించిన ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాలకు స్పందన అంతగా లభించలేదు. ప్రధాని మహారాష్ట్రలో ఇప్పటివరకు 12 పర్యటనలు చేశారు. మంగళవారం నాటి ఎన్నికల తరువాత మే 13, 20 తేదీల్లో మరో రెండు దశలు మిగిలి ఉన్నాయి. శివసేన, ఎన్‌సిపిలను చీల్చి వాటితో జత కట్టడం, పార్టీ ఫిరాయించిన కాంగ్రెస్ నేతలకు సీట్లు ఇవ్వడం తమకు ఇబ్బందికరమని బిజెపి రాష్ట్ర నేతలు అంటున్నారు. వివిధ కేంద్ర ఏజెన్సీల విచారణలో ఉన్న డజను మందికిపైగా బిజెపి కూటమి అభ్యర్థులుగా ఉన్నారు. ఇంతకాలం అవినీతి పరులుగా అభివర్ణించిన వారికే ఓట్లు అడగాల్సిన పరిస్థితి బిజెపి కార్యకర్తలది. మరోవైపు అజిత్ పవార్ తన భార్య సునేత్ర పోటీ చేస్తున్న బారామతిని వదిలిపెట్టలేదు. ప్రధాని ర్యాలీకి కూడా హాజరుకాలేదు.

మరోవైపు శరద్ పవార్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రతిపక్ష కూటమిలో ఉత్సాహం నింపుతున్నారు. మరోవైపు బిజెపి అభ్యర్థుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు ముంబై నార్త్ సెంట్రల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపి పూనమ్ మహాజన్‌కు సీటు నిరాకరించడం సర్వత్రా నిరసనలకు దారితీసింది. జలగావ్‌లో పోటీ చేయాలని భావించిన ఉజ్వెన్ నిగమ్ ఇక్కడ పోటీ చేస్తున్నారు.

కలం బాణాలు

బిజెపితో కలవడం టిడిపికి నష్టం : ఏచూరి

దేశమంతా ఓటమి
వెంటాడే మోడి
తనతోకలిసిన బాబుకు
విజయమెలా జోడీ?

దేశంలో వాస్తవాన్ని
వెల్లడించె ఏచూరి
మతతత్వంతో చెలిమా
లౌకికతే చేజారి?



ఎపికి కేంద్రం మొండిచెయ్యి

ఎపికే మొండిచెయ్యి
అయినా మోడీ కే.జై
బిజెపి ఓట్లు సున్న
కానీ మీతోనె భై

బాబు పవనూ జగనూ
మోడీజీ గుప్పిట
ఎంతచెప్పి ఫలంఏమి
అదో చేదు ముచ్చట



హైదరాబాద్ బిజెపి అభ్యర్థి విద్వేష ప్రచారం

హైద్రబాద్ సీటుకొరకు
హైన్యమైన మాటలు
చారిత్రక నగరంలో
బిజెపి మంటలు

నవనీతం లత అంటు
పేరులేమొ సున్నితం
రెచ్చగొట్టు పోకడలో
చెప్పలేని ఘాతుకం

- తె.ర

కమ్యూనిస్టులతోనే ఆదివాసులకు రక్షణ

- గిరిజన చట్టాలను కాలరాస్తున్న బిజెపి
- వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అడవుల విధ్వంసం
- ప్రజాశక్తితో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కమ్యూనిస్టులతోనే గిరిజనులకు రక్షణ సాధ్యమౌతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి అన్నారు. గిరిజనులకు అనేక హక్కులు పోరాటాల ద్వారా సాధించింది కూడా వామపక్షాలేనని గుర్తుచేశారు. అటువంటి గిరిజన చట్టాలను గడిచిన పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసిందని, ఇందుకు వైసిపి, టిడిపికి చెందిన ఎంపిలు వంతపాడారని తెలిపారు. కొండల్లోని విలువైన గనులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అడవుల్లో విధ్వంసకర చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో బిజెపిని, దానికి పొత్తు, తొత్తుగా నిలుస్తున్న టిడిపి, వైసిపిలను ఓడించి, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ తదితర ఇండియా బ్లాక్ పార్టీలను గెలిపించుకోవాలని అన్నారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటిస్తున్న పుణ్యవతి తనను కలిసిన ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

పార్వతీపురం, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, మొండెంఖల్లు, సాలూరు గిరిజన ఉద్యమాలకు కేంద్రాలు వంటివి. దోపిడీకి వ్యతిరేకంగా గిరిజన రైతాంగ పోరాటం ఇక్కడే సాగింది. ఈ ప్రాంత ప్రజల పోరాటంతో ఎన్నో చట్టాలు, హక్కులు సాధించుకున్నారు. పదేళ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఆయా చట్టాలను నిర్వీర్యం చేసేందుకు చట్ట సవరణలు చేసింది. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతంలో పోరాటాలు చేయాల్సిన పరిస్థితుల్లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఏర్పడితే మరింత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో నాడు కమ్యూనిస్టులు, ముఖ్యంగా సిపిఎం ఆధ్వర్యాన జరిగిన పోరాటాలు, విజయాలు ఒక్కసారి గుర్తుచేసుకుంటే...

శ్రీకాకుళం ఉద్యమం 1958లో ప్రారంభమైంది. పాలకొండ ఏజెన్సీ, సీతంపేటకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండ అనే గిరిజన గ్రామంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పల్లె రాములు మాస్టారు ఆ కాలంలో గిరిజన గ్రామాల్లో ప్రజలపై భూస్వాములు చేస్తున్న దోపిడీని చూసి చలించిపోయాడు. పల్లె రాము మస్టారు, హయగ్రీవరావు, పత్తిరాజులతోబాటు, వెంపటాపు సత్యం, పంచాది కృష్ణమూర్తి, చౌదరి తేజేశ్వరరావు నాయకత్వంలో వెట్టిచాకిరీ అంతం చేయాలని, కూలిరేట్లు పెంచుకోవాలని అనే పిలుపుతో అనేక చోట్ల ఉద్యమాలు చేపట్టారు. ఆ రకంగా గిరిజనులను సమీకరించి, పోరాడిందీ, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిందీ కమ్యూనిస్టులే.

కమ్యూనిస్టుల ద్వారానే హక్కుల పరిరక్షణ, అభివృద్ధి సాధ్యమౌతుంది. లేదంటే ప్రజాస్వామ్యాన్ని పక్కనబెట్టి సగటు మనిషిని దోచుకునే పరిస్థితి ఏర్పడుతుంది. మన్యం, అల్లూరి జిల్లాల్లో సుదీర్ఘకాలం పాటు గిరిజనులతో మమేకమై ప్రజా, గిరిజన, రైతాంగ ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులది.

దేశ వ్యాప్తంగా వామపక్షాల పోరాటాలు, యుపిఎ ప్రభుత్వంపై ఒత్తిడి ఫలితంగా అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టాలను సాధించుకున్నాం. కానీ నేడు గిరిజనులను అడవి నుంచి వెళ్లగొట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోంది. జిఓ 3 ద్వారా గిరిజన ప్రాంతంలో వారికే ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలు చేయాలని అనేక పోరాటాలు చేశాం.

తోటపల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని 2005లో పెద్దయెత్తున పోరాడాం. ఆ పోరాటం రాష్ట్రంలోని నిర్వాసితులందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రత్యేకంగా భూ సేకరణ చట్టం తెచ్చేందుకు దోహదపడింది. మరోవైపు గిరిజన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు, జీడిమామిడి, చింతపండు, చీపుళ్లు, కాఫీ గింజలు వంటి అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని పోరాడాం. అరకు ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటం చేశాం. ఈ పోరాటాల ఫలితంగానే గతంలో కురుపాంలో ఎమ్మెల్యేగా, భద్రాచలం ఎంపిగా సిపిఎం అభ్యర్థులు గెలుపొందారు.

అరకు, పార్వతీపురం మన్యం ప్రాంతంతోపాటు అటు ఒడిశా, జార్ఖండ్, చత్తీస్‌గడ్ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకు రాబందుల్లా కార్పొరేట్

కంపెనీలు కాచుకొని ఉన్నాయి. వాటికి బిజెపి ప్రభుత్వం మద్దతుగా ఉంది. అందుకే విశాఖ నుంచి రాయపూర్ వరకు గ్రీన్‌ఫీల్డు రహదారి, మన్యం ప్రాంతం మీదుగా రైల్వే మూడోలైన్ వేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే రైళ్లను రద్దు చేస్తూ, కార్పొరేట్లకు అవసమైన రహదారులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకులకు బాకీ ఎగేసినవి, కుల నిర్ధారణకు సంబంధించి అనేక కేసులున్న కొత్తపల్లి గీతకు బిజెపి అరకు ఎంపి సీటు ఇచ్చారు. గిరిజన హక్కులను భక్షించేందుకు, ప్రజల సంపదను కొల్లగొటేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. బిజెపి, వైసిపి, టిడిపిలకు గిరిజనులను ఓట్లడిగే హక్కు లేదు. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే గిరిజన సమస్యలపైనా, వారి హక్కుల సాధనకు, చట్టాల రక్షణకు ఎన్నో పోరాటాలు చేసే అనుభవం ఉన్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

'స్టార్'క్యాంపెయినర్ల రంగస్థలం

- వైసిపి, కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తెర తీసిన నటీనటులు
- సినీ ఆర్టిస్టుల ప్రచారానికి ఓట్లు రాలతాయా?

అసలే సార్వత్రిక ఎన్నికలు. ఓ పక్క అధికార వైసిపి, మరో పక్క తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి పోటీపడుతున్నాయి. ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ పార్టీలు కూడా ఎన్నికల్లో పాల్గొన్నాయి. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే తాజాగా సినీ గ్లామర్‌తో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కూటమి ప్రయత్నాలు చేస్తోంది. నటీనటులు ఎర్రటి ఎండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుండటం ఆకర్షిస్తోంది. ఇప్పటికే ఆంధ్రా, తెలంగాణా రెండు రాష్ట్రాల్లో తారల సందడితో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పలువురు సినీ నటులు తమ సినిమాలను పక్కన పెట్టి మరీ తమ సన్నిహితుల తరపున పొలిటికల్ ప్రచారాలు చేస్తున్నారు. తమకు నచ్చిన పార్టీకి మద్దతు ప్రకటిస్తూ, అభ్యర్థులను గెలిపించేందుకు తమవంతు కృషి చేస్తున్నారు.

హీరో చిరంజీవి నేరుగా రంగంలోకి దిగకున్నా జనసేనకు రూ. 5 కోట్లు విరాళంగా ఇచ్చి తన మద్దతు తెలిపారు. ఇటీవలే అనకాపల్లి ఎంపీ స్థానానికి బీజేపీ నుంచి బరిలో ఉన్న సీఎం రమేష్, కైకలూరు అసెంబ్లీ బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌లను గెలిపించాలని కోరుతూ వీడియోలను రిలీజ్ విడుదల చేశారు. మరో సీనియర్ హీరో వెంకటేష్ తన వియ్యంకుడు, ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామరెడ్డి తరపున ప్రచారం చేశారు. ఆయన కుమార్తె కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నందమూరి బాలకృష్ణ హిందూపురంలో రెండుసార్లు ఎంఎల్‌ఎగా గెలుపొందారు. మూడోసారి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. తన చిన్నల్లుడు భరత్ కోసం వైజాగ్‌లో ప్రచారం చేశారు. సినీనటుడు ఆలీ వైసిపి తరపున సామాజిక చైతన్యయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్నారు. కుప్పం పరిసర ప్రాంతాల్లో హీరో విశాల్ వైసిపి ప్రచారంలో పాల్గొన్నారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ పోసాని కృష్ణమురళి, రాజారవీంద్ర, భానుచందర్ తదితరులు వైసిపికి అనుకూలంగా మాట్లాడుతున్నారు. యాంకర్ శ్యామల కూడా పిఠాపురంలో వైసిపి అభ్యర్థి వంగా గీతకు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

పిఠాపురంలోనే ఎక్కువమంది ప్రచారం

పిఠాపురం నుంచి బరిలో దిగుతున్న పవన్ కల్యాణ్ కోసం వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్ ప్రచారంలో పాల్గొన్నారు. మెగా

ఫ్యామిలీలోనే 12 మంది వరకూ సినీ ఇండస్ట్రీలో ఉన్నారు. జబర్దస్త్ స్టార్స్ అందరూ పిఠాపురంలో దిగి అక్కడే ఉంటూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైపర్ ఆది, గెటప్ శ్రీను, సుడిగాలి సుధీర్, ఆటో రామ్ ప్రసాద్ లాంటి వారంతా ఇక్కడే ఉండి ప్రచారం చేస్తున్నారు. హీరో నిఖిల్ చీరాల టిడిపి అభ్యర్థి కొండయ్యకు మద్దతుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. చంద్రబాబు నాయుడు సోదరుడి కుమారుడు నారా రోహిత్ టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలోకి అడుగుపెట్టారు. 'మన కోసం మన నారా రోహిత్' అంటూ ఏపీలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. '30 ఇయర్స్ ఇండస్ట్రీ' ఫేం పథ్వీరాజ్ కూటమి తరపున ప్రచారంలో పాల్గొంటున్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు మద్దతుగా భాజపా నాయకురాలు, సీనియర్ నటి ఖుష్బు సుందర్ ప్రచారం చేశారు. ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌ను గెలిపించాలని బీజేపీ మద్దతుదారు, సినీ నటి నమిత ప్రచారం చేశారు.

రేపటితో ప్రచారం సమాప్తం

- నేడు విజయవాడలో ఇండియా ఫోరమ్ బహిరంగసభ
- ఐదు నియోజకవర్గాల్లో పర్యటించనున్న బాబు
- పిఠాపురంలో సిఎం జగన్ చివరి సభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మండుటెండల్లో రాష్ట్రాన్ని మరింత హీటెక్కించిన ప్రచార పర్వానికి రేపటితో తెరపడనుంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం 5 గంటలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రచార పర్వాన్ని ముగించాల్సి ఉంది. ఎన్నికల షెడ్యూల్ మార్చి 16వ తేదీన విడుదల కాగా, అంతకు ముందు నుండే రాష్ట్రంలో ప్రచారం పోటాపోటీగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఇంత సుదీర్ఘ కాలం గతంలో ఎప్పుడూ

ఎన్నికల ప్రచారం జరగలేదని పరిశీలకులు చెబుతున్నారు. మరి కొన్ని గంటల్లో ప్రచార పర్వం ముగియనుండటంలో పార్టీల నేతలు సుడిగాలి పర్యటనలు జరుపుతున్నారు. వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం మంగళగిరి, నగరి, కడప నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ప్రచారానికి చివరిరోజైన శనివారం ఉదయం చిలకలూరిపేట, మధ్యాహ్నం కైకలూరులో పర్యటించి చివరి ప్రచార సభను జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీచేస్తున్న పిఠాపురంలో నిర్వహించబోతున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం ఐదు నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించబోతున్నారు. ఉండి, ఏలూరు, గన్నవరం, మాచర్ల, ఒంగోలు నియోజకవర్గాల్లో ఈ సభలు నిర్వహించనున్నారు. ప్రచారాల చివరి రోజు మరో మూడు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా విస్తృతంగా పర్యటించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇండియా ఫోరమ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు శుక్రవారం సాయంత్రం విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్‌లో జరగనున్న భారీ బహిరంగసభలో పాల్గొననున్నారు.

హోరాహోరీ పశ్చిమ బరి

- వైసిపి, టిడిపి కూటమి, ఇండియా బ్లాక్ ముమ్మర ప్రచారం
- నరసాపురంలో బిజెపి గెలుపు అంత ఈజీ కాదు
- బెట్టింగ్‌లో జోరు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆర్థికంగానూ, ఆయా సామాజిక తరగతుల పరంగానూ బలవంతులు కావడంతో తాజా ఎన్నికలు రసవత్తరంగా మారాయి. గెలుపు కోసం టిడిపి కూటమి, వైసిపి నువ్వానేనా అన్నట్లు పోటీ పడుతుండగా ఇండియా బ్లాక్ అభ్యర్థులు బలమైన పోటీ ఇస్తున్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలున్నాయి. నరసాపురం ఎంపి స్థానానికి బిజెపి తరపున బి శ్రీనివాసవర్మ, వైసిపి నుంచి గూడూరి ఉమాబాల, కాంగ్రెస్ నుంచి కెబిఆర్ నాయుడు బరిలో ఉన్నారు. ఎంపీ స్థానానికి పోరు హోరాహోరీగా సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి వైసిపి శెట్టిబలిజ సామాజిక తరగతికి చెందిన గూడూరి ఉమాబాలకు టిక్కెట్ ఇచ్చింది. బిజెపి గతంలో మాదిరిగానే క్షత్రియ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థిని బరిలో దింపింది. కాంగ్రెస్ నుంచి కాపు సామాజిక తరగతికి చెందిన అభ్యర్థి బరిలో ఉన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులకు ధీటుగా టిడిపి కూటమి

గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ లోక్‌సభకు వచ్చేసరికి పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అసెంబ్లీకి నచ్చిన పార్టీకి ఓటేసుకుని ఎంపీ ఓటు మాత్రం వైసిపి అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేయాలని శెట్టిబలిజ సామాజిక తరగతికి చెందిన కొందరు ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో ఈ తరగతి ఓట్లు అత్యధికంగా ఉండడంతో బిజెపి ఓటమి ఖాయమనే అభిప్రాయం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి కెబిఆర్ నాయుడు పెద్దఎత్తున ఓట్లు దక్కించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అసెంబ్లీ స్థానాల్లోనూ నువ్వా..నేనా

ఆచంటలో పితాని సత్యనారాయణ టిడిపి నుంచి, చెరుకువాడ రంగనాథరాజు వైసిపి నుంచి, నెక్కంటి వెంకటసత్యనారాయణ కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రధాన పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రభావితం చేసే పరిస్థితి కనిపిస్తోంది. పాలకొల్లులో టిడిపి అభ్యర్థి నిమ్మల రామానాయుడు మళ్లీ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నాలు నెరవేరకుండా వైసిపి అభ్యర్థి గుడాల గోపీ, కాంగ్రెస్ అభ్యర్థి కె అర్జునరావు తమదైన శైలిలో పట్టు బిగిస్తున్నారు. నరసాపురంలో జనసేన అభ్యర్థిగా బి నాయకర్, వైసిపి నుంచి ఎం ప్రసాదరాజు, కాంగ్రెస్ నుంచి కె బుజ్జి పోటీలో ఉన్నారు. రెండోసారి ఎంఎల్‌ఎగా గెలవాలని వైసిపి అభ్యర్థి ప్రయత్నిస్తున్నారు. భీమవరంలో జనసేన నుంచి పులపర్తి ఆంజనేయులు, వైసిపి నుంచి గ్రంధి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి ఎ.సీతారాం పోటీపడుతున్నారు. వరుసగా రెండోసారి విజయం సాధించాలని వైసిపి అభ్యర్థి ముందుకు సాగుతుండగా, ఈ సారి గెలిచేందుకు జనసేన వ్యూహాలు పన్నుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి సైతం పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉండిలో టిడిపి నుంచి కె రఘురామకృష్ణంరాజు, వైసిపి నుంచి పివిఎల్ నరసింహరాజు, కాంగ్రెస్ నుంచి వి గోపాలకృష్ణంరాజు, టిడిపి రెబల్ అభ్యర్థి వి శివరామరాజు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇక్కడ పోటీ రసవత్తరంగా ఉంది. అందరూ బలమైన అభ్యర్థులు కావడంతో గెలుపుపై ఉత్కంఠ నెలకొంది. తణుకులో వైసిపి నుంచి మంత్రి కె నాగేశ్వరరావు, టిడిపి నుంచి ఎ రాధాకృష్ణ, కాంగ్రెస్ నుంచి కె రామారావు పోటీలో ఉన్నారు. వరుసగా రెండోసారి గెలవాలని వైసిపి అభ్యర్థి వ్యూహాలు రచిస్తుండగా, గత ఎన్నికల్లో ఓటమికి బదులు తీర్చుకోవాలని టిడిపి అభ్యర్థి ముమ్మర కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. తాడేపల్లిగూడెంలో జనసేన నుంచి బొలిశెట్టి శ్రీనివాస్, వైసిపి నుంచి మంత్రి కొట్టు సత్యనారాయణ, కాంగ్రెస్ నుంచి మార్నీడు శేఖర్ పోటీలో ఉన్నారు. రెండోసారి గెలుపుకోసం వైసిపి, గత ఎన్నికల్లో ఓటమి చెందిన జనసేన ఈసారి గెలుపు సాధించాలని ఆరాటపడుతోంది. ప్రతి నియోజకవర్గంలోనూ గెలుపోటములపై పెద్దఎత్తున బెట్టింగ్‌లు సాగుతున్న పరిస్థితి ఉంది.

- నగరిలో 'సొంతింటి' పోరు

పూజలో రోజా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా జనసేన, టిడిపి, బిజెపి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్, ఇండియా వేదిక అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. వారి మ్యానిఫెస్టోలు, అభ్యర్థుల ప్రచార పాటలతో హోరెత్తిస్తున్నారు. అయితే నగరి నియోజకవర్గంలో మంత్రి ఆర్‌కె రోజా మూడు రోజులుగా ప్రచారాన్ని ఆపేశారు. ఇంట్లోనే హోమం, యాగాలు చేస్తూ ఇంటికే పరిమితం అవుతున్నారు. నగరి, విజయపురం తప్ప మిగిలిన మండలాలైన నిండ్ర, వడమాలపేటల్లో ప్రచారానికి వెళ్లడం మానేశారు. సొంత పార్టీలోనే 'నిప్పుల కుంపటి' రగిలింది. రోజా అభ్యర్థిత్వాన్ని తిరస్కరిస్తూ ఇటీవల శ్రీశైలం బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్‌పిటిసి మురళీనాథరెడ్డి, మునస్వామి, నాదముని, అమ్ములు పార్టీకి గుడ్‌బై చెప్పి, తాజాగా మంగళవారం రాత్రి తిరుపతికి విచ్చేసిన చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రెండు మండలాల్లో ప్రధాన నాయకత్వమంతా ప్రతిపక్షంలో చేరిపోవడంతో 'దేవుడే' దిక్కు అన్నట్లుగా రోజా పూజల్లో మునిగిపోయారు.

సొంత పార్టీలోనే వ్యతిరేకత

నగరిలో తొలి నుంచి మంత్రి ఆర్‌కె రోజాను సొంత పార్టీలోనే వ్యతిరేకత వెంటాడుతూ ఉంది. టిడిపి నుంచి వలసొచ్చిన వారిని అందలమెక్కిస్తూ హరికి మున్సిపల్ ఛైర్మన్ పదవి కట్టబెట్టడంతో విబేధాలు ప్రారంభమయ్యాయి. 'స్థానిక' ఎన్నికల్లోనూ ఎంపిటిసిలు, సర్పంచులుగా వలసొచ్చినవారికే ప్రాధాన్యత ఇచ్చారు. కాంట్రాక్టు పనులూ వారికే. దీంతో ఎప్పట్నుంచో పార్టీని నమ్ముకున్న సీనియర్లు ఆమెపై గుర్రుమన్నారు. పదేపదే చెప్పి చూశారు. ఆర్‌కె రోజా వీరి మాటలను లెక్క చేయకపోవడంతో గత రెండేళ్లుగా ఒక గ్రూప్‌గా ఏర్పడి బహిరంగంగానే ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ, రోజాకు వ్యతిరేకంగా మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డితో జతకట్టారు. రోజాకు తెలియకనే ఆమెకు వ్యతిరేకంగా కీలకంగా వ్యవహరిస్తున్న నిండ్ర మండలానికి చెందిన రెడ్డివారి చక్రపాణిరెడ్డికి శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌ను మంత్రి పెద్దిరెడ్డి ఇచ్చారని అప్పట్లో చర్చ నడిచింది. తన నియోజకవర్గంలో తనకు తెలియకుండానే పదవులు కట్టబెట్టడంతో రోజా సైతం ప్రతిష్టాత్మకంగా ఈ విషయాన్ని అప్పట్లో తీసుకున్నారు. తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న వారి పేర్లను ప్రభుత్వ శాఖల్లో ఇచ్చి తనకు తెలియకుండా వారికి ఏ పనీ చేయరాదని హుకుం జారీ చేశారు. ఈ విధంగా గత రెండేళ్లుగా రగులుతూ వచ్చిన రచ్చల వ్యవహారం సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందు మరింత ముదిరింది. జగన్‌కు తాము వ్యతిరేకం కాదని, రోజాకు సీటిస్తే మాత్రం గెలిపించేది లేదని స్పష్టం చేస్తూ ప్రెస్‌మీట్లు పెట్టారు. అమరావతికి వెళ్లి స్వయంగా జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. అయినా తమను కాదని రోజాకు జగన్ సీటివ్వడంతో మనస్తాపం చెంది తాజాగా తిరుపతిలో ప్రెస్‌మీట్ పెట్టారు. గత ఎన్నికల్లో నగరిలో కీలకంగా పనిచేసిన ప్రథమ శ్రేణి నాయకత్వమంతా తిరుగుబావుటా ఎగురవేశారు. తాజాగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న ఐదు మండలాల్లో నిండ్ర, పుత్తూరు, విజయపురం మండలాల్లోని ప్రధాన నాయకత్వమంతా ఆమెకు వ్యతిరేకంగా ఉండడంతో త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆమెకు సంకట పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో శుక్రవారం పుత్తూరులో జరగనున్న సిఎం జగన్ ఎన్నికల ప్రచారం ప్రాధాన్యత సంతరించుకుంది.

తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి.

రూ.8.44 కోట్ల నగదు స్వాధీనం

- భారీగా మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది గురువారం పలుచోట్ల తనిఖీలు చేపట్టి భారీగా నగదు, మద్యం బాటిళ్లు, ఇతర వస్తువులను పట్టుకున్నారు. సరైన పత్రాలు చూపకపోవడంతో వాటిని సీజ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని గరికపాడు చెక్‌పోస్టు వద్ద రూ.8.40 కోట్లను ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది పట్టుకున్నారు. హైదరాబాద్ నుండి గుంటూరుకు లారీలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. నగదుతోపాటు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.2,96,500, పశ్చిమ నియోజకవర్గంలో రూ.42,500, మంగళగిరిలో రూ.87,500 నగదును సీజ్ చేశారు. తాడికొండలో రూ.35 వేల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకూ మొత్తం రూ.3,64,11,311ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు.

భారీగా మద్యం స్వాధీనం

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో భారీగా నిల్వ ఉంచిన 10 వేల మద్యం సీసాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.13 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. మద్యం నిల్వలపై విచారణ చేపట్టామని, బాధ్యుల వివరాలు త్వరలో

ఎన్‌టిఆర్ జిల్లా గరికపాడు చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన నగదు

వెల్లడిస్తామని తెలిపారు. అదే పట్టణంలో బుధవారం రాత్రి ఆటోలో తరలిస్తున్న సుమారు 40 కేసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆటోతో సహా డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీటి విలువ రూ.5 లక్షలకుపైగా ఉంటుందని తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో 1812 మద్యం బాటిళ్లను పోలీసులు పట్టుకున్నారు. ఓటర్లకు పంచడానికి మద్యం బాటిళ్లను ఆటోలో తీసుకెళ్తుండగా పోలీసులు తనిఖీలు చేపట్టి ఆటోతోపాటు, 1515 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. సత్తెనపల్లి విక్టరీ బార్ నుండి ద్విచక్ర వాహనాలపై మూడు గోతాల్లో 297 మద్యం బాటిళ్లను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

సంపాదకీయం

ప్లాస్టిక్ కాలుష్యం

వాతావరణానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని ఇంతా అంతా కాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్ చేస్తోంది. అదే సమయంలో మానవాళి నిత్య జీవితంలో అంతగా ముడిపడిపోయింది కూడా! ప్లాస్టిక్ లేని జీవితాన్ని ఊహించడం అసాధ్యంగా మారింది. అంతేకాదు, దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే స్థాయికి ప్లాస్టిక్ చేరింది. ప్లాస్టిక్ పరిశ్రమల మీద ఆధారపడి పొట్ట పోసుకుంటున్న వారి సంఖ్య ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పెట్రోలియం ఉప ఉత్పత్తియైన దీని నుండి కార్పొరేట్లు పోగుచేసుకునే లాభాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గత వారం ప్లాస్టిక్ వినియోగంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు విఫలమ వ్వడానికి ఇవన్నీ కారణాలే! 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజుల పాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. చివరిరోజు సమావేశాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించినా ఫలితం శూన్యం. ప్లాస్టిక్ మానవాళికి ప్రమాదకరంగా మారిందని, భూ తాపం పెరగడానికి ప్లాస్టిక్ కూడా కారణ మవుతోందనే అంశాలపై అత్యధిక దేశాలు ఏకాభిప్రాయానికి రావడమే ఈ సమావేశంలో లభించిన కొంత ఊరట! దీనినే చర్చల్లో స్వల్ప పురోగతిగా ఐక్యరాజ్యసమితి చెబుతోంది. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, దాని వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిలిపివేయడానికి కాల వ్యవధిని నిర్ణయించడం లక్ష్యాలుగా 2022లో ఈ చర్చల ప్రక్రియ ప్రారంభమైంది. ఆ పరంపరలో నాల్గవ విడత చర్చలు ఒట్టావాలో జరిగాయి. ఈ ఏడాది చివరికల్లా ఈ మేరకు ఒక ఒప్పందానికి ప్రపంచ దేశాలు రావాల్సి ఉంది.

ధనిక దేశాలు, పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలు వాతావరణ చర్చల తరహాలోనే ప్లాస్టిక్ చర్చల్లోనూ పురోగతికి మోకాలడ్డుతున్నాయి. పూర్తిస్థాయిలో వినియోగాన్ని నిలిపివేసే సంగతి అటుంచితే, ఉత్పత్తులపై స్వల్ప స్థాయిలో పరిమితులు విధించాలన్న ప్రతిపాదనలను సైతం ఆ దేశాలు తిరస్కరించాయి. ఈ తరహా చర్చల్లో చక్రం తిప్పే కార్పొరేట్ సంస్థలదీ ఇదే వైఖరి! దీంతో ఎన్ని రోజులు కొనసాగినా చర్చల్లో పురోగతి లేని స్థితి నెలకొంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటి నిర్వహణ, పారదర్శకత, ట్రాకింగ్, పర్యవేక్షణ, లేబిలింగ్, నాన్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, పాలిమర్లు, వాటి ఉత్పత్తుల వ్యాపారం, ప్రమాదకరం కాని రీతిలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సముద్ర పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావం తదితర అంశాలను చర్చించడానికి కూడా ధనిక, పెట్రోలియం ఉత్పత్తి దేశాలు ఒట్టావా సదస్సులో సిద్ధపడలేదని సమాచారం. దీంతో నూరుశాతం విఫల సదస్సు అన్న ముద్ర నుండి బయట పడటానికి హడావిడిగా ఇరాక్ చేసిన ఒక ప్రతిపాదనను సభ్యదేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదన ప్రకారం సమావేశం ఒక నిపుణుల కమిటీని నియమిస్తుంది. ఆ నిపుణుల కమిటీ ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఆందోళన కలిగించే రసాయనాలను గుర్తించడంతో పాటు, పునర్వినియోగానికి వీలయ్యే ఉత్పత్తుల ప్రమాణాలను నిర్ధారిస్తూ నివేదికను తయారు చేస్తుందని పేర్కొన్నారు. బ్రెజిల్ కూడా ఇదే విధమైన కమిటీని ప్రతిపాదించింది. ఈ తరహా కమిటీలు కంటితుడుపు చర్యలు తప్ప మరొకటి కాదు. ఈ సమావేశంలో భారతదేశం ప్రాథమిక ప్లాస్టిక్ పాలిమర్లు, వర్జిన్ ప్లాస్టిక్‌లపై విధించే నిషేధం, నియంత్రణలను వ్యతిరేకిస్తామని ప్రకటించింది. రసాయనాలకు సంబంధించిన నిబంధనలు శాస్త్రబద్ధంగా, పారదర్శకంగా ఉండాలని వాదించింది.

మన దేశంలో 2019 నాటి గణాంకాల ప్రకారం 40 లక్షల మందికి ప్లాస్టిక్ పరిశ్రమ ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోంది. 2023 సంవత్సరాంతానికి ఈ సంఖ్య రెట్టింపై ఉంటుందని అంచనా! పరోక్షంగా కోట్లాదిమంది ఆధారపడి ఉన్నారు. వీరందరికి ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. స్థిరమైన, సమర్థవంతమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేయడం, సరైన రీసైక్లింగ్ విధానాలను అమలు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటం తక్షణం ప్రభుత్వాలు చేయాల్సిన కర్తవ్యాలు. ఈ పనులు చేస్తూనే ప్లాస్టిక్ భూతాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అవసరమైన పరిశోధనలు సాగించాలి.

మహనీయుల మాట

ప్రజలు వాస్తవమైన ఆనందం ఏమిటో గ్రహించిన రోజున, ఆ ఆనందాన్ని పొందడం సాధ్యమేనని తెలుసుకున్న రోజున మతం అదృశ్యమౌతుంది. అయితే పాలకవర్గాలు తమ ప్రయోజనాల రీత్యా, ప్రజలు ఆ విషయం తెలుసుకోకుండా అడ్డుపడుతుంటారు. తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి మతాన్ని ఉపయోగించుకుంటుంటారు.

- ఆగస్ట్ బెబెల్,
జర్మన్ సోషలిస్ట్ రాజకీయవేత్త, రచయిత, వక్త.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణకే మన ఓటు

విశ్లేషణ

> **నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ సారి 400 స్థానాలు గెలుపొందాలని, రాజ్యాంగాన్ని మార్చాలని, 2029 నాటికి జమిలి ఎన్నికలు ప్రవేశపెట్టాలని, లౌకికవాదం తొలగించాలని ఉవ్విళ్లూరుతున్నది. రిజర్వేషన్లు కూడా తొలగించే ప్రమాదముందని సామాజికవేత్తలు భావిస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛకు పూర్తిగా భంగం కలిగే ప్రమాదం ఉన్నది. దీనికి భిన్నంగా 'ఇండియా' వేదికకు చెందిన పార్టీలు స్పష్టమైన ఎజెండాతో, విధానాలతో పోటీ చేస్తున్నాయి. దేశంలో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను, లౌకికవాదాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవటానికి, 'ఇండియా' వేదిక పార్టీలను గెలిపించుకోవటానికి ...సాధారణ ప్రజలతో పాటు, మేధావులు, ప్రజా సంఘాలు, దళిత-బహుజన సంఘాలు, మైనారిటీల సంఘాలు, మహిళా సంఘాలు, పౌరసమాజం పెద్ద ఎత్తున స్పందించి కృషి చేయవలసి ఉన్నది.**



భారత ప్రజాస్వామ్యంలో 18వ సాధారణ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నది. నాల్గవ దశ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో వివిధ ప్రాంతాలలో మే 13న జరుగుతున్నాయి. ఈ ఎన్నికలు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా అనుసరించిన విధానాలు, ముఖ్యంగా ఇప్పుడు అనుసరిస్తున్న విధానాల పట్ల అనేక మంది మేధావులు, రాజ్యాంగ నిపుణులు, విద్యావేత్తలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల, రాజ్యాంగ మౌలిక స్వరూప లక్ష్యాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి గౌరవం లేదు. దశాబ్ద కాలంలో ఆర్థిక, సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, క్రోనీ కాపిటలిజం అవధులు దాటి పెరిగాయి. మతతత్వ ధోరణులతో ప్రజలలో చీలిక తెస్తూ భావోద్వేగాలు రెచ్చగొట్టడం పరిపాటిగా మారింది. రాష్ట్రాల హక్కులు హరిస్తూ భారత సమాఖ్యను 'ఏక కేంద్ర' విధానంగా మార్చటానికి ప్రయత్నిస్తున్నారు. పార్లమెంటరీ ప్రజా స్వామ్యంలో ఉండే భిన్నత్వాన్ని, బహుళత్వాన్ని అణచి వేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. స్వతంత్రంగా ఉండవలసిన న్యాయవ్యవస్థ అనేక వత్తిళ్లను ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలలో రాజ్యాంగ హక్కుల, సంస్థల, వ్యవస్థల పరిరక్షణే ధ్యేయంగా ఓటు వేయవలసి ఉంటుంది.

ఆర్థిక, సామాజిక అసమానతలు

భారత రాజ్యాంగం ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక న్యాయం జరగాలని చెప్పింది. కాని గత దశాబ్ద కాలంలో ఆర్థిక, సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయి. మోడీ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, జన్‌ధన్ యోజన, ఆత్మనిర్భర్ భారత్, విశ్వగురు, అమృత్‌కాల్, సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, బేటీ పఢావో - బేటీ బచావో, సబ్‌కా ప్రయాస్-సబ్‌కా విశ్వాస్, హర్ ఘర్ తిరంగా ... వంటి అనేక ఆకర్షణీయ పదాలతో డొల్ల నినాదాలు ప్రవేశపెట్టింది. ఇప్పుడు నరేంద్రమోడీ "వికసిత్ భారత్" గురించి మాట్లాడుతున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ప్రచారం చేస్తున్నారు. కాని వాస్తవంలో భారతదేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య గత దశాబ్ద కాలంలో పెరిగింది. 2021 లోనే 7.5 కోట్ల మంది అదనంగా పేదల జాబితాలో చేరారు. మనవాభివృద్ధి నివేదిక ప్రకారం ప్రపంచంలో 191 దేశలలో భారత్ 132వ స్థానంలో ఉన్నది. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121వ స్థానంలో ఉన్నది. 2022 నాటికి నిరుద్యోగం రేటు 8.3 శాతం పెరిగిందని సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ తెలియజేసింది. మోడీ 2014లో అధికారంలోకి రాగానే జాతీయ ప్రణాళికా సంఘాన్ని రద్దు చేశారు. దాని స్థానంలో ఏర్పడిన 'నీతి ఆయోగ్' సంస్థ దేశానికి ఉపయోగపడే ఏ ఒక్క కార్యక్రమాన్ని చేపట్టలేదు.

కె.యస్.లక్ష్మణరావు

ప్రముఖ అర్థ శాస్త్రవేత్త థామస్ పికెట్టీ "కాపిటల్ అండ్ ఇడియాలజీ" అనే గ్రంథం, దానికి కొనసాగింపుగా "కాపిటల్ ఇన్ ది ట్వింటీ ఫస్ట్ సెంచరీ" అనే గ్రంథం రాశారు. ఈ గ్రంథంలో ఇరవయ్యవ శతాబ్ద ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఆదాయం, సంపద పంపిణీ, పన్నులు మొదలగు వాటి గురించి అనేక వివరాలు ఉన్నాయి. భారతదేశంలో కూడా పెరిగిన అసమానతల గురించి వివరించాడు. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం భారతదేశంలో బిలియనీర్లు 2020లో 102 మంది ఉంటే, 2021లో 142 మందికి పెరిగారు. ఈ నివేదిక ప్రకారం భారతదేశంలో 100 మంది ధనవంతుల దగ్గర పోగుపడిన సంపద రికార్డు స్థాయిలో 775 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. జాతీయ సంపదలో 2022లో మన జనాభాలో దిగువన ఉన్న 50 శాతం వాటా కేవలం 6 శాతం అయితే, అగ్ర భాగాన ఉన్న 10 శాతం వద్ద 45 శాతం సంపద కేంద్రీకరించబడింది.

క్రోనీ కాపిటలిజం విధానాల ఫలితంగా గౌతమ్ అదానీ ఆస్తులు 2014లో రూ.50 వేల కోట్లు ఉంటే, 2022 డిసెంబర్ నాటికి రూ.11 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్నులు 27.7 శాతం నుండి 22.6 శాతానికి తగ్గాయి. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి పేదల నిజ ఆదాయాలు క్షీణించాయి. విశాఖ ఉక్కు కర్మాగారం వంటి పెద్ద ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరం చటానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది.

'ఫెడరలిజం'పై దాడి

మోడీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక భావన అయిన ఫెడరలిజంపై దాడికి పూనుకున్నది. రాష్ట్రాల హక్కులను హరించింది. జిఎస్‌టి ద్వారా రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీసింది. 2029 నాటికి 'జమిలి ఎన్నికలు' ప్రవేశ పెట్టటానికి ప్రణాళిక రూపొందించింది. గవర్నర్ల ద్వారా కేరళ, తమిళనాడు, బెంగాల్ మొదలగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. హిందీ భాష ఆధిపత్యాన్ని ఇతర భాషలపై, ప్రాంతాలపై రుద్దటానికి ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా రాష్ట్రాలతో సంప్రదించకుండానే కేంద్రం చట్టాలు చేస్తున్నది. పార్లమెంట్ మూడు వ్యవసాయ చట్టాలను రూపొందించడం దీనికి పెద్ద ఉదాహరణ. రైతాంగ ఉద్యమం ద్వారానే ఈ చట్టాలను ఉపసంహరించుకోవడం రైతాంగ ఉద్యమం సాధించిన గొప్ప విజయం. జాతీయ విద్యావిధానం-2020 రాష్ట్రాలతో సంప్రదించకుండానే కేంద్రం ప్రకటించడం, ఏకపక్ష ధోరణికి నిదర్శనం.

ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

భారత సమాఖ్యలో భాగమైన ఆంధ్రప్రదేశ్‌కు, 2014లో రాష్ట్ర విభజన సమయంలో చట్టం ద్వారా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్ర మోసం చేసింది. మే మొదటి వారంలో రాజమండ్రి, అనకాపల్లి, విజయవాడలలో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొన్న ప్రధాన మంత్రి ప్రత్యేక హోదా గురించి, విభజన హామీల గురించి ప్రస్తావన చేయలేదు. పారిశ్రామికాభివృద్ధికి దోహదపడే ప్రత్యేక హోదా దశాబ్దకాలంగా ఇవ్వలేదు (ఇటీవల ఒక ప్రముఖ తెలుగు దిన పత్రిక సంపాదకులు ప్రధానమంత్రిని ఒకటిన్నర పేజీ ఇంటర్వ్యూ చేశారు. దీనిలో ప్రత్యేక హోదాపై ఒక ప్రశ్న లేకపోవటం ఏమనుకోవాలో?). విభజన హామీలలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, కడపలో ఉక్కు కర్మాగారం, విశాఖలో రైల్వేజోన్, దుగరాజపట్నంలో భారీ ఓడరేవు, పోలవరం నిర్మాణం-నిర్వాసితులు మొదలైనవేవీ అమలు చేయలేదు. ఆంధ్రప్రదేశ్‌కు దశాబ్ద కాలంలో మోడీ ప్రభుత్వం పూర్తి అన్యాయం చేసింది.

మతతత్వం

రాజ్యాంగ నిర్మాతలు ప్రజలకు మత స్వేచ్ఛను కల్పించారు. లౌకిక రాజ్యంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు 1994లో ఎస్‌ఆర్ బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో లౌకిక విధానం భారత రాజ్యాంగ ముఖ్య లక్షణంగా ప్రకటించింది. మతపరమైన 'భిన్నత్వం' గల భారతదేశంలో మత ఐక్యత ద్వారానే పురోగతి ఉంటుంది. గత దశాబ్ద కాలంలో ప్రజల మధ్య మతపరమైన చీలికలు తేవటానికి ముఖ్యంగా హిందూ-ముస్లిం బేధాలు తీసుకు రావటానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత పది రోజులుగా ప్రధాన మంత్రి అనేక బహిరంగ సభలలో చేసిన విద్వేషపూరిత ప్రసంగాలే దీనికి పెద్ద ఉదాహరణ. ఎన్నికల నోటిఫికేషన్ రావటానికి ముందు మార్చి 11న 'పౌరసత్వ సవరణ చట్టం' అమలు చేయటానికి నోటిఫికేషన్ జారీ చేయటం మతతత్వాన్ని రెచ్చగొట్టటానికే. గో రక్షక దళాల పేరుతో దాడులు, ముస్లిం అభ్యర్థులను నిలబెట్టకపోవటం, ముస్లింలకు కొన్ని రాష్ట్రాలలోగల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించటం, ముస్లిం జనాభా గురించి చేసే ప్రకటనలు, హిజాబ్ వివాదాన్ని రెచ్చగొట్టటం మొదలగు విషయాలన్నీ మతతత్వాన్ని రెచ్చగొట్టటంలో భాగమే. లౌకిక రాజ్యంగా ఉండజాలని రాజ్యం ప్రజాస్వామ్య రాజ్యంగా ఉండదని చరిత్ర చెబుతున్న సత్యం.

ప్రజాస్వామ్యానికి సవాళ్లు

రాజ్యాంగ మౌలిక లక్షణమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి సవాళ్లు ఏర్పడ్డాయి. భారతదేశ భిన్నత్వం దృష్ట్యా 'బహు పార్టీ విధానం' ఏర్పడింది. జాతీయ, ప్రాంతీయ గుర్తింపు పొందిన పార్టీలు పని చేస్తూ ఉంటాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం తమకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను, పార్టీలను ఇబ్బంది పెడుతున్నాయి. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి రూ. వేల కోట్లు పొంది దేశంలో ధనిక పార్టీగా మారింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కంటాక్స్, ఎన్‌ఐఎ మొదలగు వాటి ద్వారా దాడులు చేయిస్తూ ఇతర పార్టీల నాయకులను తమ దారిలోకి తెచ్చుకోవటం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎన్నికల సమయంలో జైలులో ఉండటం బిజెపి పగ సాధింపు ధోరణులకు పరాకాష్టగా చెప్పవచ్చు. అనేక రాష్ట్రాలలో పార్టీలను చీల్చివేసి, ఒక వర్గంతో జతకట్టి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నది. మణిపూర్ వంటి రాష్ట్రంలో సంవత్సర కాలం నుండి మెయితీ-కుకీల మధ్య ఘర్షణ జరగటానికి ప్రధాన కారణం కేంద్రమే. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అన్ని శక్తులపై ఉన్నది.

18వ సాధారణ ఎన్నికలు-బాధ్యత

పై పరిస్థితులు ఉన్న నేపథ్యంలో 18వ సాధారణ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ సారి 400 స్థానాలు గెలుపొందాలని, రాజ్యాంగాన్ని మార్చాలని, 2029 నాటికి జమిలి ఎన్నికలు ప్రవేశపెట్టాలని, లౌకికవాదం తొలగించాలని ఉవ్విళ్లూరుతున్నది. రిజర్వేషన్లు కూడా తొలగించే ప్రమాదముందని సామాజికవేత్తలు భావిస్తున్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు పూర్తిగా భంగం కలిగే ప్రమాదం ఉన్నది. దీనికి భిన్నంగా 'ఇండియా' వేదికకు చెందిన పార్టీలు స్పష్టమైన ఎజెండాతో, విధానాలతో పోటీ చేస్తున్నాయి. దేశంలో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను, లౌకికవాదాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవటానికి, 'ఇండియా' వేదిక పార్టీలను గెలిపించుకోవటానికి సాధారణ ప్రజలతో పాటు, మేధావులు, ప్రజా సంఘాలు, దళిత-బహుజన సంఘాలు, మైనారిటీల సంఘాలు, మహిళా సంఘాలు, పౌరసమాజం పెద్ద ఎత్తున స్పందించి కృషి చేయవలసి ఉన్నది.

/ వ్యాసకర్త శాసనసభ్యులు, సెల్ : 8309965083 /

ఇజ్రాయిల్, అమెరికా రెండూ దోషులే !

వ్యాఖ్య

అవతలి వైపు ఈజిప్టు, ఇవతలి వైపు పాలస్తీనా సరిహద్దులో రఫా వద్ద ఉన్న నడవాను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయిల్ మిలిటరీ పాలస్తీనా వైపు ప్రాంతాన్ని ఒక అమెరికా కిరాయి సాయుధ సంస్థకు అప్పగించింది. వారికి అవసరమైనపుడు సాయం చేసేందుకు ఇజ్రాయిల్-అమెరికా-ఈజిప్టు మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ చర్య తమ భూభాగాన్ని దురాక్రమణ చేయటమేనని, అందువలన దురాక్రమణదారులను ఎదుర్కొనేందుకు సాయుధ దాడులతో సహా తమకు అన్ని హక్కులూ ఉన్నాయని పాలస్తీనా విముక్తి కోసం పోరాడుతున్న పలు సంస్థలు బుధవారం నాడు స్పష్టం చేశాయి. మూడు దేశాల ఒప్పందం ఏ విధంగా చూసినా అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాల ఉల్లంఘన తప్ప మరొకటి కాదు. ఒక వైపు కాల్పుల విరమణ గురించి కైరోలో చర్చలకు సిద్ధమంటూనే గాజా పౌరులపై మారణకాండను మరింత తీవ్రం గావించేందుకు, ఆకలి, రోగాలతో మాడ్చి చంపేందుకు పూనుకున్న ఇజ్రాయిల్‌కు అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు పూర్తి మద్దతు ఇస్తున్నాయి. మధ్యవర్తిగా ఉన్న ఈజిప్టు కూడా పరోక్షంగా వంత పాడుతున్నది. ఇదంతా కొరకరాని కొయ్యగా ఉన్న హమాస్‌ను లొంగదీసుకొనేందుకు తప్ప మరొకటి కాదు.

గాజా సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ ప్రాంతంపై హమాస్ జరిపిన దాడిని సాకుగా చేసుకొని గతేడాది అక్టోబరు ఏడు నుంచి సాగిస్తున్న మారణకాండ నివారణలో ఐరాస ఘోరంగా విఫలమైంది. అమెరికా ఒత్తిడి కారణంగా ప్రపంచ న్యాయస్థానం కూడా చేతులెత్తేసింది. దక్షిణాఫ్రికా, నికరాగువా దాఖలు చేసిన కేసుల విచారణను సాగదీస్తున్నది. ఈ పూర్వరంగంలో తమనెవరూ అడ్డుకోలేరన్న తెగింపుతో దారుణాలను కొనసాగించేందుకు పూనుకున్నారు. ఇది ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారితీస్తుందో అనూహ్యం. అనేక దేశాల మీద దురాక్రమణ, దాడులకు పూనుకున్నపుడు అమెరికన్ సైనికులు మరణిస్తే తలెత్తుతున్న స్వజన ఆగ్రహాన్ని తట్టుకోలేని అమెరికా పాలకులు ప్రపంచమంతటా అమెరికా మాజీ సైనికులు, ఇతరులతో కూడిన కిరాయి మూకలను రంగంలోకి దించుతున్నది. తమ చేతులకు మట్టి అంటకుండా అలాంటి కిరాయి సంస్థనే రఫా క్రాస్‌లో కూడా నియమించి ఇజ్రాయిల్, అమెరికా ఇప్పుడు అదే చేస్తున్నాయి. రఫా క్రాస్‌ను ఆక్రమించుకొనేందుకు, నగరంపై దాడి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేసుకుంటూనే కైరో చర్చలను సాగదీశాయని స్పష్టమైంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలకు అంగీకరించదనే అమెరికా అంచనాలను వమ్ముచేస్తూ హమాస్ అంగీకారం తెలిపింది. దాంతో ప్లేటు మార్చి దానిలో ఉన్న అంశాలు తామనుకున్నట్లుగా లేవని ఇజ్రాయిల్ పరోక్షంగా తిరస్కరించింది. కాల్పుల విరమణకు హమాసే ఆటంకంగా ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ముందుగానే ఆరోపించాడు. ఇజ్రాయిల్ దాడుల ప్రారంభం నుంచి నెపాన్ని హమాస్ మీద నెట్టేందుకే చూస్తున్నది. ఇజ్రాయిల్‌ను దోషిగా చూపుతూ ఐరాసలో ప్రవేశ పెడుతున్న తీర్మానాలన్నింటినీ అమెరికా వ్యతిరేకిస్తున్నది, భద్రతా మండలిలో వీటో చేస్తున్నది.



> **మానవత్వం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి సుద్దులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలకు గాజాలో అల్లాడుతున్న జనం కనిపించటం లేదు. ఇజ్రాయిల్‌కు బాంబులు, ఇతర మారణాయుధాలను పంపటం తక్షణావసరంగా చెబుతున్నాయి. తమ చర్యలను సమర్థించు కొనేందుకు ఆడుతున్న నాటకాలెన్నో. రఫాపై దాడులకు తాము వ్యతిరేకమంటూ అమెరికా ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. తమ మాట వినలేదు గనుక పంపదలచిన బాంబుల అందచేత నిలిపివేసినట్లు మరో డ్రామాకు తెరతీసింది. ఇదంతా ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకే అన్నది స్పష్టం.**

మరోవైపు మానవత్వం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి సుద్దులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలకు గాజాలో అల్లాడుతున్న జనం కనిపించటం లేదు. ఇజ్రాయిల్‌కు బాంబులు, ఇతర మారణాయుధాలను పంపటం తక్షణావసరంగా చెబుతున్నాయి. తమ చర్యలను సమర్థించుకొనేందుకు ఆడుతున్న నాటకాలెన్నో. రఫాపై దాడులకు తాము వ్యతిరేకమంటూ అమెరికా ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. తమ మాట వినలేదు గనుక పంపదలచిన బాంబుల అందచేత నిలిపివేసినట్లు మరో డ్రామాకు తెరతీసింది. ఇదంతా ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకే అన్నది స్పష్టం. వాటిని దొడ్డిదారిన పంపదని కూడా చెప్పలేము. ఆ బాంబులు ఎంత పెద్దవంటే ఒక్కొక్కటి 900 కిలోలున్నవి 1,800లు...225 కిలోల బరువున్నవి 1,700లు పంపాలని నిర్ణయించింది. వాటిని ప్రయోగించిన చోట భవనాలు నేలమట్టం అవుతాయి. జనాల ప్రాణాలు గాలిలో కలసిపోతాయి. ఇప్పటికే అమెరికా నుంచి వచ్చిన బాంబులు యూదు దురహంకారుల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. గాజాను సర్వనాశనం చేశాయి. నిజానికి కొత్త వాటి అవసరం లేదు. రఫా నగరం, పరిసరాలపై దాడి జరిగితే అక్కడున్న ఆరులక్షల మంది పిల్లలతో సహా పన్నెండు లక్షల మంది నిస్సహాయ పౌరుల భవిష్యత్‌కు ముప్పు అని ఐరాస ప్రధాన కార్యదర్శితో సహా ఎందరు చెప్పినా వినకుండా ముందుకుపోతున్న దుష్ట శక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదులను శాంతిశక్తులే అడ్డుకోగలవు. ఇప్పటికే అమెరికాలో విద్యార్థులు ఆ ప్రక్రియలో ముందున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచమంతా కదలాలి, మారణకాండను ఆపేందుకు పూనుకోవాలి.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

గల్పిక

తప్పేం కాదు!

'ఈ' పార్టీ అధినేత డబ్బారావు నాలుక కొరుక్కున్నాడు. ఎన్నికల ప్రచారం కీలక ఘట్టంలో ఇలాంటి తప్పు చేస్తానని కలలో కూడా అనుకోలేదు. ఈ దెబ్బతో తన ఫేం, ఫాం, గెలుపు అవకాశాలు ఢాం అంటాయేమోనని ఒక్కటే గుబులైపోతోంది. ఎక్కడా 'ఆ' పార్టీ దిబ్బారావు కన్నా వెనుకబడకూడదని ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాడు. పైగా ఎన్నికలయ్యే దాకా నిజం చెప్పనని శకుని మీద ఒట్టేసుకున్నాడు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్న తను ఇలా పెద్ద తప్పు చేసినందుకు ఇంకా గాఢమైన భాషలో తిట్టుకున్నాడు. ప్రచారం నుండి వస్తూనే ఇంట్లో సోఫాలో కూలబడ్డాడు.

చేతులు నులుముకుంటూ వచ్చిన సెక్రెటరీ మౌనంగా నిలబడ్డాడు. డబ్బారావు గుర్రుగా చూశాడు 'ఇదంతా నీవల్లే' అన్న అర్థంతో. సెక్రెటరీ వెర్రిచూపులు చూశాడు 'నీ మూగ భాష నాకేం అర్థం కాలేదు' అన్నట్టుగా.

ఇంక లాభం లేదని నోరు తెరిచి "ఇదంతా నీవల్లే అయ్యింది. నువ్వు అన్నీ చూసుకోవాలి కదా"

"ఏమైంది సార్. మీటింగ్ బాగా జరిగింది. అందరికీ బిర్యానీ పొట్లాలు అందాయి. అందరూ హ్యాపీయే కదా"

"వాళ్ళు హ్యాపీ కావొచ్చు. మన జనాలే కాబట్టి. ఇపుడు సోషల్ మీడియా, రేపు ప్రింట్ మీడియా, ఎల్లుండి 'ఆ' పార్టీ మనల్ని చెడుగుడు ఆడదా? మనం జనం దృష్టిలో ఫూల్స్ అయి ఓడిపోమా?"

"అసలేమైంది సార్. నాకేమీ తెలియడం లేదు."

డబ్బారావు గందరగోళంలో పడ్డాడు. 'వార్నీ. వీడికింకా జరిగిన తప్పు కూడా తెలియలేదన్నమాట. వీడికి చెప్పి లాభం లేదు. నా బాధేదో నేనే పడడం బెస్ట్' అనుకున్నాడు.

వాట్సప్ తెరిచాడు. సకల బూతులు ప్రవహిస్తున్నాయి. కానీ తన 'తప్పు' గురించి ఏమీ లేదేంటీ. ఒక ట్రోల్‌కి కూడా కొరగాకుండా పోయానా అని కాసేపు మదనపడి జరిగింది మంచికేలే అని సమాధాన పడ్డాడు.యూ ట్యూబ్‌లోనూ అదే ధోరణి. జనరల్‌గా బూతులు తప్పితే ప్రత్యేకించి ప్రస్తావన లేదు. రాత్రంతా కునుకు లేకుండా కూర్చుని వాట్సాప్, ట్విట్టర్, యూట్యూబ్ మార్చి మార్చి చూశాడు.

మరునాడు పేపర్‌లోనూ అదే ధోరణి. చిన్న తప్పునైనా పట్టుకుని, దాన్ని పెంచి పెద్దది చేసి, పీకి పాకం పట్టే ఎగస్పార్టీ కూడా మౌనమే. డబ్బారావుకి భయం తగ్గిపోయి, క్యూరియాసిటి ఎక్కువైంది. ఈ నగరానికి ఏమైంది తరహాలో.

శ్రీమతి ఉదయాన్నే కాఫీ కప్పు చేతిలో పెట్టింది.

"చూశావోయ్. నిన్న అంత పెద్ద తప్పు చేశానా, ఎవడూ పట్టించుకోలేదు. అదే అర్థం కావడం లేదు. భయపడి చచ్చాననుకో"

"చూశాను. అంతా మామూలే కదా. మొదటి అరగంటా బూతులు, తర్వాత తిట్లు, శాపనార్థాలు చివర్లో మీ గొప్పలు."

"అయితే నువ్వు కూడా గమనించలేదన్న మాట. నేను పొరపాటున ఎగస్పార్టీ 'ఆ' పార్టీ మ్యానిఫెస్టో చదివేశాను. తర్వాత చూసుకున్నాను."

"అదెలా అఘోరించారు?"

"మనదీ, వారిదీ రెండూ పట్టుకున్నాను. వారిది పై పేజీ చిరిగి ఉండడం వల్ల మనదే అనుకున్నాను. చదివేశాను. అయినా ఎవడూ గుర్తుపట్టలేదేం?"

"ఏం తేడా ఏడ్చి చచ్చింది. రెండూ ఒకే కాపీలా ఉంటేను"

"పుసుక్కున అలా అనేశావేం? వాళ్ళు ఇస్తామన్న దానికి ఓ పదో, ముప్పయ్యో ఎక్కువేసి ఇస్తానని హామీలు రాశాను కదా!"

"ఆ సొదలన్నీ ఎవడు వింటాడు. ఏదో మర్యాదకి వింటున్నట్టు నటిస్తాడు కానీ" అంటూ తేల్చేసింది.

"అది కాదోయ్. వినేవాడు ఒక్కడైనా తేడా చూడకపోయి ఉంటాడా...?" డబ్బారావు మాట పూర్తి కాకుండానే ఆయన్ని గుంజి మామగారున్న గదికి తీసుకెళ్ళింది. 'ఇదిగోండి మీకు ఆన్సర్ ఇక్కడ దొరుకుతుంది' అన్నట్టు.

ఎప్పుడూ విచారంగా, డల్‌గా ఉండే ఆయన చేతిలో పుస్తకం చదువుతూ పగలబడి నవ్వుతున్నాడు. కోడల్ని చూసి 'మాంచి కామెడీ పుస్తకం ఇచ్చావమ్మా. భలేగుంది.' అన్నాడు. అది 'ఈ' పార్టీ మ్యానిఫెస్టో.

ఉపసంహారం: డబ్బారావు బహిరంగంగా చేసిన తప్పు అలా బయట పడకుండానే ఉండిపోయింది. ఎవ్వరికీ తెలియలేదు. చెప్పడం వల్ల భార్యకి తప్ప. పై పేజీ చింపింది తన కూతురు. కాగితప్పడవ చేసుకోడానికి.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, 9440836931

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : మెస్సర్స్ ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు** గారు ది. 28-12-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 1,47,85,858.85/- (అక్షరాలా ఒక కోటి నలభై ఏడు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 01-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 09-05-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి ది. 09-05-2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 70,04,567.85/- (అక్షరాలా డెబ్భై లక్షల నాలుగు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ప్రాథమిక హామీ : ఆస్తివివరం -1 : శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు, తండ్రి : వీరభద్రేశ్వరరావు గారి పేరిట కానూరు గ్రామ పంచాయితీ, పెనమలూరు మండలం వద్ద మొత్తం 1066.11 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన పొట్లూరి రెసిడెన్సీ 6 నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 34 చ॥గ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1054 చ॥అ॥తో ఫ్లాట్ నెం. 501కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.
ఆస్తి వివరం -2 : శ్రీమతి కంచర్ల లక్ష్మీ పద్మావతి, భర్త : కె. వెంకటేశ్వరరావు గారి పేరిట కానూరు, ఉమా శంకర్ నగర్ రోడ్డు, డి.నెం. 6-51/5,4 వద్ద శ్రీ నివాస్ రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 74.89 చ॥గ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1970 చ॥అ॥ కమర్షియల్ ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.
ఆస్తి వివరం -3 : శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు, శ్రీ కంచర్ల తారక వీరభద్రేశ్వర చౌదరి మరియు శ్రీ కంచర్ల మణిదీప్, రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ. హోల్డర్ శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు గార్ల పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు పంచాయితీ, పి.వి.పి. సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ దగ్గర, ప్లాట్ నెం. 11కి చెందిన 343.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి నందలిగల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** పి. విశ్వనాథం గారి ఆస్తి, **పడమర :** వి. సత్యకుమారి గారి ఆస్తి, **ఉత్తరం :** వి. రామమోహనరావు గారి ఆస్తి.

తేది : 09-05-2024 — సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002)

వీరికి,
1) శ్రీ రాళ్ల పవన్(ఋణగ్రహీత), తండ్రి: శ్రీ రాళ్ల వెంకట శ్రీనివాస్, హెచ్.నెం.8-153, అంగలకుదురు, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522211. **2) శ్రీ రాళ్ల శ్రీనివాసరావు (సహ-ఋణగ్రహీత)**, ఆర్.యోగేశ్వరరావు, హెచ్.నెం.8-153, అంగలకుదురు, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522211. 3)శ్రీ రాళ్ల సాంబశివరావు(గ్యారంటర్) తండ్రి: ఆర్.రామారావు ఎఫ్.నెం.214, అమృత విల్లే, రాజ్ భవన్ రాడ్, సోమాజిగూడ నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500028
1వ & 2వ వారు అయిన మీరు మా శాఖ నుండి **హౌసింగ్ లోన్**ను, దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు **రూ.19,48,923/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) లు బకాయి అయినారు మరియు **తేది. 02-05-2024** నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

స్థిరాస్థి వివరములు
1వ ఐటెం: గుంటూరు జిల్లా, తెనాలి జిల్లా రిజిస్ట్రార్, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, సంగం జాగర్లమూడి గ్రామపంచాయితీ ప్రాంతం, సంగం జాగర్లమూడి గ్రామం, డి.నెం.112/1 విస్తీర్ణంలో 30.25 చదరపు గజాల ఇంటి స్థలం మొత్తం విస్తీర్ణంలో నిర్దేశించబడలేదు మరియు పేర్కొనబడలేదు. 242 చ.గ.లు, తూర్పు: బండారు వెంకట రామయ్య ఆస్తికి సరిహద్దులు, **తూర్పు:** బండారు వెంకట రామయ్య ఆస్తి, **దక్షిణం:** పంచాయితీ బజార్డ్, **పడమర:** మిరియాల సాంబయ్య ఆస్తి, **ఉత్తరం:** బాలిశెట్టి శంకరరావు ఆస్తి. **2వ ఐటెం:** సాయి గణేష్ నివాస్ రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.302, 820 చ.అ. ర్‌సిసి రూఫ్ అపార్ట్‌మెంట్, 226 చ.అ. కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ 1వ అంశంలో అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవి, **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:**ఓపెన్ టూ స్కై, **పడమర:** ఆఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** సాధారణ కారిడార్‌తో లిఫ్ట్ మరియు మెట్లు.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా **ది.30-04-2024**న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు **ది. 02-05-2024** నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.

తేది : 09-05-2024 — సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

డిమాండ్ నోటీసు
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలీనా, ముంబయి-400098.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ, అధీకృత అధికారి దిగువ ఇచ్చిన వారికి సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టం యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పై దానిని అనుసరించి, మరొకసారి నోటీసు ఇవ్వడమేమనగా, ఇఎఆర్‌సి చెల్లించుటకు రుణగ్రహీతలకు, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోపు ఇక్కడ మొత్తాలు దిగువ పేర్కొనబడ్డాయి, సదరు డిమాండ్ నోటీసులో వివరణాత్మక తదుపరి వడ్డీతో కలిపి, చెల్లింపులు/లేదా తెలిసిన మేరకు తేది(ల) నుండి దిగువ పేర్కొన్న తేది వరకు, ఇతర పత్రాలు/వ్రాసిన వాటితో ఇతర ఒప్పందాలు చదువుతూ రుణం క్రింద చెల్లించబడతాయి, ఏవైనా, సదరు రుణగ్రహీత(లు) ద్వారా అమలుచేయబడతాయి. రుణం యొక్క బకాయి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీగా, పేర్కొన్న రుణగ్రహీత(లు) ద్వారా ఈ క్రింది ఆస్తి వరుసగా ఇఎఆర్‌సి కి తనఖా పెట్టబడింది.

క్ర. సం.	రుణగ్రహీత/లు /సహ-రుణగ్రహీత/ల పేరు/ రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
1.	1) భేతాళ కరుణాకర్ (రుణగ్రహీత) 2) బేతాళ మంగ (సహ-రుణగ్రహీత) LAN:- HM/0385/H/17/100029	27-04-2024 & Rs. 4,72,423.42	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
	ఆస్తి యొక్క వివరణ: రీ సర్వే నెం:163/5, డోర్‌నెం:3-42 దగ్గర, రజకుల వీధి దగ్గర, మల్లేశ్వరం గ్రామం &పంచాయితీ, బంటుముల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆంజనేయస్వామి దేవాలయం, పిన్ కోడ్-534237లోని 586.చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** కందుల రామారావు ఇల్లు, **పడమర:** 15'.0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** గొర్ల చింతయ్య ఖాళీ స్థలం, **దక్షిణం:** 20'.0" వెడల్పు రోడ్డు.		
3.	1) గొరిపర్తి కోటేశ్వరరావు (రుణగ్రహీత) 2) గొరిపర్తి వేంకట సుజాత (సహ-రుణగ్రహీత) LAN:- HM/0053/H/18/100030	27-04-2024 & Rs. 8,89,249.93	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
	ఆస్తి యొక్క వివరణ:ఆర్.ఎస్.నెం.184/3ఏ2, 184/1డి, డోర్‌నెం.1-31, హైస్కూల్ దగ్గర, రామనపూడి గ్రామం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్రలోని హైస్కూల్ దగ్గర, పిన్ కోడ్-521322లోని 2880చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 15అ.లఉమ్మడి దారి, **పడమర:** కె. అబ్రహాం స్థలం, **ఉత్తరం:** జి.సుబ్రమణ్యం ఇల్లు, **దక్షిణం:** ఎం.గంగయ్య ఇల్లు.		
5.	1) జగ్గరాపు సీతారాం బాబు (రుణగ్రహీత) 2) జగ్గరాపు పద్మావతి (సహ-రుణగ్రహీత) 3) జగ్గారపు సుబ్బారావు (సహ-రుణగ్రహీత) LAN:- HM/0219/H/18/100032	27-04-2024 & Rs. 19,97,776.25	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
	ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు సిటి, నేతాజీ నగర్, గుజ్జనగుండ్ల ఏరియా, కోరెటిపాడు గ్రామం, డోర్ నెం.260/ఏలోని ఆర్‌సిసి బిల్డింగ్ యొక సైట్ 72 1/2చ.గ.లు (440చ.అ.లు,) డోర్ నెం.1-33-81, అసెస్‌మెంట్ నెం.900/853 లోని తాకట్టుగల ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** తోట సుబ్బులు ఆస్తి-331/2.0", **దక్షిణం:** మునిసిపల్ రోడ్-19%2.0", **పడమర:** మున్సిపల్ రోడ్-33-1/2.0", మరియు **ఉత్తరం:** శ్రీను ఆస్తి-19-1/2".0".		
10.	1) వావిలాల ఏడుకొండలు (రుణగ్రహీత) 2) వావిలాల బుల్లెమ్మ (సహ-రుణగ్రహీత) 3) సుధాకర్ వావిలాల (సహ-రుణగ్రహీత) LAN:- HM/0219/H/17/100444	27-04-2024 & Rs. 6,93,313.62	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
	ఆస్తి యొక్క వివరణ: డోర్ నెం.209/ఏ/సి1, పాత డోర్ నెం.7-6-858, కొత్త మున్సిపల్ డోర్ నెం.36-28-1570, 1వ లైన్, సంజీవయ్య నగర్, సుందర రామయ్య నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, నాగేంద్రస్వామి దేవాలయం, పిన్ కోడ్-522001లోని 382.5చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 5'8" ఉమ్మడి రోడ్డు, **పడమర:** వావిలాల కొండ గురవయ్య ఇల్లు, **ఉత్తరం:** జాలి చినకోటయ్య ఇల్లు, **దక్షిణం:** వావిలాల ఆంజనేయులు ఇల్లు.		

ఒకవేళ సదరు రుణగ్రహీతలలు పైన చెప్పిన ఇఎఆర్‌సికి చెల్లింపులు చేయుటలో విఫలం చెందినయెడల, చట్టం యొక్క సెక్షన్ 13(4) &వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డు ఆస్తులకు ఎదురుగా ఖర్చులు & పరిణామాలకు లోబడి పేర్కొన్న సదరు రుణగ్రహీత పూర్తి రిస్క్‌పై ఇఎఆర్‌సి చర్య తీసుకుంటుంది. ఎఇఆర్‌సి వారి ముందుస్తు వ్రాతపూర్వకమైన అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో సదరు ఆస్తుల బదిలీచేయుట నుండి చట్టం క్రింద రుణగ్రహతలు నిషేధించబడినారు. ఎవరైనా వ్యక్తి ఉల్లంఘించిన లేదా ప్రేరేపించిన చట్టం లేదా అందులో పొందుపరిచిన నియమాల యొక్క నిబంధనలు ఉల్లంఘించిన, చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడును.

తేదీ: 10-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ముంబయి — ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

అమెరికా విద్యార్థుల నిరసనలు చెబుతున్నదేమిటి?

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని, దానికి అమెరికా అందిస్తున్న ఆర్థిక, సైనిక అండదండలను వ్యతిరేకిస్తూ అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసనలు తెలియజేయడానికి కారణాలేమిటి? వుంటాయని అక్కడి అధికార యంత్రాంగం ఇప్పుడు సమాధానాల కోసం అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో వర్సిటీల్లో విద్యార్థుల నిరసనకారులకు ఆజ్యం పోస్తున్న అంశాలేమిటి? అసలు అమెరికా ఉద్యమ వారసత్వంలో అవి ఎలా భాగమవుతున్నాయనే విషయాన్ని పిట్స్‌బర్గ్‌లోని కార్నెగీ మెల్లన్ విశ్వవిద్యాలయంలోని 'ఆంగ్లం, మాధ్యమాల అధ్యయనం' విభాగ ప్రొఫెసర్ కాథీ న్యూమాన్ విశ్లేషించారు. టైమ్స్ ప్రతినిధి రుద్రనీల్ ఘోష్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పంచుకున్న అంశాలు సంక్షిప్తంగా..

అమెరికా విశ్వవిద్యాలయాల్లో పాలస్తీనాకు అనుకూలంగా ఆకస్మిక నిరసనల విస్ఫోటనం తెలియజేస్తున్నదేమిటి ?

ఇది ఆకస్మాత్తుగా జరిగిందని చెప్పలేం. గతేడాది అక్టోబర్ 7న జరిగిన దాడికి ప్రతిగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను వ్యతిరేకిస్తూ విద్యార్థులు తమ గళం వినిపిస్తునే వున్నారు. అక్టోబర్ 7న జరిగిన దాడికి ఇజ్రాయెల్ ప్రతిస్పందనపై వారి విమర్శలు, వ్యాఖ్యలతో అక్టోబరు 8నుండి స్వరం వినిపిస్తునే వస్తున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్క్ పోలీసులను పిలిచిన తర్వాత అక్కడి విద్యార్థులపై జరిగిన దాడులతో నిరసన శిబిరాల ఏర్పాటు వ్యూహం దేశవ్యాప్తంగా విస్తరించిందని నేను భావిస్తున్నాను. గాజాలో ఇజ్రాయెల్ సైనిక వ్యూహాన్ని విమర్శించడం, అలాగే ఈ తరహాలో నిరసనలు చేస్తున్న ఇతర విద్యార్థులకు సంఘీభావాన్ని ప్రదర్శించడం ప్రధానంగా కనిపిస్తోంది.

బయటి ఆందోళనకారులు వర్సిటీల్లో విద్యార్థులను ప్రేరేపిస్తున్నారనే కథనాలను ఎలా చూడాలి?

ఇక్కడ లేవదీస్తున్న అనేక ప్రశ్నల్లో ఇదొకటి. అసలు యూనివర్సిటీ కమ్యూనిటీ అంటే ఏమిటి? ఆ కమ్యూనిటీలో ఎవరుంటారు? వర్సిటీల్లో నిరసనలను నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. నిరసనల్లో పాల్గొనే విద్యార్థులపై విదేశీ ప్రభావాలున్నాయని నేను భావించడం లేదు. విద్యార్థులు తమ కళాశాలల్లో తత్వశాస్త్ర తరగతులు, పొలిటికల్ సైన్స్ తరగతులు, యుద్ధం మరియు హింస వంటి అంశాలపై తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాల సారాంశాన్నే విద్యార్థులు నిరసనగా మలిచినట్లు నాకు అనిపిస్తోంది. వాస్తవానికి విశ్వవిద్యాలయాల యాజమాన్యాలే విద్యార్థులను బయటకు నెట్టేస్తుండటం ఇక్కడి వైచిత్రి. విద్యార్థులను బహిష్కరించడం, రిజిస్ట్రేషన్ నుంచి పేర్లు తొలగించడం, క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా గ్రేడ్లు తగ్గించడం చేస్తున్నారు. కాబట్టి ఎవరు విశ్వవిద్యాలయానికి చెందుతారు? అనే ప్రశ్నను విద్యార్థుల నిరసనలు లేవనెత్తుతున్నాయి. సంవత్సరానికి 70,000 డాలర్లు చెల్లించే ఒక యువకుడు ఆ విశ్వవిద్యాలయ కమ్యూనిటీకి చెందుతాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

కొంతమంది నిరసనకారులు యూదులకు వ్యతిరేకంగా మాట్లాడారనే వ్యాఖ్యానాన్ని కలిగి ఉన్నారనే వాదనల గురించి చెబుతారా?

ఎవరైనా యూదు వ్యతిరేక చర్యలు తీసుకున్నారని నేను అనుకోవడం లేదు. నేను మూడు ఆరోపణలు విన్నాను. యూదులను, ఇజ్రాయిల్ విద్యార్థులను వ్యతిరేకించే విద్వేష ప్రసంగాలు, వేధింపులు ఈ నిరసనలు, ఆందోళనల్లో వున్నాయనేది అందులో మొదటి ఆరోపణ. యూదు నిరసనకారులను, ముస్లింలు, అరబ్బులు వంటి వారిని నిరసనకారుల శిబిరాల్లో ప్రసంగాలు, వేధింపులు ప్రతీకారం నిరసనల్లో వున్నాయనేది రెండో ఆరోపణ. సాయుధ పోలీసుల హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తూ, విద్యార్థులు చదువుకునేందుకు ఏమాత్రమూ భద్రత లేని వాతావరణాన్ని సష్టించారన్నది మూడో ఆరోపణ. ఈ ఆరోపణలన్నింటికీ మద్దతునిచ్చేలా పోలీ సు చర్యలు, నినాదాలు, కొంతమంది వ్యవహార శైలి, సంకేతాలను నేను ప్రత్యక్షంగా చూశాను. కానీ ఇక్కడ చాలామంది నిరసనకారులు లక్ష్యం యూదు వ్యతిరేకత లేదా ఇజ్రాయెల్ నిర్మూలన అని అనుకోవడం లేదు.

ఈ నిరసనలు అమెరికా విద్యారంగంలో పాతుకు పోయిన వామపక్ష ప్రేరణలచే నడపబడుతున్నాయనే భావించవచ్చునా?

ఈ భావనకు ఎప్పుడో చాలా కాలం క్రితమే కాలం చెల్లిపోయింది. విద్యార్థులు ఏం డిమాండ్ చేస్తున్నారు, వారు చదువుకునే విద్యా సంస్థల్లోనే ఈ డిమాండ్లు వారెందుకు చేస్తున్నారనేది సరైన ప్రశ్న. వియత్నాంలో ఉన్నట్లుగా సైనిక ముసాయిదా లేదు. కానీ ఇప్పుడు అక్కడ ఏమి ఉందో నేను మీకు చెప్తాను: కుంగదీస్తున్న విద్యార్థి రుణం వుంది. ఇజ్రాయెల్‌కు 26 బిలియన్ డాలర్లు పంపుతూ అమెరికన్ కాంగ్రెస్ ఇటీవలే ఒక బిల్లును ఆమోదించింది. ఆ మొత్తం డబ్బుతో విద్యార్థుల రుణంలో గణనీయమైన మొత్తాన్ని తుడిచిపెట్టవచ్చు. వియత్నాంలో లాగా విద్యార్థులు భౌతికంగా రూపొందించబడరు, కానీ వారి ఆర్థిక భవితవ్యాలు రూపొందించబడుతున్నాయి. ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా అపారమైన మొత్తంలో డబ్బును ఖర్చు చేస్తోంది. ఇజ్రాయెల్‌కు అమెరికా ఈ సహాయాన్ని అందించకపోతే, ఇజ్రాయెల్ ఇప్పుడు చేస్తున్న తరహాలో ఈ సైనిక కార్యకలాపాలను నిర్వహించలేదు. అక్టోబర్ 7 నుండి కూడా ఇజ్రాయెల్ చర్యలను, అలాగే వాటిని అమెరికా సమర్థించడాన్ని లేదా ప్రోత్సహించడాన్ని తీవ్రంగా విమర్శిస్తున్న ప్రాంతాల నుండే విద్యార్థుల డిమాండ్లు వస్తున్నాయి.

ఈ నిరసనలు అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేస్తాయని మీరు అనుకుంటున్నారా ?

అధ్యక్ష ఎన్నికలు : అమెరికా రాజకీయాల గురించి అస్సలు నాకు పట్టని విషయాల్లో ఒకటి, తదుపరి అధ్యక్షుడు ఎవరు కాబోతున్నారనేది. సాధారణంగా అధ్యక్ష ఎన్నికలకు దాదాపు రెండు సంవత్సరాల ముందు నుండే ఈ ఊహాగానాలు ప్రారంభమవుతాయి. ఇది అసలు భరించలేని విషయం. ఆపై ఈ ఆందోళనలకు సంబంధించిన చాలా కవరేజ్ 'ఈ నిరసనలు బైడెన్‌కు మంచివా లేదా చెడ్డవా' (ట్రంప్‌కు మంచివా లేదా చెడ్డవా' అని విశ్లేషించడానికి మొగ్గు చూపుతాయి. దీనివల్ల అసలైన అంశం ప్రాముఖ్యతను కోల్పోతుందని భావిస్తున్నాను. ఈ నిరసనలు చాలా స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి, అది ఇజ్రాయెల్ పట్ల అమెరికా అనుసరించే విధానం. ఇందులో యూనివర్సిటీ ఎండోమెంట్ సంస్థలు ఆయుధ కంపెనీలలో పెట్టుబడి పెట్టే విధానాన్ని కలిగి వుండడం వంటివి వున్నాయి. రక్షణ శాఖ నుండి మా విశ్వవిద్యాలయాలకు సాధారణమైన నిధులు వస్తాయి. కాబట్టి విశ్వవిద్యాలయాలు, అమెరికా సైనిక సాంకేతికత మరియు సైనిక విధానానికి మధ్య ప్రత్యక్ష సంబంధం వుంటుంది.

ఇక్కడ సోషల్ మీడియా, డీప్‌ఫేక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా?

అదేమీ నాకు పెద్ద ఆందోళన కాదు. అంతకన్నా మరింత ముఖ్యమైన వాటిపైనే నేను దృష్టి సారిస్తాను. ఉన్నత విద్య యొక్క ఊహించిన లక్ష్యం విద్యే కానీ ఇక్కడ నేను ఈ నిరసనలు, ఆందోళనలను చూసినప్పుడు, విద్యార్థులు బోధించడాన్ని, పరస్పరం సహకరించుకుంటూ సమావేశాలు నిర్వహించడాన్ని, కలిసి తినడాన్ని, ఒకరి సంస్కృతుల గురించి మరొకరు తెలుసుకోవడాన్ని చూస్తున్నాను. ఈ నిరసనలు ఉన్నత విద్యకు సంబంధించి అత్యుత్తమమైనదానికి ప్రతిబింబ మని నేను భావిస్తున్నాను. అందువలన, విశ్వవిద్యాలయం యొక్క ఆత్మ (తీరు, లక్ష్యం, ఆలోచనలు) గురించి నేను నిజంగా చింతిస్తున్నాను. నావరకు, ఈ విద్యార్థులే విశ్వవిద్యాలయం యొక్క ఆత్మను సూచిస్తారు. పెద్దలుగా, అధ్యాపకులుగా, నిర్వాహకులుగా, ఇప్పటి నుండి మేము మా విద్యార్థులు చెప్పేది వినాలి.

(ఫీచర్స్ అండ్ పాలిటిక్స్)

మోడీని ఓడిస్తేనే వికాసం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని మార్చేస్తామని, రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ బహిరంగంగానే ప్రకటించడం దారుణమన్నారు. దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలపైనా మోడీ పెత్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. మాట వినకపోతే నిధుల కోత విధించడంతో పాటు శాసనసభ తీర్మానాలను సైతం తుట్టు పొడుస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలపై ఇడి, సిబిఐ వంటి సంస్థలతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అక్రమార్కులు బిజెపిలో చేరిన అనంతరం కేసులను మాఫీ చేస్తున్నారని వివరించారు. ఇడి, సిబిఐలతో పాటు తాజాగా ఎలక్షన్ కమిషన్‌ను కూడా మోడీ సర్కారు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటోందన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో మతాన్ని రెచ్చగొట్టేలా మోడీ వ్యాఖ్యలు చేసినా ఆయనపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదని వివరించారు. ఈ నేపథ్యంలో మరోసారి ఎలక్షన్ కమిషన్‌కు తాము ఫిర్యాదు చేయనున్నట్టు ఏచూరి తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను, ఆదివాసీ చట్టాలను కాపాడుకోవాలంటే మోడీని ఓడించడం అనివార్యం, అవసరమని అన్నారు.

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కాంగ్రెస్ కుంట ఎమ్మెల్యే లక్మా మాట్లాడుతూ దేశాన్ని పాలించే అర్హత మోడీకి లేదని, ఆదివాసీ చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని తెలిపారు. అటువంటి మోడీ ప్రభుత్వానికి తొత్తు, పొత్తుగా ఉన్న చంద్రబాబు, జగన్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విలీన మండలాల్లో ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టుల సొంతమన్నారు. ప్రజల కోసం భీష్మారావు, చంద్రరావులాంటివారు ప్రాణాలకు సైతం తెగించి పోరాడారని గుర్తు చేశారు. సిపిఎం ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎర్రజెండా నీడలో టిడిపి, వైసిపి, బిజెపిలను తరిమికొట్టాలని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. మోడీ రెండు రోజుల పర్యటనలో ప్రజా సమస్యలపైనా, రాష్ట్రానికి కేటాయింపులపైనా ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. అమరావతిలో రాజధాని గురించిగానీ, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ గురించిగానీ కనీసం నోరు మెదపలేదని తెలిపారు. బాబు, జగన్‌లు పోలవరం నిర్వాసితుల గురించి కనీసం స్పందించిన దాఖలాలు లేవన్నారు. సభలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావుతో కలిసి అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి

అట్టుడుకుతున్న ఐరోపా

(మొదటి పేజీ తరువాయి)

నిరసన గుడారాలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేయడం, బ్యాటన్‌లతో బాదడం, బలవంతంగా ఈడ్చుకెళ్లడం వంటి దృశ్యాలతో కూడిన వీడియోలు బయటకు రావడంతో ప్రభుత్వంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. పారిస్‌లో మంగళవారం రాత్రి విద్యార్థుల నిరసన శిబిరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. అదే రోజు బెర్లిన్‌లోని ఫ్రీలె యూనివర్సిటీ నిరసన గుడారాల నుంచి విద్యార్థులను పోలీసులు బలవంతంగా బయటకు ఈడ్చేశారు. డజన్ల కొద్దీ టెంట్లను తొలగించారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై తప్పుడు అభియోగాలు మోపి కేంపస్ నుంచి బహిష్కరించడం వంటివి చేస్తున్నారు.

స్పెయిన్‌లోని బార్సిలోనా, బాస్క్యూ కౌంటీ యూనివర్సిటీల వెలుపల గుడారాలు వేసుకుని నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీలసులు దాడి చేసి టెంట్లను కూల్చేశారు. పెద్దయెత్తున అరెస్టులు చేశారు. దేశవ్యాపితంగా ఉన్న 77 ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలతో కూడిన నాన్ ప్రాఫిట్ అసోసియేషన్ గురువారం నాడు ఒక ప్రకటన చేస్తూ అంతర్జాతీయ శాంతి, మానవతా చట్టాలకు విరుద్ధంగా ఉండే అగ్రిమెంట్లను సమీక్షించి, రద్దు చేసే విషయం పరిశీలిస్తామని తెలిపింది. అనేక చోట్ల విద్యార్థులకు మద్దతుగా అధ్యాపక సిబ్బంది ముందుకొస్తున్నారు. నిరసనలను అణచివేసేందుకు జర్మన్ ప్రభుత్వం కొత్త నిబంధనలు రూపొందించింది. అమెరికాలో చాలా యూనివర్సిటీలు పోలీసులను రప్పించి మిలిటరీ తరహా ఎత్తుగడలతో అణచివేయాలని చూశాయి. అయితే, ఈ ఉద్యమం క్యాంపస్ ల నుంచి వీధుల దాకా విస్తరించింది. అమెరికా తరువాత బ్రిటన్‌లో ఈ నిరసనలు పెద్దయెత్తున ఎగసిపడుతున్నాయి. మాంఛెస్టర్, షెఫీల్డ్, లండన్ సహా పలు యూనివర్సిటీల వెలుపల వందలాది నిరసన గుడారాలు ఏర్పాటు చేసుకుని గత కొన్ని రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నా. కేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ తదితర యూనివర్సిటీలు విద్యార్థుల నిరసనలతో హోరెత్తుతున్నాయి. ప్రధాని సునాక్ ఈ నిరసనలపై చర్చించేందుకు ఈ వారంలో విసిల సమావేశం నిర్వహించనున్నారు. యూనివర్సిటీ విసిలు చాలా మంది విద్యార్థుల భావాలకు మద్దతుగా నిలవడంతో సునాక్ ఇరకాటంలో పడ్డారు. ఒక వైపు పొదుపు చర్యల పేరుతో దేశీయంగా ప్రజలపై భారాలు మోపుతూ, మరో వైపు ప్రజా నిధులను ఇజ్రాయిల్‌లో మారణకాండకు వెచ్చిస్తారా అంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా నిలయాలుగా ఉండాల్సిన యూనివర్సిటీలను యుద్ధాలకు నిధులు సమకూర్చేవిగా మారుస్తారా అంటూ వారు నినదిస్తున్నారు.

ఒక క్రాసింగ్‌ను తెరిచాం: ఇజ్రాయిల్

మానవతా సాయం అడ్డుకుంటున్నారు:ఐరాస

మూసివేసిన కెరెమ్ షలోమ్ క్రాసింగ్‌ను బుధవారం నుడి తిరిగి తెరిచి ఉంచామని ఇజ్రాయిల్ సైన్యం చెప్పింది. అయితే, అక్కడ అనేక ఆంక్షలు పెట్టి మానవతా సాయం ఏదీ గాజా లోపలికి రాకుండా చేస్తున్నారని ఐక్యరాజ్యసమితి శరణార్థి సంస్థ తెలిపింది. రఫాపై ఇజ్రాయిల్ దాడి చేస్తే అది మరో మానవ విపత్తుకు దారి తీస్తుందని ఐరాస హెచ్చరించింది. గాజాకు, ఈజిప్టుకు అనుసంధానంగా ఉన్న రెండు ప్రధాన సరిహద్దు మార్గాలను ఇజ్రాయిల్ మూసివేసి పూర్తి స్థాయి దాడికి సిద్ధమైంది. దీంతో ఆ ప్రాంతంలోని 13 లక్షల మంది పాలస్తీనీయులు ఎటూ పోలేని స్థితిలో ఉన్నారు. ఆహారం, మంచినీరు, మందులు అందక నానా అవస్థలు పడుతున్నారు. ఉత్తరగాజాలో మాదిరే రఫాలోను తీవ్ర క్షామం నెలకొనే ప్రమాదముంది.

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ (భారత ప్రభుత్వ సంస్థ) ఆఫ్ ఇండియా
బెంజ్‌సర్కిల్ బ్రాంచ్, సితార టవర్స్, ఎన్‌సిబియన్ కాలనీ, బెంజిసర్కిల్, విజయవాడ-520010,
సెల్ నెం.9326716091, Email:ubin0816904@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) ప్రకారం.
ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు. మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది. **"ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో "** మరియు **"అక్కడ అలానే "** అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది : 29.05.2024 — **ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది : 29.05.2024**

1 **ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి వై సత్యనారాయణ, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10, **(2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. **(3) శ్రీ యడ్ల శ్రీను,** తండ్రి సత్యనారాయణ, ఎఫ్ నెం. 301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **(4) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి,** భర్త యడ్ల శ్రీను, ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా కానూరు, విజయవాడ-7. **(5) శ్రీ యడ్ల వంశీ సాయి** (దరఖాస్తుదారు-విద్యా రుణం), తండ్రి యడ్ల శ్రీను, 57-12-6/1, ఎఫ్ నెం.236, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర 2వ అంతస్తు, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10. (6) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు- విద్యా రుణం), తండ్రి సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్ నెం.236, 2వ అంతస్తు ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.
స్థిరాస్తి వివరములు
షెడ్యూల్ ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్ఎస్‌నెం.18/5, ఆర్.ఎల్.పి నెం.96/2011 ఆర్ఎస్ నెం.18/5(పి), ప్లాట్ నెం.11 ,12 మొత్తం విస్తీర్ణం 476.66 చ॥గ॥. దీనికి హద్దులు : **తూర్పు:** యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78 చ॥అ॥, **దక్షిణం :** కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55 చ॥అ॥, **పడమర :** దేవరాజుగట్టు నాగ శివకుమార్ మరియు ఇతరుల ఆస్తి-78 చ॥అ॥, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.- 55 చ॥అ॥. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 38 చ॥అ॥లు యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా లేదా 31.77 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణం 476.66 చ॥గ॥లు లేదా 398.54 చ॥మీ॥ అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి.
షెడ్యూల్ బి : పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ మొత్తం విస్తీర్ణంలో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్మెంట్ నిర్మించబడింది. దీనిలో ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు. యడ్ల రామలింగేశ్వరికి చెందిన ఫ్లాట్, భర్త వై శ్రీను, Regd సేల్ డీడ్ నెం.7750/2012 తేది : 05.11.2012, ఎస్ఆర్ఓ పటమట, సరిహద్దులు : **తూర్పు:** ఓపెన్ టుస్కై, **దక్షిణం:** ఓపెన్ టుస్కై, **పడమర:** ఓపెన్ టుస్కై, **ఉత్తరం:** ఓపెన్ టుస్కై (రహదారి వైపు). పైన నాలుగు సరిహద్దుల మధ్య 746 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 157 చ॥అ॥ల సాధారణ ప్రాంతం మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.
రూ. 26,76,400.67 (ఇరవై ఆరు లక్షల డెబ్భై ఆరు వేల నాలుగు వందలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే) **ది. 02.03.2023** నాటికి
రిజర్వుధర:రూ. 22,50,000/- — **ఈఎమ్‌డి : 2,25,000/-**

2 **ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి. వెంకట దుర్గా సుబ్రహ్మణ్యం, హెచ్.నెం.బి-18, విజయనగర్ షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం, గడగ్ జిల్లా, కర్ణాటక. **(2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త పి.రాజేష్, హెచ్.నెం.బి-18, విజయనగర్ షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం, గడగ్ జిల్లా, కర్ణాటక. **(3) శ్రీ.పసుమర్తి రాజేష్,** తండ్రి.వెంకట దుర్గా సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.ఎస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, ఎస్‌బిఐ రోడ్, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా-521105. **(4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త పి రాజేష్, ఫ్లాట్ నెం.ఎస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, ఎస్‌బిఐ రోడ్, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా-521105.
స్థిరాస్తి వివరములు
షెడ్యూల్ ఎ : కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో 72 చదరపు గజాల అవిభక్త వాటా మొత్తం విస్తీర్ణంలో 639 చ॥గ॥ల ఆర్ ఎస్ నెం.185/1ఎ మరియు 186/1ఎ లో ఉంది. దీనికి సరిహద్దులు : **తూర్పు:** చిన్న సీతామహాలక్ష్మి స్థలం, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **పడమర :** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం :** కంటమనేని మాధవి లత స్థలం.
షెడ్యూల్ బి : 1149 చ॥అ॥ల విస్తీర్ణంతో "శ్రీ సాయి రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులో అసంపూర్తిగా ఉన్న ఫ్లాట్ నెం - ఎస్ 1. మరియు షెడ్యూల్ ఎ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ॥అ॥ల సాధారణ ప్రాంతం : దీనికి హద్దులు **తూర్పు:** ఓపెన్ టు స్కై , తదుపరి ఫ్లాట్ నెం ఎస్-2, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టు స్కై
రూ. 19,80,992.36 (రూ. పంతొమ్మిది లక్షల ఎనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) **ది. 31.03.2021** నాటికి
రిజర్వుధర:రూ. 15,84,000/- — **ఈఎమ్‌డి : 1,58,400/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and https://www.ibapi.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం.9326716091, బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0816904@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 06.05.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోళా క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరు.వి.కా.ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008. బ్రాంచ్ ఆఫీస్:- ఇంటి నం. 6-9-23, వార్డు 3, 9వ లేన్, 2వ అంతస్తు, అరండల్‌పేట్, గుంటూరు-522002. సంప్రదించండి: శ్రీ చైతన్య కుమార్ పగడాల, మొబైల్ నెం.9849884445

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా పేర్కొనబడను. సదరు సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే"** మరియు **"ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం.	ఖాతా నెంబరు మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాతారుల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ఆస్తి/ ఆస్తుల యొక్క వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం / ఈఎండి సమర్పించుటకు చివరి తేది / తనిఖీచేయు తేది
1	Loan Account No's: X0HEGUN00002234270 and HE02CRA00000008543 1) శ్రీ ఆదిత్య సాయి కుమార్ చెరువు, 2) పసుమర్తి ఫణి లక్ష్మి పద్మిణి, 3) చెరువు శ్రీ సూర్యకాంత్, అందరి నివాసం: డోర్ నెం.13-5-6, పాత ఆదాయపు పన్ను రోడ్డు, బాపట్ల-522101. 4) మెసర్స్ కుమార్ ఏజెన్సీస్, డోర్ నెం.4-3-21, జిబిసి రోడ్, బాపట్ల-522101.	18-10-2021 & 18-10-2021 నాటికి రూ. 1,57,34,709.60 మరియు రూ. 29,75,384/- పూర్తి మొత్తాలు రూ. 1,87,10,093.60	**ఆస్తి-1:** డోర్ నెం.13-5-6/1, పాత ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసు రోడ్, రైల్వే స్టేషన్ దగ్గర, బాపట్ల-522101 వద్దగల నిర్మితమైన ఏరియాతో 350.9 చ.గ.ల విస్తీర్ణపు స్థలం డోర్ నెం.573/4 కలిగిన ఇంటి ఆస్తి మొత్తం భాగం. బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బాపట్ల గ్రామం, నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ (ఆ.ఓ) వద్ద రిజిష్టర్డుగల సేల్ డీడ్ పత్రం నెం.4730/2016, తేది.17.06. 2016 ద్వారా వాటిని పొందినారు మరియు స్థలానికి **సరిహద్దులు: తూర్పు:** మున్సిపాలిటీ రోడ్, **దక్షిణం:** చెరువు శివరామ కృష్ణన్ ఆస్తి, **పడమర:** మువ్వ అంకమ్మ ఆస్తి, **ఉత్తరం:** మున్సిపాలిటీ రోడ్.	Rs.1,85,00,000/- Rs.18,50,000/- Rs.1,00,000/-	30-05-2024 at 11:00 am to 1:00 PM (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
			ఆస్తి-2: ప్లాట్ నెం.86, ఆర్యభట్ట నగర్, కెఆర్‌పి రోడ్, దేగలపాలెం గ్రామం, కుదిరి చెరువు, నరసింహునిగుంట గ్రామ పంచాయతీ, సూళ్లూరుపేట-524121 లోని నిర్మితమైన ఏరియా 166.66చ.గ.ల విస్తీర్ణపు స్థలంతో పి.ఆర్.నెం.2/2005, సర్వే నెం.120/3ఏ & 121/3బి, పట్టా నెం.148& 298 కలిగిన ఇంటి ఆస్తి మొత్తం భాగం. నరసింహునిగుంట గ్రామపంచాయతీ, సూళ్లూరుపేట సబ్-రిజిస్ట్రార్ (ఆర్.ఓ)వద్ద రిజిష్టరైన సేల్ డీడ్ నెం.2039/2016 తేదీ.13.07.2016 ద్వారా వాటిని పొందారు మరియుస్థలానికి **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.122లోఖాళీ స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.85లో ఖాళీ స్థలం, **పడమర:** 25అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:**ప్లాట్ నెం.87లో ఖాళీ స్థలం.	Rs.26,00,000/- Rs.2,60,000/- Rs.50,000/-	29-05-2024 (up to 5.30.P.M) / 27-05-2024 and 28-05-2024 (10.00 A.M to 1.00. P.M)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/ బిడ్డరుదారులు వెబ్‌సైట్: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction.notices ను సందర్శించాలి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **శ్రీ.ముహమ్మద్ రహీస్-8124000030, మెసర్స్ 4 క్లోజర్: సంప్రదించు వ్యక్తి: శ్రీ.జయ ప్రకాష్‌రెడ్డి, సెల్ నెం.8142000064, ఇ-మెయిల్:** info@bankauctions.in
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాల కోసం దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction.notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించుడును.

తేది: 10-05-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



గ్రహాల కథ!

బన్నీ పార్కులో ఒక్కడే ఆడుకుంటున్నాడు. 'హాయ్ బన్నీ!" అంటూ అక్కడకు గుండ్రంగా బంతిలా ఉండే ఆకారం వచ్చింది. 'ఎవరు నువ్వు? నువ్వు దగ్గరకు వస్తుంటే చాలా వేడిగా ఉంది' ఆశ్చర్యంగా అడిగాడు బన్నీ.

'నా పేరు బుధుడు. నేను సూర్యుడికి అతి దగ్గరలో ఉండే గ్రహాన్ని. నన్ను మెర్క్యూరీ అని కూడా అంటారు. నేను పగటి పూట చాలా వేడిగా ఉంటాను. రాత్రి పూట చాలా చల్లగా ఉంటాను' అంది.

'అవునా! అదేంటి మరో బంతి వస్తోంది. ఇంకా వేడిగా అనిపిస్తోంది' అన్నాడు బన్నీ.

'బన్నీ! నా పేరు శుక్రుడు. నేను సూర్యుడి నుంచి రెండవ గ్రహాన్ని. నేను చాలా వేడిగా ఉంటాను. నేను అన్ని గ్రహాల్లాగా సవ్యదిశలో కాకుండా వ్యతిరేక దిశలో తిరుగుతాను. నన్ను పగటి పూట చూడటం చాలా కష్టం, రాత్రి పూట చూడవచ్చు' అంది.

'ఓహ్! అలాగా... మరో బంతి వస్తోంది. కానీ హాయిగా ఉంది' అన్నాడు బన్నీ.

'ఎందుకంటే నేను భూమిని బన్నీ! సూర్యుడి నుంచి నేను మూడవ స్థానంలో ఉంటాను. నా ఉపరి భాగంలో డెబ్బయి శాతం నీరు ఉంటుంది. సమస్త జీవరాశులు నివసించే ఏకైక గ్రహాన్ని నేనే తెలుసా!' అని నవ్వుతూ అంది.

'అవును భూమీ! ఇప్పుడు నేనుంది భూమి మీదే! నీ వెనుకే మరో బంతి వస్తోంది' అన్నాడు బన్నీ.

'బన్నీ! నన్ను అంగారకుడు అంటారు. నేను సూర్యుడి నుండి నాలుగవ స్థానంలో ఉంటాను. నేను భూమిలో సగభాగం ఉంటాను. నా ఉపరితలంలో తుప్పు పట్టిన భాగం ఉంటుంది కాబట్టి, నన్ను రెడ్ ప్లానెట్ అని కూడా అంటారు' అంది. 'అవునా! అందుకేనా నీ మూతి ఎర్రగా ఉంది. నీ వెనుకే మరో పెద్ద బంతి వస్తోంది' అన్నాడు.

'అవును బన్నీ, నేను అన్ని గ్రహాల కన్నా పెద్దగా ఉంటాను. నా పేరు గురుడు. నాకు సరైన ఆకారం లేదు. నేను సుడులు తిరిగే మబ్బులతో కప్పబడి ఉంటాను' అంది. 'అవును నీ ఆకారం సరిగా లేదు. అదేంటి చుట్టూ రింగులు రింగులతో మరో బంతి వస్తోంది" అన్నాడు బన్నీ.

'బన్నీ! నేను గ్రహాల్లో రెండవ పెద్ద గ్రహాన్ని. నా పేరు శని. నా చుట్టూ దుమ్ము, మంచు భాగాలతో కూడిన అందమైన వలయాలు ఉంటాయి. అవే నువ్వంటున్న రింగులు' అంది. 'భలే ఉంది! అదేంటి మరో బంతి వంగిపోతూ వస్తోంది' అటే చూస్తూ అన్నాడు బన్నీ.

'నన్ను యురేనస్ అంటారు బన్నీ! నేను సూర్యుడి నుండి ఏడవ స్థానంలో ఉంటాను. నా మీద దళసరిగా ఉండే నీలి రంగు పొర కప్పబడి ఉండటం వల్ల ఇలా వంగిపోయి ఉంటాను. నేను కూడా శుక్రుడు లాగా వ్యతిరేక దిశలో తిరుగుతుంటాను' అంది.

'అవునా? అదిగో మరో బంతి వస్తోంది. అదేంటి నాకు చాలా చలిగా అనిపిస్తుంది' అన్నాడు బన్నీ . 'నేను సూర్యుడికి దూరంగా ఉండే చివరి, ఎనిమిదవ గ్రహాన్ని. నన్ను నెప్ట్యూన్ అంటారు. నేను చాలా చీకటిగా, చల్లగానూ ఉంటాను. అందుకే నీకు చలి వేస్తోంది' అంది.

'మీరంతా ఎవరు? నా దగ్గరకు ఎందుకు వచ్చారు?" అన్నాడు బన్నీ. 'మేము సౌర కుటుంబంలోని ఎనిమిది గ్రహాలము. మేమంతా సూర్యుడి చుట్టూ తిరుగుతుంటాము. నువ్వు నివసించే భూమి సూర్యుడి చుట్టూ ఒకసారి తిరిగితే మీకు ఒక సంవత్సర కాలం అవుతుంది' అందులో పెద్ద గ్రహమైన గురుడు చెప్పింది.

'బన్నీ!... బన్నీ... ఎవరితో మాట్లాడుతున్నావు?' నిద్రలేపింది అమ్మ. 'అమ్మా! నిన్న మా టీచర్ సౌర కుటుంబం గురించి చెప్పారు. అది ఆలోచిస్తూ పడుకున్నాను. నాకు కలలో అదే వచ్చింది' అన్నాడు బన్నీ. 'అయితే నీకు పాఠం బాగా వచ్చినట్లే! శభాష్ బన్నీ' చప్పట్లు కొట్టి అభినందించింది అమ్మ.

- కె.వి.సుమలత,
94926 56255.



బెహరా నైనిక,
1వ తరగతి,
నారాయణ టెక్నో స్కూలు,
శ్రీకాకుళం.

మురాల రిత్విక,
7వ తరగతి,
సెయింట్ జోసెఫ్
ఇంగ్లీష్ మీడియం స్కూలు, గుణదల.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లూ మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
- ఎడిటర్

జీవన సౌరభం

విమర్శిస్తున్నారని,
విఫలమయ్యామని
ప్రయత్నాలు ఆపేసి ఉంటే
ఇన్ని అద్భుతాలు
సాధించేవాళ్లం కాదు.

JEEVANA
జీవన the family

మార్పు కోసం మొదటి అడుగు!

అది పేరుకే కుటుంబం. అక్కడ ఎవరికి ఎవరూ రక్తసంబంధం కాదు. వారంతా తలోదిక్కు నుంచి వచ్చినవారు. ఒక్కొక్కరిది ఒక్కో కథ. ఇలాంటి వాతావరణంలో నివేద డాక్టరు చదవాలని కలలు కంటోంది. కానీ, ఆ ఇల్లు చదువుకోవడానికి అస్సలు వీలుపడదు. నివేద పుస్తకాలు తెరిచేసరికి ఆ ఇంట్లో అందరూ తలో పనికి బయటికి వెళ్లిపోతారు. కొంతమంది భిక్షాటనకు వెళితే, మరికొంతమంది ఇతర పనులకు వెళతారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలనే నివేద కష్టపడి చదువుకుంటోంది. తన చదువు, తనకు మాత్రమే కాదు, తనలాంటి వాళ్ల బాగు కోసం కూడా ఉపయోగపడాలనుకుంటోంది. నివేద మామూలు అమ్మాయి కాదు. సమాజంలో గౌరవప్రద స్థానం కోసం తపిస్తోన్న ట్రాన్స్‌ఉమెన్.

డాక్టరు కావాలని కలలు కంటున్న విద్యార్థుల్లో ఈ సంవత్సరం తమిళనాడులో 76 వేల పైచిలుకు విద్యార్థులు 12వ తరగతి పరీక్షలకు సిద్ధమై ఉత్తీర్ణత సాధించారు. అలా నీట్ ప్రవేశ పరీక్షకు అర్హత సాధించిన వారిలో నివేద ఒక్కత్తే ట్రాన్స్ విభాగానికి చెందిన అమ్మాయి. ఈ వారంలోనే పరీక్షా ఫలితాలు వచ్చాయి. తను ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించలేకపోయినా, ఎక్కడా నిరుత్సాహపడలేదు నివేద. పైగా తన విజయాన్ని ఆమె కమ్యూనిటీ ఓ వేడుకలా చేసింది.

'నేను 9వ తరగతి పూర్తిచేసేసరికి నా కుటుంబం నన్ను ఇంట్లోంచి గెంటేసింది. అమ్మానాన్న రోజు కూలీ చేసుకునేవారు. అలాంటి కుటుంబంలో నాలాంటి అమ్మాయిని అంగీకరించడం కత్తిమీదసామే. అందుకే బయటికి వచ్చేశాను. అప్పుడు నాకు 14 ఏళ్లు. చదువుకోవాలని ఉన్నా అర్థంతరంగా ఆపేయాల్సి వచ్చింది. ఎలాగోలా నా కమ్యూనిటీ వ్యక్తులను కలుసుకున్నాను. నన్ను చేరదీసిన అమ్మే అన్ని ఖర్చులు భరించి లింగ మార్పిడి శస్త్రచికిత్స చేయించింది. అంతా బానే ఉన్నా చదువుకోవాలనుకున్న నా ఆశ చావలేదు. ధైర్యం చేసి వారితో నా చదువు కోరిక చెప్పాను. చదివిస్తామని చెప్పారు. అయితే అదంత సులభం కాదని తర్వాత అర్థమైంది. అప్పటికే చదువు ఆపేసి చాలా సంవత్సరాలు అవుతోంది. ఈ పరిస్థితుల్లో నాలాంటి వాళ్లకు స్కూలు అడ్మిషను ఎవరు ఇస్తారు? అన్న సందేహం వచ్చింది. నన్ను చేరదీసిన అమ్మ శాంభవి ఎలాగోలా నాకు స్కూలు అడ్మిషను ఇప్పించారు' అని తన చదువు కష్టాలు గుర్తుకుతెచ్చుకుంది నివేద.

అడ్మిషను ఇవ్వడానికే సందేహపడిన ఆ స్కూల్లో ఆ తరువాత నివేదిత టీచర్లకు, పిల్లలకు తలలో నాలుకైంది. పలు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా గెలుచుకుంది. విద్యార్థి బృంద నాయకురాలిగా సమర్థవంతమైన బాధ్యతలతో నడుచుకుంది. ఆమె నిబద్ధత, పట్టుదలకి ముచ్చటపడిన స్కూలు యాజమాన్యం, తన ఆర్థిక పరిస్థితి తెలిసి, భోజనం, పుస్తకాలు, అదనపు తరగతులు వంటి సౌకర్యాలు అందించింది.

తాజాగా వచ్చిన ఫలితాలతో ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన నివేదిత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య కేటగిరీలో చదువుకోలని ఆశ పడుతోంది. ఈ అవకాశం తనలాంటి వారికి గొప్ప ఆసరాని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని బలంగా నమ్ముతోంది. ఆమె ఆశయం నెరవేరాలని మనమూ కోరుకుందాం.

ఇలా శుభ్రం చేయండి..

శరీరాన్ని, ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో.. వంటపాత్రలను కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. సాధారణంగా వంట పాత్రలకు నూనె జిడ్డు, మరకలు, మంట కారణంగా చేరిన మసి అంటుకుంటాయి. వంట చేయడం ఒక ఎత్తయితే.. పాత్రలను మురికి లేకుండా శుభ్రంగా కడగడం మరో ఎత్తు. ప్రస్తుత కాలంలో దాదాపు అందరి ఇళ్లలోనూ స్టీల్ పాత్రలలోనే వంటలు చేస్తున్నారు. వీటిని శుభ్రం చేయడం సులభమే. కానీ, రోటీ, దోశ, చపాతి చేసే ఐరన్ పాత్రల జిడ్డు వదిలించడం కష్టమైన పని. ఐరన్ పాత్రలో కూరలు వండటం వల్ల అవి త్వరగా నల్లగా మారుతాయి. నూనె పొరలు పేరుకుపోతాయి. నల్లగా మారిన ఐరన్ పాత్రలో వండిన ఆహారం కూడా నల్లగా కనిపిస్తుంది. ఇలాంటి పాత్రలను శుభ్రం చేయడం కూడా కష్టం. అయితే, చిన్న చిట్కాలతో వంటపాత్రలను తళతళలాడేలా చేసుకోవచ్చు.

బేకింగ్ సోడా, ఉప్పుతో : ఒక లీటరు నీటిలో నాలుగు చెంచాల బేకింగ్ సోడా, ఉప్పు వేసి మరిగించాలి. ఆ వేడి నీటిని నల్లగా మారిన ఐరన్ పాత్రలో పోసి అరగంట సేపు ఉంచాలి. తర్వాత స్క్రబ్బర్‌తో కడిగేస్తే సరిపోతుంది.

నిమ్మకాయతో : చాలా వస్తువులను శుభ్రం చేయడానికి నిమ్మకాయ బాగా ఉపయోగపడుతుంది. నల్లగా మారిన గిన్నెలో రెండు గ్లాసుల నీళ్ల, నాలుగు చెంచాల నిమ్మరసం, డిటర్జెంట్ పౌడర్, నూనె వేసి పది నిమిషాలు మరిగించాలి. ఆ నీరు పూర్తిగా చల్లారిన తర్వాత శుభ్రం చేసుకోవాలి.

వెనిగర్ : పాత్రలకు పట్టిన మరకలను తొలగించడంలో వెనిగర్ బాగా పనిచేస్తుంది. మరకలు పడిన గిన్నెలో నీరు, వైట్ వెనిగర్ సమాన పరిమాణంలో వేసి నానబెట్టాలి. నానబెట్టిన అనంతరం బ్రష్‌తో స్క్రబ్ చేసి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వెనిగర్‌లో ఉండే యాసిడ్ లక్షణాలు మరకలను వదిలించడానికి సహాయపడతాయి.

విజయ్ దేవరకొండ కొత్త ప్రాజెక్టు

హీరో విజయ్ దేవరకొండ మరో కొత్త సినిమాలో నటించబోతున్నారు. టాక్సీవాలా డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్‌తో మరోసారి కలిసి పని చేయనున్నారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ, రాహుల్, మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14ను ప్రకటించారు. గురువారం నాడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్ ప్రకటించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ కాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దానిపై ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్ అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.

'కన్నప్ప' షూట్‌లో ప్రభాస్

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్‌కుమార్ వంటి ప్రముఖ హీరోలు ఇప్పటికే 'కన్నప్ప' షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేశారు. తాజాగా ఇప్పుడు ప్రభాస్ ఈ సినిమా సెట్స్‌లోకి అడుగు పెట్టినట్లుగా విష్ణు ఓ పోస్ట్ చేశారు. ఈ చిత్రాన్ని మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రఖ్యాత హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ, యాక్షన్ డైరెక్టర్ కెచా ఖంపక్డీ టీం ఈ సినిమాకి పని చేస్తోంది.

సాయి పల్లవికి శుభాకాంక్షలు

హీరోయిన్ సాయిపల్లవి గురువారం నాడు తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రస్తుతం నాగచైతన్య సరసన 'తండేల్' సినిమాలో ఆమె నటిస్తున్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఈ సినిమా నిర్మాణమవుతోంది. మత్స్యకారుల బ్యాక్‌డ్రాప్ స్టోరీతో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో నాగచైతన్య మత్స్యకారుని పాత్రలో కనిపించనున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయిపల్లవి బర్త్ డే కావడంతో తండేల్ చిత్ర యూనిట్ స్పెషల్ వీడియోను షేర్ చేసింది. సాయి పల్లవి తెలుగు సినిమాలతో మెప్పించిన పాత్రలను వీడియోలో చూపించారు. ముఖ్యంగా తండేల్ మూవీ సెట్‌లో సాయిపల్లవి హావభావాలతో కూడిన స్పెషల్ వీడియో అద్భుతంగా రూపొందించారు.

'జెడ్'కి సీక్వెల్‌గా 'మాయావన్'

సందీప్ కిషన్, సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన 'జెడ్' సినిమాకి సీక్వెల్ తెరకెక్కుతోంది. ఈ సినిమాకు 'మాయావన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇది వైవిధ్యమైన కథతో రూపొందిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రమని, సందీప్‌కిషన్ పాత్ర సూపర్‌హీరో తరహాలో ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సినిమాలో సందీప్ కిషన్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు నీల్ నితిన్ ముఖేష్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై రాంబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

31న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ నటిస్తున్న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమా విడుదల మే 17 నుంచి 31కి వాయిదా పడింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. నేహ శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ఐదో టి20లోనూ గెలుపే..

- బంగ్లాదేశ్‌పై హర్మన్‌ప్రీత్ సేన క్లీన్‌స్వీప్

ఢాకా: బంగ్లాదేశ్‌తో జరిగిన ఐదో, చివరి టి20లోనూ భారత మహిళల జట్టు గెలిచి 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ మహిళలతో గురువారం జరిగిన ఐదో టి20లో టీమిండియా మహిళలజట్టు 21 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 156పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్ మహిళలు 20ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి 135పరుగులు చేసింది. టాస్ గెలిచిన హర్మన్‌ప్రీత్ తొలిగా బ్యాటింగ్‌కు మొగ్గు చూపింది. స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ(14) నిరాశపరిచినా.. స్మృతి మంధాన(33) బ్యాటింగ్‌లో రాణించింది. ఆ తర్వాత హేమలత(37), కెప్టెన్ హర్మన్‌ప్రీత్(30) బ్యాటింగ్‌లో మెరిసారు. దీంతో హర్మన్‌ప్రీత్ సేన నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 156పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లు నహిదా అక్తర్, రెబెయా ఖాతూన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో బంగ్లాదేశ్ మహిళలజట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 6వికెట్లు కోల్పోయి 135పరుగులే చేయగల్గింది. రితూ మోని(37), షోఫియా ఖాతున్(28) బ్యాటింగ్‌లో రాణించగా.. రాధా యాదవ్‌కు మూడు వికెట్లు చేజిక్కించుకొని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను దక్కించుకుంది. దీంతో చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి వైట్‌వాష్‌నుంచి బయటపడా లన్న బంగ్లాదేశ్ మహిళల జట్టు ఆశలు అడియాశలయ్యాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (సి)ఫరిహా (బి)సుల్తానా ఖాతున్ 14, స్మృతి మంధాన (ఎల్‌బి)నహిదా అక్తర్ 33, హేమలత (సి)శోభన (బి)రెబెయా ఖాన్ 37, హర్మన్‌ప్రీత్ (ఎల్‌బి)నహిదా అక్తర్ 30, రీచా ఘోష్ (నాటౌట్) 28, సజన (ఎల్‌బి)రెబెయా ఖాన్ 1, దీప్తి శర్మ (నాటౌట్) 5, అదనం 8. (20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 156పరుగులు. **వికెట్ల పతనం:** 1/25, 2/62, 3/122, 4/122, 5/124 **బౌలింగ్:** ఫరిహా 2-0-12-0, సుల్తానా 3-0-26-1, షోరిఫా 2-0-16-0, రెబెయా ఖాన్ 4-0-28-2, నహిదా అక్తర్ 4-0-27-2, రితు మోని 2-0-21-0, షోమా అక్తర్ 3-0-22-0

బంగ్లాదేశ్ మహిళల ఇన్నింగ్స్: దిలారా అక్తర్ (సి)పూజ వస్త్రాకర్ (బి)రాధా యాదవ్ 4, శోభనా మోస్త్రా (సి)రాధా యాదవ్ (బి)టిటాస్ సద్ధు 13, రెబ్యా హైదర్ (ఎల్‌బి)రాధా యాదవ్ 20, నిగర్ సుల్తానా (బి)రాధా యాదవ్ 7, రీతు మోని (సి)హర్మన్‌ప్రీత్ (బి)శోభన 1, షోరితా ఖాతున్ (నాటౌట్) 28, రెబెయా ఖాన్ (నాటౌట్) 14, అదనం 11. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 135పరుగులు. **వికెట్ల పతనం:** 1/19, 2/26, 3/47, 4/48, 5/52, 6/109 **బౌలింగ్:** టిటాస్ సద్ధు 4-0-27-1, పూజ 3-0-28-0, రాధా యాదవ్ 4-0-24-3, సజన 2-0-12-0, దీప్తి శర్మ 3-0-10-0, శోభన 4-0-25-2.

కోహ్లి, పటీధర్ మెరుపులు

పంజాబ్‌పై బెంగళూరు గెలుపు

ధర్మశాల: పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో బెంగళూరు ఐదో విజయాన్ని నమోదు చేసుకుంది. హిమాచల్ ప్రదేశ్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు జట్టు 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఓపెనర్ విరాట్ కోహ్లికి తోడు రజత్ పటీధర్ అర్ధసెంచరీలకి తోడు చివర్లో గ్రీన్, దినేశ్ కార్తీక్ రాణించడంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 241పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ జట్టు 17ఓవర్లలో 181పరుగులకే కుప్పకూలింది. టాస్ ఓడిన ఆర్సీబీకి ఆదిలోనే పంజాబ్ అరంగేట్ర పేసర్ విధ్వత్ కావేరప్ప షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్లోనే కెప్టెన్ డుప్లెసిస్(9)ను ఔట్ చేసి ఆ తర్వాతి ఓవర్లో విల్ జాక్స్(12)ను వెనక్కి పంపాడు. దాంతో బెంగళూరు 43 పరుగులకే రెండు వికెట్లు పడి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో మరో ఓపెనర్ విరాట్ కోహ్లి(92) భారీ అర్ధసెంచరీకి తోడు రజత్ పటీదార్(55) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ పంజాబ్ బౌలర్లను చితక్కొట్టాడు. పటీధర్ 23బంతుల్లో విరాట్ కోహ్లి 33బంతుల్లో అర్ధసెంచరీలను పూర్తి చేసుకున్నారు. విరాట్ ఐపిఎల్ కెరీర్‌లో 55వ అర్ధ శతకం పూర్తి చేసుకున్న తర్వాత గేర్ మార్చి ఆడాడు. మరో ఎండ్‌లోని కామెరూన్ గ్రీన్(46), దినేశ్ కార్తీక్(18; 7బంతుల్లో ఫోర్, 2సిక్సర్లు) రాణించాడు. దీంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్ల నష్టానికి 241పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్(6) నిరాశపరిచినా.. బెయిర్‌స్టో(27), రూసో అర్ధసెంచరీతో మెరిసారు. చివర్లో కెప్టెన్ కర్రన్(22) మినహా.. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే ఔటయ్యారు. బెంగళూరు బౌలర్లు సిరాజ్‌కు మూడు, స్వప్నిల్, ఫెర్గుసన్, కరణ్ శర్మకు రెండేసి వికెట్లు దక్కాయి. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ బ్యాటర్ రూసో(61) అర్ధసెంచరీ మినహా మరో బ్యాటర్ రాణించలేకపోయాడు. బెంగళూరు బౌలర్లు సిరాజ్‌కు మూడు, స్వప్నిల్ సింగ్, ఫెర్గుసన్, కరణ్ శర్మకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కోహ్లికి దక్కింది.

ఐపిఎల్‌లో నేడు	గుజరాత్ × చెన్నై	వేదిక: అహ్మదాబాద్; రా.7.30గంIIలకు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

సిపిఎం నాయకులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వైసిపి నాయకులు

సిపిఎం ప్రచార వాహనంపై
వైసిపి అల్లరిమూకల దాడి

- మైకులు ధ్వంసం - ప్రచారం అడ్డగింత

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

సిపిఎం ప్రచార వాహనంపై వైసిపి అల్లరిమూకలు దాడి చేశాయి. పాణ్యం అసెంబ్లీ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయ్, నంద్యాల ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు నన్నూరు గ్రామంలో ప్రచారం నిర్వహించాల్సి ఉంది. ఆయన రాక కోసం సిపిఎం నాయకులు గ్రామంలో వేచి చూస్తుండగా వైసిపి నాయకులు ప్రచారం చేసుకుంటూ అక్కడికి చేరుకున్నారు. సిపిఎం ప్రచార రథంపై వైసిపి నాయకులు దాడి చేశారు. మైకులు ధ్వంసం చేసి ప్రచారాన్ని అడ్డుకున్నారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని రౌడీయిజం చేశారు. దీంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది.

సిపిఎం ప్రచార వాహనంపై వైసిపి అల్లరిమూకల దాడిని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో ఖండించారు. ఎమ్మెల్యే కాటసాని అనుచరులు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారని, అరాచక శక్తులపై తక్షణం చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను, ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.

పోలీసుల వలయంలో కటారిపాలెం

- ఇళ్లలో సోదాలు -రూ. 22.95 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-వేటపాలెం (బాపట్ల జిల్లా)

ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, కటారివారిపాలెం గ్రామం గురువారం పోలీసు వలయంలోకి వెళ్లింది. ఉదయం 10.30 గంటలకు చీరాల సబ్ డివిజన్ పోలీస్ యంత్రాగం మొత్తం కటారిపాలెంకు చేరుకుంది. గంట వ్యవధిలో 200 మంది సాయుధ బలగాలు రెండు బస్సుల్లో చేరుకున్నాయి. ఒక్కసారిగా అంతమంది పోలీసులను చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్తుల సమాచారం మేరకు.. మండలంలో అత్యంత సమస్యాత్మకమైన ప్రాంతాలలో కటారిపాలెం గ్రామం ఒకటి. ఈ గ్రామంలో పెద్దఎత్తున నగదు, మద్యం ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందడంతో చీరాల డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అద్దంకి, పర్చూరు నుండి సాయుధ బలగాలను పోలీసులు రప్పించారు. పామంచి నరసింహారావు అనే వ్యక్తి ఇంటిలో ఉన్న రూ.22.95 లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. ఆ డబ్బులు పొలం అమ్మగా వచ్చిన డబ్బులు అని బాధితుడు చెప్పడంతో అందుకు తగిన ఆధారాలను చూపించాలని అధికారులు చెప్పారు. అప్పటివరకు ట్రెజరీకి జమ చేసేందుకు స్క్వాడ్ ఆఫీసర్ రాజవర్ధన్‌కు నగదును అప్పగించారు. కటారిపాలెంలో అలజడి విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ ఆ గ్రామానికి చేరుకొని గ్రామ పెద్దలతో మాట్లాడారు.

చీరాల డిఎస్‌పి బేతపూడి ప్రసాద్‌పై ఫిర్యాదు

డిఎస్‌పి ప్రసాద్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకులు పరిమిళ్‌సింగ్‌కు, పోలీస్ పరిశీలకులు అయ్యప్పన్‌కు ఆమంచి కష్ణమోహన్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎన్నికల పరిశీలకులు.. విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారికి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమంచి కష్ణమోహన్ మీడియా సమావేశంలో చెప్పారు.

ప్రభుత్వరంగ సంస్థలకు రక్షణ

సిపిఎం, ఇండియా వేదిక గెలిస్తేనే

- స్టీల్‌ప్లాంట్ నిలబడాలంటే వైసిపి, టిడిపి ఓడాలి : బివి రాఘవులు
- గాజువాకలో సిపిఎం భారీ బైకు ర్యాలీ

గంగవరం ఫ్లైఓవర్ మీదుగా సాగుతున్న భారీ బైకు ర్యాలీ (ఇన్‌సెట్‌లో) గాజువాక సభలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ ఎన్నికల్లో సిపిఎం, ఇండియా వేదిక గెలిస్తేనే ప్రభుత్వ రంగ సంస్థలకు రక్షణ ఉంటుందని, ప్రజాస్వామ్య హక్కులు నిలబడతాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. టిడిపి, వైసిపిలకు ఓట్లేస్తే వారు స్టీల్‌ప్లాంట్‌ను మాయం చేస్తారని తెలిపారు. సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, కాంగ్రెస్ విశాఖ ఎంపి అభ్యర్థి పి.సత్యారెడ్డి గెలుపును కాంక్షిస్తూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల కార్యకర్తలు గాజువాక నియోజకవర్గమంతటా గురువారం భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల జరిగిన సభల్లో రాఘవులు మాట్లాడుతూ సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్‌పై కార్పొరేట్ల పాదం పడకుండా చూస్తామన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ఎవరిని గెలిపించుకుంటే దేశానికి, రాష్ట్రానికి, స్టీల్‌ప్లాంట్‌కు మేలు జరుగుతుందో ప్రజలే నిర్ణయించాలన్నారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని రాఘవులు వివరించారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన విధానాలు ఒక్కటేనన్నారు. ఆ పార్టీలు బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. మూడేళ్లుగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరినీ రాఘవులు అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ ఉక్కుకు రాష్ట్రంలో కేటాయించిన గనులను రెన్యువల్ చేయకుండా ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును అమ్మేస్తాం లేదా మూసేస్తామని ప్రకటించి దానికి అనుగుణంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే నేడు అదానీ గంగవరం పోర్టు ద్వారా అనేక ఆటంకాలను సృష్టిస్తూ ఉక్కు పరిశ్రమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు.

కేంద్రం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు పాల్పడుతుంటే రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు చిత్తశుద్ధితో వ్యతిరేకించలేదని వివరించారు. అన్నింటా బిజెపికే మద్దతుగా నిలిచాయన్నారు. ఇటీవల గాజువాక సభలో ముఖ్యమంత్రి జగన్... స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడిన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని విమర్శించారు. బిజెపి అండతో అదానీని రాష్ట్రానికి రప్పించి అతనికి గంగవరం పోర్టును అప్పజెప్పి తద్వారా స్టీల్‌ప్లాంట్‌ను కబళించేందుకు కుట్ర పన్నింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. కార్మికుల పోరాటాలే ఉక్కు ప్రయివేటీకరణను అడ్డుకున్నాయి తప్ప, దీనిలో రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని రాఘవులు వివరించారు. కార్మికుల పోరాటాన్ని అణచివేశారే తప్ప, జగన్ ఏనాడూ సహకరించలేదని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా ఆగిన విషయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని చేస్తున్న జగన్ ప్రయత్నాన్ని సిపిఎం ఖండిస్తోందన్నారు. వైసిపి, టిడిపిలను ఓడిస్తేనే ఉక్కుకు రక్షణ అని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ త్యాగాలతో స్టీల్‌ప్లాంట్ ఏర్పడిందని, నాడు 63 మంది కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేశారని గుర్తు చేశారు. 32 మంది ప్రాణార్పణతో ఈ ప్లాంట్ నిర్మితమైందన్నారు. అటు వంటి విశిష్ట చరిత్ర ఉన్న ప్లాంట్‌ను పోరాటాలతోనే నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఇండియా బ్లాక్ గెలుపు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ పాల్గొన్నారు.

ఎర్రబారిన గాజువాక

జింక్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఉదయం 6.30 గంటలకు భారీ బైకు ర్యాలీ ప్రారంభమైంది. ఓపెన్ టాప్ జీపులో అభ్యర్థులు నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కొత్త గాజువాక, బిసి రోడ్, భానోజీ తోట, వికాస్ నగర్, యాతపాలెం, సత్యనారాయణపురం, కొంగపాలెం, అయ్యన్నపాలెం, పాత అయ్యన్నపాలెం, పెదగంట్యాడ జంక్షన్, సిద్ధేశ్వరం, సమతా నగర్, బాల చెరువు, నడుపూరు, నెల్లిముక్కు, సనత్ నగర్, మామిడి తోట, వంటిల్లు జంక్షన్, పాత గాజువాక, అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, శ్రీనగర్, సుందరయ్యకాలనీ సహా పలు ప్రాంతాల్లో సాగుతూ స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్‌లో రాత్రి ఏడు గంటల వరకూ సాగింది. ఈ భారీ ర్యాలీతో గాజువాక ఎర్రబారింది. కమ్యూనిస్టులు ఎంత పెద్ద ర్యాలీ తీస్తున్నారో అంటూ పలువురు అనుకోవడం కనిపించింది.

ఇండియా వేదికతోనే రాజ్యాంగ పరిరక్షణ

- మోడీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి

"ఓటమి భయంతోనే నరేంద్రమోడీ మైండ్ గేమ్ ఆడుతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. అయోధ్య రాముని వదలి... మంగళసూత్ర రాజకీయాలకు తెరతీశారు. 400 సీట్లు ఇస్తే భారత రాజ్యాంగం మార్చేందుకు మోడీ కుట్ర చేస్తున్నారు. మోడీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే. భారత రాజ్యాంగ పరిరక్షణ ఇండియా వేదికతోనే సాధ్యం'.అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. తిరుపతి బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో గురువారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ఎంతోమంది మేధావులతో కలసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి కుట్ర చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రధానమంత్రే రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా మాట్లాడటం బాధాకరమని చెప్పారు. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేయడానికి బిజెపి కుట్ర పన్నుతోందన్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో ఎన్‌డిఎ కూటమికి 150 సీట్లు కూడా రావన్నారు. నగరిలో మంత్రి రోజా ఏకాకి అయ్యారని పేర్కొన్నారు. తిరుపతిలో సిపిఐ అభ్యర్థి మురళిని ఎమ్మెల్యేగా, కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్‌ను ఎంపిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్, చంద్రబాబులది అధికార యావ

- అందుకే బిజెపితో అంటకాగుతున్నారు
- చీడపురుగు బిజెపిని, అంటకాగే పార్టీలను ఓడించేందుకు ప్రయత్నం : పి మధు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

జగన్‌కు, చంద్రబాబుకు అధికార యావ అని, అందుకే బిజెపితో అంటకాగుతున్నారని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు అన్నారు. చీడపురుగు బిజెపిని, దానితో అంటకాగే పార్టీలను ఓడించేందుకు ఇండియా వేదిక ప్రయత్నిస్తోందని చెప్పారు. కర్నూలులోని సుందరయ్య భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసిందని, నిరంకుశ వ్యవస్థను జగన్ ఏర్పాటు చేశారని అన్నారు. జగన్‌పై కేసులు ఉన్నా ఐదేళ్లు సిఎంగా కొనసాగనిచ్చారని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని చెప్పారు. జగన్, బిజెపి కలిసి చంద్రబాబును అరెస్టు చేయించారని, అదే బిజెపితో చంద్రబాబు జత కట్టారని అన్నారు. ఎన్నికల తరువాత రాష్ట్రంలో ఏదో ఒక పార్టీని బద్దలు కొట్టాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందన్నారు. దేశంలో ఇప్పటి వరకూ జరిగిన మూడు దశల ఎన్నికల పోలింగ్ సరళి 2019 ఎన్నికలకు భిన్నంగా ఉందని చెప్పారు. రాబోయే నాలుగు దశల్లోనూ అలాగే ఉండబోతోందన్నారు. బిజెపికి 370, ఎన్‌డిఎకు 400 సీట్లు వస్తాయనేది పసలేని ప్రచారమని తేలిపోయిందని చెప్పారు. బిజెపికి 270 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. జగన్, చంద్రబాబు అవకాశవాద రాజకీయా లను ఓడించాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల భూమి తనదే అని రైతు నిరూపించుకోవాలని, అధికార పార్టీ మీద టైటిల్ డీడ్‌లు ఆధారపడే పరిస్థితి వస్తుందని, వైసిపిలో చేరకపోతే వాళ్ల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని వివరించారు. పెద్దల చేతుల్లోకి భూములు వెళ్లేందుకు ఈ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారని విమర్శించారు. కమ్యూనిస్టుల అవసరం ఉందని కార్మికులు, రైతులు, ప్రజలు చెబుతున్నారని, సిపిఎం అభ్యర్థుల ప్రచారంలో మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ను, నంద్యాల కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాణ్యంలో భూ కబ్జాలు ఎక్కువయ్యాయని, సాగునీరు, తాగునీటి సమస్యలు పాలకులకు పట్టడం లేదన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రామాంజినేయులు, కెవి.నారాయణ, నగర కార్యదర్శులు టి.రాముడు, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

పాణ్యం నియోజకవర్గం పెద్దపాడు గ్రామంలో మాట్లాడుతున్న పి.మధు

అదరగొట్టిన ఎస్‌బిఐ

- మార్చి త్రైమాసికంలో రూ.20,698 కోట్ల లాభాలు
- తగ్గిన మొండి బాకీలు

న్యూఢిల్లీ : దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ఎస్‌బిఐ, పిఎన్‌బిలు బంఫర్ ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 24 శాతం వృద్ధితో రూ.20,698.35 కోట్ల నికర లాభాలు సాధించింది. అధిక నికర వడ్డీ ఆదాయం, మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.16,694.5 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలోని రూ.9,163.93కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో 125 శాతం వృద్ధిని కనబర్చింది. 2023-24 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ నికర లాభాలు 21.59 శాతం పెరిగి రూ.61,077 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3 శాతం పెరిగి రూ.41,656 కోట్లుగా ప్రకటించింది.

డివిడెండ్..

2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.13.70 డివిడెండ్‌ను అందించడానికి ఎస్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపింది. మే 22 వరకు స్టాక్స్ కలిగి న వాటాదారులకు జూన్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన మార్చి త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.1,609.78 కోట్ల కేటాయింపులు చేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.3,315.7 కోట్ల కేటాయింపులు జరిపింది. క్రితం క్యూ4 ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ)లు రూ.2.24 శాతానికి తగ్గాయి. గతేడాది మార్చి ముగింపు నాటికి 2.78శాతంగా జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం నుంచి 0.57 శాతానికి పరిమితమయ్యాయి.

పెరిగిన రుణ, డిపాజిట్లు..

ఏడాదికేడాదితో పోల్చితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల జారీ 15.24 శాతం పెరిగి రూ.37.67 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ అడ్వాన్స్‌ల్లో 16.26 శాతం వృద్ధి చోటు చేసుకుంది. రిటైల్ పర్సనల్ అడ్వాన్స్‌లు, కార్పొరేట్ రుణాల్లో వరుసగా 14.68 శాతం, 16.17 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 11.13 శాతం వృద్ధితో రూ.49.16 లక్షల కోట్లకు చేరాయి. గురువారం బిఎస్‌ఇలో ఎస్‌బిఐ షేర్ 1.14 శాతం పెరిగి రూ.819.65 వద్ద ముగిసింది.

పిఎన్‌బి లాభాలు మూడింతలు

క్యూ4లో రూ.3,010 కోట్ల ఆర్జన

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.3.010 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,159 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ కీలక ఆదాయం పెరగడం, మొండి బాకీలు తగ్గడం లాభాల్లో భారీ పెరుగుదలకు దోహదం చేశాయి. క్రితం క్యూ4లో పిఎన్‌బి మొత్తం ఆదాయం రూ.32,361 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.27,269 కోట్ల ఆదాయం ఆర్జించింది. 2024 మార్చి 31 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 5.73 శాతానికి తగ్గాయి. 2023 మార్చి ముగింపు నాటికి ఏకంగా 8.74 శాతం జిఎన్‌పిఎలతో ఒత్తిడిలో ఉంది. కాగా.. నికర నిరర్థక ఆస్తులు 2.72 శాతం నుంచి 0.73 శాతానికి పరిమితమయ్యాయి. 2023-24లో బ్యాంక్ మొత్తం నికర లాభాలు మూడు రెట్లు పెరిగి రూ.8,245 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.2,507 కోట్ల లాభాలు గడించింది.

వామపక్షాలతోనే పేదల అభ్యున్నతి

వాడవాడలా సిపిఎం అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

పేదలు.. మహిళలు.. యువత.. అన్నదాతల అభ్యున్నతి వామపక్ష అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని, మానవత్వంలేని బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలను ఓటుతో తరిమి కొట్టాలని సిపిఎం నేతలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలు చేశారు. పలుచోట్ల బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజల బతుకులకు భరోసా కావాలంటే సిపిఎంను గెలిపించుకోవాల్సిన అవసరముందని తెలిపారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి రమణకు, అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్సకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామాలకు కనీసం రహదారి సదుపాయం లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తాగునీరు కూడా అందని పరిస్థితి ఉందని, కలుషిత నీరు తాగడంతో ప్రతి సీజన్లోనూ విష జ్వరాల బారినపడి పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పుణ్యవతి స్పందిస్తూ కురుపాం నియోజవర్గ ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా స్థానిక ఎమ్మెల్యేకు పట్టకపోవడం దారుణమన్నారు. పూర్ణపాడు-లాబేసు వంతెన, తోటపల్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. గిరిజనుల బతుకులకు భరోసా కల్పించాలంటే నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, ఎంపి అభ్యర్థి అప్పలనర్సను గెలిపించాలని కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు, నన్నూరు, ఉలిందకొండలో పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు మద్దతుగా ప్రచారంలో సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. రోడ్‌షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.మధు మాట్లాడుతూ.. దేశాన్ని పదేళ్లపాటు పాలించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసింది శూన్యమేనని అన్నారు. నిత్యావసరాల ధరలు పెరగడంతోపాటు నిరుద్యోగ సమస్య తీవ్రతరమైందని తెలిపారు. బిజెపి చేసింది ఏమిలేకపోవడంతో ఇప్పుడు మత విద్వేషాలను రెచ్చగొడుతోందని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తోంద న్నారు. ప్రతిపక్షాలను కట్టడిచేసేందుకు ఇడి, ఆదాయపు పన్ను శాఖలను ప్రయోగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన పార్టీలు తోడు దొంగలేనన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ఇసుక, మద్యం దోపిడీ పేరుతో పెద్ద ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థును గెలిపించాలని కోరారు. పెద్దపాడులోని దామోదరం సంజీవయ్య స్మారక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

విజయవాడలోని 23, 24 డివిజన్లలో సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పలేదని, భవిష్యత్తులో ఏమి చేస్తారో ప్రకటించలేదని తెలిపారు. విభజన చట్టం ప్రకారం విజయవాడ, విశాఖపట్నం నగరాలకు మెట్రో రైలు, రైల్వే జోన్ ఇవ్వాల్సి ఉందని, వాటి గురించి మాట్లాడకుండా బుల్లెట్ రైలు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జగన్ అవినీతి పాలనను నిసిగ్గుగా రక్షించింది బిజెపినేనని విమర్శించారు. నీతివంతమైన రాజకీయాలు నడుపుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు.

కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి, దుర్గాపురం, అజ్జంపూడి బుద్ధవరం, బూతుమిల్లిపాడు గ్రామాల్లో ఆ నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రానికి రాజధాని కావాలన్నా, పోలవరం నిర్మాణం పూర్తి కావాలన్నా ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు.

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమనిలో మంగళగిరి అభ్యర్థి జొన్న శివశంకరరావు ప్రచారం నిర్వహిస్తూ వ్యవసాయ రంగంలో భూ యజమాని హక్కు పరాధీనమయ్యే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసేంత వరకు పోరాడ తామని తెలిపారు. భూ యజమాని తన భూమి తనదని నిరూపించుకోవాలంటే హైకోర్టును ఆశ్ర యించాల్సి ఉంటుందని, ఇటువంటి రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. రైతులు, పేదల కోసం పోరాడేది సిపిఎం అని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం తనను ఆదరించాలని కోరారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పోతంగి, ముంచంగిపుట్టు మండలం బరడ, జి.మాడుగుల మండలం సొలభం గ్రామాల్లో అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్సను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు విస్తృత ప్రచారం చేశారు. విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం నాయకులు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు.

నెల్లూరులోని 3, 4 డివిజన్ల పరిధిలో నగర నియోజకవకవర్గ అభ్యర్థి మూలం రమేష్ ప్రచారం నిర్వహించారు. నెల్లూరు నగరాభివృద్ధికి తనన గెలిపించాలని కోరారు.

అవగాహన లేకనే దుష్ప్రచారం : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ ఐదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం సంక్షేమంతోపాటు పెద్దయెత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినా ప్రతిపక్షాలకు అవగాహన లేకే దుష్ప్రచారం చేస్తున్నాయ ని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలను ప్రజలకు చేరువ చేశామన్నారు. చంద్రబాబు హయాంలో హామీ ఇచ్చిన డ్వాక్రా రుణాలను, సున్నా వడ్డీని అమలు చేయలేదన్నారు. జగన్ హయాంలో డ్వాక్రా గ్రూపులు బలోపేతం అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో కియాను మించిన పరిశ్రమలు చాలా వచ్చాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నా.. అభివృద్ధి లేదని దుష్ప్రచారం చేయడం తగదన్నారు.

టిడిపికి జమాత్ ఉలమ ఏ హింద్ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపికి జమాత్ ఉలమ ఏ హింద్ జాతీయ అధ్యక్షులు మౌలానా సుహైబ్ ఖాసిమి మద్దతు తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబును గురువారం కలిశారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని జమాత్ ఉలమ ఏ హింద్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించామని ఖాసిమి తెలిపారు.

రేపు రాష్ట్రానికి రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. ఈ నెల 11న కడప జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలతో కలిసి పాల్గొనబోతున్నారు. గురువారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎపి వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్కం ఠాగూర్ వివరాలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్‌లో ఇండియా వేదిక నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, తదితరులు పాల్గొంటారని చెప్పారు. అలాగే మే 11న కడప సభకు రాహుల్ గాంధీ హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగే అవినీతి, అక్రమాలు, ల్యాండ్, శాండ్, భూ కబ్జాలు మోడీకి కనపడలేదా? అని ఆయన ప్రశ్నించారు. కాగా, శుక్రవారం సభకు సంబంధించి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎపిసిసి ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

NOTICE

In pursuance of the order S.O. No.2900(E) dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi, Coimbatore Pioneer Fertilizers Pvt. Ltd. brings to you the following Imported/Indigenous

100% Water Soluble Mixture of Fertilizers

1. NPK 19-19-19, 2. NPK 15-15-30, 3. NPK 13-40-13,
4. NPK 20-10-10, 5. 20-20-20

* Specifications: As per S.O. 2900 (E), dt. 24.10.25 & subsequent amendments. * Suitable to use through drip & Foliar application. * Packing available in 1 Kg to 25 Kg.
* Supply & sale of above Water Soluble Mixture of Fertilizers grades will be done after 30 days.

Imported/Manufacture & Marketed by -
COIMBATORE PIONEER FERTILIZERS PVT LTD
Muthugoundanpudur Post, Via Sulur, Coimbatore - 641 402, Tamil Nadu.
Customer care: 0422-2360501, +91 9865166566, Mail: sales@kadir.ag

'నిజ్జార్' కేసులో అరెస్టులపై సమాచారం లేదు : కేంద్రం

న్యూఢిల్లీ : ఖలిస్తానీ అనుకూల నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో ముగ్గురు భారతీయుల్ని అరెస్టు చేసినట్లు కెనడా నుంచి ఏ విధమైన అధికారిక సమచారం లేదని కేంద్ర విదేశాంగ శాఖ గురువారం స్పష్టం చేసింది. కేవలం ఈ కేసులో ముగ్గురు భారతీయుల అరెస్టు గురించి మాత్రమే కెనడా తెలిపిందని, తదుపరి సమాచారం అందుబాటులో లేదని పేర్కొంది. ఈ వివరాలను విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అలాగే ఈ కేసులో కెనడా అధికారులు భారత అధికారులతో నిర్దిష్ట సమాచారాన్ని లేదా ఆధారాలను పంచుకోలేదని కూడా జైస్వాల్ తెలిపారు. 'కెనడా ప్రభుత్వ చర్యల్లో రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయి. ఆ దేశంలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు, హింసను సమర్థించే వారికి రాజకీయ మద్దతు లభిస్తుందని మేం ఎప్పటి నుంచో చెబుతున్నాం. అక్కడ భారత దౌత్యవేత్తలను బెదిరించారు. విధులు నిర్వహించకుండా నిరోధించారు. మా అప్పగింత అభ్యర్థనలు అనేకం కెనడా వద్ద పెండింగ్‌లో ఉన్నాయి' అని జైస్వాల్ తెలిపారు.

దొంగ ఓట్లు వేస్తూ దొరికిపోయారు!

గుజరాత్‌లో బిజెపి కార్యకర్తల అరెస్ట్

గాంధీనగర్ : ఈ నెల 7న జరిగిన మూడోదశ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గుజరాత్‌లో ఒక బిజెపి నాయకుడు కుమారుడు ఏకంగా పోలింగ్ కేంద్రంలోనే జులుంకు పాల్పడ్డాడు. పోలింగ్ కేంద్రంలోని అధికారులను దుర్భాషలాడుతూ కేంద్రాన్ని తన ఆధీనంలోకి తీసుకున్నాడు. తన అనుచరులతో కలిసి బోగస్ ఓటింగ్‌కు పాల్గొన్నాడు. పైగా ఈ దారుణాన్ని సోషల్ మీడియాలో లైవ్ స్ట్రీమింగ్ కూడా చేశాడు. అలాగే అక్కడ ఉన్న ఇవిఎం, ఇతర ఎన్నికల పరికరాలన్నీ కూడా తన తండ్రికి చెందినవే అని చెప్పడం కూడా వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దాహోద్‌లోని పోలింగ్ కేంద్రం 220లో ఈ ఘటన జరిగింది. ప్రముఖ బిజెపి నాయకుడి కుమారుడు, పార్టీ సభ్యుడు విజయ్ భాభోర్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. సంత్రంపూర్ అసెంబ్లీ నియోజవర్గంలోని దాహోద్‌లో జరిగిన ఈ ఘటనపై దేశవ్యాప్తం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ పోలింగ్ కేంద్రంలో రీపోలింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశించింది. దాహోద్‌లోని పోలింగ్ కేంద్రం 220లో ఈ నెల 7 జరిగిన ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో ఆ పోలింగ్ చెల్లదని, ఈ నెల 11న రీపోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ అధికారులు గురువారం ప్రకటించారు. అలాగే, సంత్రంపూర్ మమ్లత్దార్ ఐపి పఠాన్ ఇచ్చిన ఫిర్యాదుతో విజయ్ భాభోర్, మగన్ దామోర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. వీరిపై ఐపిసి సెక్షన్ 128, 121, 122, 131/బి, 171/డి, 135 కింద అభియోగాలు మోపారు. విజయ్ భభోర్, మనోజ్ మాగన్‌లను ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఐపిసి సెక్షన్ల కింద అరెస్ట్ చేశామని పోలీస్ సూపరింటెండెంట్ జేదీప్‌సింగ్ జడేజా తెలిపారు. భభోర్ తండ్రి రమేష్ భభోర్ గతంలో సంత్రామ్‌పూర్ తాలూకా అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా, ఈ వీడియోలో బిజెపి మాత్రమే గెలవాలని, పార్టీ ఎన్నికల చిహ్నామైన కమలం గుర్తుపై బటన్ నొక్కాలని అతను అక్కడికి వచ్చిన ఓటర్లకు చెప్పాడు. ఇవిఎంను చేతిలో పట్టుకొని నాట్యం చేస్తున్న దృశ్యం కూడా వీడియోలో ఉంది. ఈ ఘటన నేపథ్యంలో నలుగురు పోలింగ్ అధికారులకు ఇసి నోటీసులు జారీ చేసింది.



గుజరాత్‌లోని దాహోద్ పోలింగ్ కేంద్రంలో చొరబడి దొంగ ఓట్లు వేస్తూ లైవ్ ఇస్తున్న బిజెపి నేత కుమారుడు విజయ్ భభోర్

దిగొచ్చిన ఎయిర్ ఇండియా

- తొలుత 30 మంది సీనియర్ సిబ్బందిపై వేటు
- నిరసనలు కొనసాగడంతో యాజమాన్యం చర్చలు
- తొలగింపు ఉత్తర్వులు వెనక్కి తీసుకుంటామని హామీ

న్యూఢిల్లీ : దేశంలోనే ప్రధాన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం ఎట్టకేలకు దిగొచ్చింది. వేతనాలు, పని వేళలు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు అనూహ్యంగా సామూహిక సెలవు పెట్టి సమ్మె చేపట్టడంతో ఎయిర్ ఇండియా యాజమాన్యం తీవ్రమైన అణిచివేత చర్యలకు పాల్పడింది. దాదాపు 170 సర్వీసులను రద్దు చేయడంతో అటు ప్రయాణికులను ఇబ్బందుల పాల్జేసింది. ఇటు సామూహిక సెలవులో ఉన్న 30 మంది వరకు సీనియర్ ఉద్యోగులను తొలగిస్తూ సర్క్యులర్లు పంపింది. సెలవుపై ఉన్న మిగిలిన వారందరూ ఈ నెల 9న సాయంత్రం 4 గంటల లోగా విధులకు హాజరవ్వాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సివుంటుందని హెచ్చరించింది. అయితే ఈ బెదిరింపులను ఉద్యోగులు పట్టించుకోకుండా తమ ఆందోళనను మరింత ఉధృతంగా కొనసాగించారు. ఆందోళనలో పాల్గొనేవారి సంఖ్య కూడా పెరుతూవచ్చింది. దీంతో గురువారం కూడా మరో 85 సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ రద్దు చేయాల్సివచ్చింది. ఉద్యోగుల సమ్మెకు ప్రయాణీకుల నుంచి కూడా మద్దతు లభించింది. దీంతో యాజమాన్యంపై ఒత్తిడి పెరగడం, అటు లేబర్ కమిషనర్ కూడా రంగంలోకి దిగడంతో చర్చలకు అంగీకరించింది. న్యూఢిల్లీలోని ఛీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయంలో గురువారం యాజమాన్యానికి, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. అనంతరం ఇరుపక్షాలు ఒక పత్రంపై సంతకాలు చేశాయి. మీడియా కథనాల ప్రకారం..తొలగింపు సర్క్యులర్లను వెనక్కి తీసుకుంటామని, వేతనాలు, పనివేళలకు సంబంధించిన ఇతర సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. ఉద్యోగులు కూడా సెలవును వెనక్కి తీసుకొని విధులకు హాజరు అవుతామని పేర్కొన్నట్లు తెలిసింది. దీంతో బుధ, గురువారాల్లో విమాన సర్వీసుల రద్దు కారణంగా చిక్కుకుపోయిన ప్రయాణీకులకు కూడా ఉపశమనం లభించినట్లు అయ్యింది.

భువనగిరిలో నిర్వహించిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న తమ్మినేని వీరభద్రం

బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- శివకాశిలో తొమ్మిది మంది మృతి

శివకాశి : తమిళనాడులోని శివకాశిలో ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. గురువారం మధ్యాహ్నం సుదర్శన్ ఫైర్‌వర్క్స్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగింది. పేలుడు వార్త తెలియగానే శివకాశీ, విరుధునగర్ నుంచి వచ్చిన మూడు అగ్ని మాపక యంత్రాలు సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొని వచ్చాయి. ఈ పేలుడులో ఒక కార్మికుడు గల్లంతయ్యాడనే అనుమానంతో ఆయన కోసం శిథిలాల మధ్య పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నైపుణ్యం లేని కార్మికులు సున్నితమైన రసాయనాల మిశ్రమాలను కలుపుతుండగా ఈ పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో సుమారు 100 కార్మికులు పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేగంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని, క్షతగాత్రులందరికీ మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాగానే బాధితులందరికీ ప్రభుత్వ సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

శివకాశీ వద్ద ప్రమాద స్థలం

తక్షణమే బలపరీక్ష

- హర్యానా గవర్నర్‌కు జెజెపి లేఖ

చండీగఢ్ : హర్యానాలో బిజెపి ప్రభుత్వానికి తక్షణమే బలపరీక్ష నిర్వహించాలని ఆ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు జననాయక్ జనతా పార్టీ (జెజెపి) అధ్యక్షులు దుశ్యంత్ చౌతాలా లేఖ రాసారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఉపసంహరించుకోవడంతో రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలో పడిన నేపథ్యంలో చౌతాలా గవర్నర్‌కు ఈ విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం నెలకున్న రాజకీయ పరిస్థితిపై మెమెరాండం సమర్పించడానికి శుక్రవారం సమయం ఇవ్వాలని కూడా లేఖలో గవర్నర్‌ను చౌతాలా కోరారు. కాగా, మరోవైపు అసెంబ్లీలో మెజార్టీ కోల్పోవడంతో బిజెపి కుయుక్తులకు పాల్పడుతోంది. జెజెపిలోని కొంత మంది ఎమ్మెల్యేలతో బేరసారాలకు దిగుతోంది. మహారాష్ట్రలో శివసేనను చీల్చినట్లే జెజెపిని కూడా చీల్చడానికి యత్నం చేస్తుంది. హర్యానాలో మొత్తం ఎమ్మెల్యే సంఖ్య 90 కాగా, ప్రస్తుతం 88 ఎమ్మెల్యేలు ఉన్నారు. బిజెపికి 40, కాంగ్రెస్‌కు 30, జెజెపికి 10 మంది ఉన్నారు. మిగిలిన వారు స్వతంత్ర ఎమ్మెల్యేలు. ఈ ఏడాది అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

సెప్టెంబరులో శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు

కొలంబో : శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు సెప్టెంబరు 17, అక్టోబరు 16 మధ్య నిర్వహించనున్నట్లు ఆ దేశ ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితిలో అధ్యక్ష ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు ఆహ్వానిస్తామని ఎన్నికల కమిషన్ చైర్మన్ రత్ననాయకె తెలిపారు. కొత్త చిహ్నంతో అధ్యక్షులు రణిల్ విక్రమసింఘె అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తారని భావిస్తున్నట్లు గత నెల్లో ఆయన సన్నిహితులు తెలిపారు. 2022 మేలో ప్రభుత్వ ఆర్థిక సంక్షోభానికి నిరసనగా అనూహ్య రీతిలో కొనసాగిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల అనంతరం మహిందా రాజపక్సాను ప్రధానిగా విక్రమసింఘె తొలగించారు. ఆ తర్వాత రెండు నెలలకు అధ్యక్షునిగా గొటబయా రాజపక్సాను తొలగించి తాను అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షులు, శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ (ఎస్ఎల్ఎఫ్‌పి) చైర్మన్ మైత్రిపాల సిరిసేన ఇటీవల మాట్లాడుతూ, తమ పార్టీ తరపున ప్రస్తుతం న్యాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న విజయదాస రాజపక్సా పోటీ చేస్తారని తెలిపారు.

బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు..100 మంది మృతి

బ్రెసిలీయా : బ్రెజిల్‌ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రం రియో గ్రాండే దో సుల్‌లో గత 80 ఏళ్లల్లో ఎన్నడూ లేనంతగా వరదలు పొంగుతున్నాయి. ఈ వరదల కారణంగా 100 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వరదలు మరింత విజృంభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదల కారణంగా బుధవారం నాటికి 372 మంది గాయపడ్డారని, మరో 128 మంది ఆచూకీ తెలియడం లేదని రాష్ట్ర అధికారులు తెలిపారు. వరదలకు సుమారు 10 లక్షల మంది ప్రభావతమయ్యారని చెప్పారు. వరదల ఉధృతి ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

తడిచిన ధాన్యం.. రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - ఆకివీడు (పశ్చిమగోదావరి)

రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో రైతులు నిమఘ్నమయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలో సుమారు రెండున్నర గంటల పాటు కుండపోత వర్షం, మరో నాలుగు గంటలు సాధారణ చినుకులు పడడంతో పల్లపు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. దాళ్వా పంట పండి చేతికొచ్చే దశలో వర్షం కురవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. 75 శాతం కోతలు పూర్తయ్యాయి. 20 నుంచి 30 శాతం ధాన్యానికి మాత్రమే రైతుకు సొమ్ము అయింది. మిగిలిన వరి యంత్రాలతో కోతలు పూర్తయిన పంట మొత్తం గట్ల మీదే ధాన్యంగానే ఉంది. ఒక పది శాతం మాత్రం పశువుల గడ్డి కోసం మనుషులు కోతలు కోయటంతో చేలలోనే పన మీద ఉంది. మరో 20శాతం పైబడి వరి చేలలో సస్యంగానే ఉంది. ఆ మొత్తం పంట తయారై కోతకు సిద్ధంగా ఉంది. మొత్తంమీద సుమారు 30 నుంచి 40 శాతం పంట వర్షానికి తడిసింది. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో నిమఘ్నమయ్యారు.

మాస్కోలో విక్టరీ పరేడ్

- అంతర్జాతీయ ఘర్షణలు పెచ్చరిల్లకుండా చూస్తామన్న పుతిన్

మాస్కో : నాజీ జర్మనీపై 1945లో సోవియట్ యూనియన్ సాధించిన విజయం 79వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ రెడ్ స్క్వేర్ వద్ద గురువారం వార్షిక మిలటరీ పరేడ్ జరిగింది. పరేడ్‌కు ముందు బలగాలను, అతిథులను ఉద్దేశించి అధ్యక్షుడు పుతిన్ ప్రసంగించారు. నాజీయిజంపై పోరాడి అసువులు బాసిన సైనికులందరికీ ఘనంగా నివాళులర్పించారు. జపాన్ సైనికవాదానికి వ్యతిరేకంగా చైనీయులు ప్రదర్శించిన సాహసాన్ని గౌరవించారు. ఉమ్మడి పోరాట చరిత్రను, అలయన్స్ స్ఫూర్తిదాయకమైన సాంప్రదాయాన్ని రష్యా ఎన్నడూ మరిచిపోదన్నారు.

కొన్ని పశ్చిమ దేశాలు చరిత్రను వక్రీకరిస్తూ పునర్విచారణ జరపడాన్ని, కొత్తగా ప్రాంతీయ ఘర్షణలను రెచ్చగొట్టడానికి ఉద్దేశించబడిన నాజీవాదాన్ని ప్రస్తుతం అనుసరించే వారిని సమర్థించడానికి ప్రయత్నించడాన్ని పుతిన్ తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ ఘర్షణలు పెచ్చరిల్లకుండా నివారించడానికి రష్యా చేయగలిగిందంతా చేస్తుందని పుతిన్ అన్నారు. అదే సమయంలో, తమను ఎవరైనా బెదిరించడానికి కూడా అనుమతించబోమన్నారు. రష్యా వ్యూహాత్మక బలగాలు ఎప్పుడూ పోరాటానికి సిద్ధంగా వుంటాయన్నారు. రష్యా ప్రస్తుతం ఒక క్లిష్టమైన దశలో సాగుతోందని, మాతృభూమి భవిష్యత్తు మనలో ప్రతి ఒక్కరిపై ఆధారపడి వుంటుందని అన్నారు. రష్యాకు, ప్రజలకు స్వేచ్ఛతో కూడిన సురక్షితమైన భవితవ్యాన్ని అందివ్వగలననే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన

తొమ్మిది వేల మంది సైనికులు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. 70 మిలటరీ శకటాలు, ఇతర ఆయుధాలను, పరికరాలను ప్రదర్శించారు. రష్యా జాతీయ పతాకాన్ని, సోవియట్ విజయ పతాకాన్ని స్క్వేర్‌లోకి తీసుకువస్తూ గౌరవ వందనం చేయడంతో పరేడ్ ప్రారంభమైంది. ఆధునిక, వ్యూహాత్మక క్షిపణి వ్యవస్థలు, మిస్సైల్ లాంచర్లతో సహా పలు ఆధునిక ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించారు. రెడ్ స్క్వేర్ మీదుగా యుద్ధ విమానాలు వైమానిక విన్యాసాలతో పరేడ్ ముగిసింది. ఈ సందర్భంగా రష్యావ్యాప్తంగా పలు నగరాల్లో కూడా ఇదే తరహాలు ఉత్సవాలు జరిగాయి.

మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో పరేడ్ నిర్వహిస్తున్న సైన్యం

ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని ఓడించాలి : తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా పట్టణంలో భువనగిరి పార్లమెంట్ సిపిఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి.. తమ్మినేని రోడ్డు షో నిర్వహించారు. ప్రజలు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ఆదరించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన లక్ష్మీబాయి కుంటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో తమ్మినేని మాట్లాడారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశంలో ఎన్నికలనేవే ఉండవని అన్నారు. బిజెపి.. భారత రాజ్యాంగానికి ప్రమాదకరమని, ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు ఏర్పడుతుందని చెప్పారు. పదేండ్ల బిజెపి పాలనలో ప్రజలపై అధిక భారాలు మోపుతూ దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీలేదని తెలిపారు. 2017లో మోడీ.. పార్లమెంట్ సాక్షిగా రైతుల పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. పైగా నల్ల చట్టాలను అమలు చేస్తూ రైతులను కాల్చిచంపిన వాళ్ళు ఓట్లను ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా, ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను సైతం భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను సమీక్షిస్తామన్న బిజెపి ప్రభుత్వం.. తిరిగి అధికారంలోకి వస్తే వాటిని రద్దుచేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. బిజెపి కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న గొంతుకలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. అందుకే దేశంలో మోడీ పాలనకు చరమగీతం పాడేందుకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రమ, బుర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ వ్యవహారాల్లో అమెరికా జోక్యం : రష్యా

మాస్కో : భారత్ అంతరంగిక వ్యవహారల్లో, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా విమర్శించింది. రష్యా, సౌదీ అరేబియా విధానాలను అనుసరించేందుకు భారత్ ప్రయత్నిస్తోందంటూ వాషింగ్టన్ పోస్ట్ ఇచ్చిన వార్తా కథనంపై స్పందిస్తూ రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జకరోవా పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్ర గురించి అమెరికాకు అవగాహన లేదు. అందువల్లే భారత్‌లో మత స్వేచ్ఛ గురించి నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని ఆమె విమర్శించారు. న్యూఢిల్లీపై అమెరికా ప్రతీసారీ ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వుంటుంది. భారతదేశం యొక్క చారిత్రక నేపథ్యాన్ని, వారి జాతీయ మనస్తత్వాన్ని సరిగా అర్ధం చేసుకోలేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను సంక్లిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆమె విమర్శించారు. వలసవాద కాలం నాటి మనస్తత్వ ధోరణి కారణంగానే ఇలా వ్యవహరిస్తోందన్నారు. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను గతేడాది అమెరికా గడ్డపై హతమార్చేందుకు జరిగిన విఫల కుట్రకు సంబంధించి రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) అధికారి పేరును వాషింగ్టన్ పోస్ట్ ప్రస్తావించింది. దీన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే.

దేశాన్ని వీడుతున్న సంపన్నులు

- భారీగా పెరుగుతున్న వలసలు
- 2017-22 మధ్య ఇతరదేశాలకు వెళ్లినవారు 30వేల మందికి పైనే
- భారీ మొత్తంలో తరలి వెళ్తున్న దేశ సంపద
- ఉత్పత్తి, సంపద సృష్టి, ఉపాధిపై ప్రభావం : ఆర్థిక నిపుణులు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో గుప్పెడు మంది సంపన్నులు తీవ్రంగా లాభపడ్డారు. వారి ఆస్తులు భారీగా పెరిగాయి. దేశ సంపదలో అధిక భాగం వారి చేతిలోనే ఉన్నది. పలు జాతీయ, అంతర్జాతీయే నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటు అనుకూల విధానాలతో సంపన్నులు ఇంకా అభివృద్ధి చెందుతున్నారని మేధావులు అంటున్నారు. దీంతో దేశంలో సంపన్నుల సంఖ్య పెరుగుతున్నదని చెప్తున్నారు. అంతేకాకుండా, గత కొంత కాలంగా భారత్ నుంచి పెద్ద సంఖ్యలో సుసంపన్న భారతీయులు దేశాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని అంటున్నారు.

ఒక మిలియన్ డాలర్, అంతకంటే ఎక్కువ నికర ఆస్తులను కలిగి ఉన్నవారిని అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు (హెచ్ఎన్ఐ)గా పిలుస్తారు. 2017-2022 మధ్య హెచ్ఎన్ఐలు 30,000 నుంచి 35,000 మంది దేశాన్ని వీడి వెళ్లారు. ఒక్క 2022లోనే 8,000 హెచ్ఎన్ఐలుదేశాన్ని వీడారు. 2023లో ఈ సంఖ్య 6,500 మందిగా ఉన్నది. హెచ్ఎన్ఐలు మాత్రమే భారత్‌ను విడిచిపెట్టారు.

ఇటీవలి సంవత్సరాలలో ఇంత పెద్ద సంఖ్యలో హెచ్ఎన్ఐలు దేశం విడిచి వేరే చోట పౌరసత్వం తీసుకోవడం దురదృష్టకరమని మేధావులు అంటున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ.. భారత్‌లో హెచ్ఎన్ఐల సంఖ్య నిరంతరం పెరుగుతున్నదని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, 2015లో దేశంలో 2,36,000 హెచ్ఎన్ఐలు ఉన్నారు. ఈ సంఖ్య 2022 నాటికి 7,96,000కి పెరిగింది. ఇంకా, 2027 నాటికి ఈ సంఖ్య 16,50,000కి చేరుతుందని అంతర్జాతీయ ఏజెన్సీలు అంచనాలు వేస్తున్నాయి. సంపన్న వర్గంలోకి కొత్తగా ప్రవేశించిన వారి సంఖ్య.. విదేశాలకు వలస వచ్చిన వారి కంటే ఎక్కువగా ఉందని గణాంకాలు చూపిస్తున్నాయి.

యూఎస్, యూఏఈ, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, యూకేలు సంపన్న భారతీయులకు అత్యంత ప్రసిద్ధ గమ్యస్థానాలు ఉన్నాయి. సహజంగానే, ధనవంతులు భారత్ నుంచి వలస వచ్చినప్పుడు.. వారి సంపద కూడా వారితో పాటు తరలిపోతున్నది. ఇది ఆదాయ ఉత్పత్తి, సంపద సృష్టి, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. హెచ్ఎన్ఐలు భారత్ నుంచి మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుంచి ఇతర దేశాలకు తరలిపోతున్నారని వారు చెప్తున్నారు. 2023లో ఇంగ్లాండ్(3200 మంది), రష్యా(3000), బ్రెజిల్(1200) దేశాల నుంచి కూడా ఇలాంటి వలసలు ఉన్నాయి. మొత్తానికి భారత్‌లో రెండు రకాల ధనవంతులున్నారని విశ్లేషకులు అంటున్నారు. ఒకరు దేశంలోనే ఉంటూ మరింత ధనవంతులు అవుతుంటే, ఇంకొకరు మరింత సంపన్నులు కావటానికి దేశాన్ని వీడుతున్నవారని చెప్తున్నారు.

కేజ్రీవాల్ బెయిల్‌పై నేడు ఆదేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వనుంది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఇడి వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఇడి దాఖలు చేసింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికీ మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు లేవని ఇడి తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ క్రమంలో ఇడి, కేజ్రీవాల్ తరపున న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వు చేసింది. ఒకవేళ.. అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ.. ఫైళ్లపై సంతకాలు కానీ చేయరాదని సుప్రీం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

చిరంజీవికి పద్మ విభూషణ్ ప్రదానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ సినీ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. వారిలో 67 మందికి ఏప్రిల్ 22న పద్మ అవార్డుల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయగా.. మిగిలిన 65 మందికి గురువారం సాయంత్రం 6:30 గంటల నుంచి ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువురు కేంద్ర మంత్రులతోపాటు అధికారులు హాజరయ్యారు.

ఇదిలా వుండగా.. ఈ ఏడాదిలో ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ పురస్కారాలు కేంద్రం ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష కృషి, సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలు అందించారు. అసాధారణమైన విశిష్ట సేవకు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉన్నారు. ఈ జాబితాలో ఎన్ఆర్ఐ, పిఐఒ, ఒసిఐ వర్గం నుంచి 8 మంది ఉండగా.. 9 మందికి మరణానంతరం అవార్డులను ప్రదానం చేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి పద్మ విభూషణ్ పురస్కారం స్వీకరిస్తున్న చిరంజీవి